# కరీంనగర్ వార్త



కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

శనివారం 13 జనవరి 2024 16 పేజీలు


## మంథని నియోజకవర్గం అధికారులతో నేడు మంత్రి సమీక్ష సమావేశం



- హాజరుకానున్న రెండు జిల్లాల కలెక్టర్లు అధికారులు

మంథని - ప్రభాతవార్త: మంథని నియోజకవర్గంలోని సమస్యలపైన ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులపైన జరగాల్సిన అభివృద్ధి పనులపైన సమ గ్రంగా చర్చించి వాటిని పరిష్కార మార్గం చూపటానికి నేడు శనివారం మంథని పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు సమీక్షా సమావేశం నిర్వహించనున్నారు.

2లో...


# రైతుల సమస్యలపై ఫోకస్

ధరణి

ధరణిలో సాంకేతిక సమస్యలపై అధ్యయనం

కమిటీని ఏర్పాటు చేసిన ప్రభుత్వం

భూమాత ప్రవేశపెట్టేందుకు కార్యాచరణ



2 లో..

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త: రాష్ట్రంలో ఉన్న వ్యవసాయ, వ్యవసాయేతర ప్రజల ఆస్తుల నమోదు, ఉండే అధికారిక పోర్టల్ ధరణి. మొదటిసారిగా దేశంలో తెలంగాణ ప్రభుత్వం ఈ పోర్టల్‌ను ప్రారంభించింది. 2020, అక్టోబర్ 29న అప్పటి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ధరణి పోర్టల్‌ను ప్రారంభించారు. ప్రజలకు సంబంధించిన వ్యవసాయ ఆస్తులు ఈ పోర్టర్‌లో భద్రపరిచారు. ప్రభుత్వంలో పారదర్శకత, సామర్థ్యాన్ని పెంచేందుకు భూమి రిజిస్ట్రేషన్‌లు, మ్యుటేషన్‌లు, ఆస్తుల బదిలీలకు జవాబుదారీతనం, సురక్షితమైన సేవలను ప్రజలకు అందించడమే పోర్టర్ లక్ష్యం.

# స్వామి వివేకానందుడి సేవలు చిరస్మరణీయం

- వివేకానంద స్ఫూర్తితో యువత అభ్యున్నతికి మోడీ కృషి
- నేటి యువత వివేకానందను స్ఫూర్తితో పనిచేయాలి
- బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్
- స్వామి వివేకానందకు ఘన నివాళ అర్పించిన సంజయ్
- ఎస్వైకే కార్యక్రమంలో ప్రధాని ప్రసంగాన్ని తిలకించిన బండి

2లో...



కరీంనగర్, ప్రభాతవార్త: జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకుని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ శుక్రవారం స్వామి వివేకానందకు పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. ఉదయం శివ థియేటర్ సమీపంలోని చౌరస్తావద్ద జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న బండి సంజయ్ యువతకు యువ సేవా పురస్కార్ అవార్డులను అందజేశారు.

కేంద్ర ప్రభుత్వ పథకం

## ప్రతి మారుమూల ఇంటికి చేరాలి

- వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ముఖ్యోద్దేశం
- మల్కాపేటలో వికసిత్ భారత్ సంకల్పయాత్ర
- ప్రత్యేకాధికారి అజయ్ గుప్తా



16 లో..

# పురావస్తు శాఖ మ్యూజియంను సందర్శించిన కలెక్టర్

కరీంనగర్, ప్రభాతవార్త: పురావస్తు శాఖ మ్యూజియమును జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సందర్శించారు. జిల్లా కేంద్రంలోని బస్ స్టేషన్ ఎదురుగా ఉన్న జిల్లా పురావస్తు మ్యూజియంను శుక్రవారం ఆమె సందర్శించి శాతవాహనులు, కాకతీయుల కకాలం నాటి శిల్పాలను, రాతి పని ముట్లను పరిశీలించారు.



2లో...

# స్వామి వివేకానందుడి సేవలు చిరస్మరణీయం

మొదటి పేజి తురువాయి..

అనంతరం ఆర్టీసీ బస్ స్టేషన్ ఎదురుగా ఉన్న నెహ్రూ యువజన కేంద్రం కార్యాలయంలో నిర్వహించిన స్వామి వివేకానంద జయంతి ఉత్సవాల్లో పాల్గొన్నారు. అదే సమయంలో మహారాష్ట్రలోని నాసిక్ నుండి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేషనల్ యూత్ ఫెస్టివల్‌ను ఉద్దేశించి ప్రసంగిస్తుండటంతో బండి సంజయ్ చాలా సేపు మోడీ ప్రసంగాన్ని తిలకించారు. అంతకుముందు బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ.. భారత జాతి ఔన్నత్యాన్ని ప్రపంచవ్యాప్తంగా చాటి చెప్పిన మహనీయుడు స్వామి వివేకానంద అని కొనియాడారు. స్వామి వివేకానంద స్ఫూర్తితో నేటి యువత అన్ని రంగాల్లో అభివృద్ధి పథంల పయనించాలని కోరారు. స్వామి వివేకానంద ఆశయాలను కొనసాగిస్తున్న నేత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అని చెప్పారు. ఏడాదిలో 10 లక్షల ఉద్యోగాలను భర్తీ చేసే కార్యక్రమాన్ని కొనసాగిస్తున్న ఘనత మోడీదే అన్నారు. నీ వెనుకాల ఏముంది, ముందేముంది అనేదీ నీకు అనవసరం, నీలో ఏముంది అనేది ముఖ్యం, అట్లాగే విజయం కలిగిందని విర్రవీగడం, ఆపజయం కలిగిందని నిరాశపడటం మానుకోవాలి, ఎందుకంటే విజయమే అంతం కాదు, అపజయమే తుది మెట్టు కాదని గుర్తుంచుకోవాలని, ఏ పరిస్థితులలో ఉన్నా మన కర్తవ్యం మనకు గుర్తుంటే జరగాల్సిన పనులు అవే జరుగుతాయని, నేటి యువత తెలుసుకోవాలని, మందలో ఒకరిగా ఉండొద్దని, వందలో



ఒకరిగా ఉండడానికి ప్రయత్నించాలని అంటూ యువతను మేల్కొల్పేందుకు వివేకానంద చేసిన ప్రసంగాన్ని స్మరించుకున్నారు. నేటి యువతకు వివేకానందుడి మాటలే స్ఫూర్తి కావాలని అభిలాషించారు. వివేకానంద స్ఫూర్తితో మోడీ యువతను ప్రోత్సహిస్తున్నారని చెప్పారు. స్టార్టప్ ఇండియాతో యువకులే సొంతంగా సంస్థలను పెట్టుకుని ఇతరులకు ఉద్యోగాలు కల్పించే స్థాయికి ఎదిగేలా చేస్తున్నారని చెప్పారు. యువతను మద్యం, డ్రగ్స్ నిర్వీర్యం చేస్తున్నాయని, వీటికి దూరంగా ఉండాలని ఈ సందర్భంగా బండి సంజయ్ కోరారు.

# రైతుల సమస్యలపై ఫోకస్

(మొదటి పేజీ తరువాయి..)

వ్యవసాయ భూముల నమోదు, వారసత్వ విభజనను సరళీకృతం చేయడానికి, రిజిస్ట్రేషన్ల ప్రక్రియ కొద్ది నిమిషాల్లో పూర్తయ్యేలా చేసే ందుకు ప్రజలకు ఈ పట్టాదార్ పాస్ పుస్తకాలను వెంటనే అందించేందుకు గత ప్రభుత్వం ఈ పోర్టర్‌ను ప్రవేశపెట్టింది. అవినీతి నిర్మూలనలో, పారదర్శకత, జవాబుదారీతనం విధానానికి ధరణి పోర్టర్ ఎంతగానో తోడ్పడుతుందని గత పాలకులు పేర్కొన్న విషయం తెలిసిందే. రాష్ట్రంలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ ఎన్నికల ముందు ధరణి పోర్టర్‌ను తీసివేసి కొత్త పోర్టర్‌ను ఏర్పాటు చేస్తామని అన్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ధరణి పోర్టర్‌ను తీసివేసి రైతుల సమస్యల పరిష్కారం దిశగా ప్రభుత్వం అధ్యయనం చేస్తుంది. ఈ మేరకు కొత్తగా కమిటీని కూడా ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. సదరు కమిటీ ధరణిలో ఉన్న లోపాలను గుర్తించి ప్రభుత్వానికి నివేదికను ఇవ్వనుంది. ఈ పోర్టర్‌తో రైతులకు ప్రయోజనం కలుగుతుందా? నష్టం వాటిల్లుతుందా తదితర సమస్యలను అధ్యయనం చేసి నివేదికను ప్రభుత్వానికి సమర్పించనుంది. ఆ తరువాతే ప్రభుత్వం మరో పోర్టర్‌ను ఏర్పాటు చేసేందుకు నిర్ణయించే అవకాశం ఉంది. భూమాత పోర్టర్‌ను ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో చెప్పిన సంగతి తెలిసిందే. అప్పుడున్న బిఆర్ఎస్ పాలకులు ధరణి పోర్టర్‌ను రద్దు చేస్తే రైతులకు ఇబ్బందులు కలుగుతాయని ప్రతి ఒక్కరు వ్యతిరేకించాలని గత పాలకులు సభలు, సమావేశాల్లో రైతులు, ప్రజలకు చెప్పిన సంగతి తెలిసిందే. అయినప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఒక కమిటీని ఏర్పాటు చేసి ధరణి పోర్టర్‌పై అధ్యయనం ప్రారంభించింది. ఇప్పటికీ ధరణి పోర్టర్‌లో రైతులు పలు సాంకేతిక సమస్యలను ఎదుర్కొంటున్న సంగతి తెలిసిందే. నిషేధిత జాబితా భూములే ప్రధానంగా చెప్పవచ్చు. రైతులవి పట్టా భూములు అయినప్పటికీ ధరణి పోర్టర్‌లో నిషేధిత భూములుగా చూపిస్తుండడంతో రైతులకు పాలుపోని పరిస్థితి. తహసీల్దార్, కలెక్టర్ కార్యాలయాల చుట్టూ తిరుగుతూ ధరఖాస్తులు చేసుకుంటున్నారు. అయినప్పటికీ తిరిగి పట్టా భూములుగా ధరణిలో నమోదు కావడానికి రెండు, మూడు సంవత్సరాలు పడుతుంది. దీంతో రైతులు ఎంతగానో ఇబ ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆర్థికంగా నష్టపోతున్నారు. భూములు నమోదు చేయడంలో నిర్లక్ష్యం కారణంగా పట్టా భూములు సైతం నిషేధిత భూములుగా ధరణిలో చూపిస్తున్నట్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ క్రమంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి స్థాయిలో అధ్యయనం చేసిన తరువాతే ధరణి పోర్టర్‌ను ప్రక్షాళన చేయడమా కొత్తగా భూమాత పోర్టర్‌ను ప్రవేశపెట్టడమా అనే విషయమై ఆలోచన చేస్తుంది. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీ సైతం అదే పనిలో ఉంది. ధరణి పోర్టర్ ఏర్పాటైన తరువాత ఒక వైపు ప్రభుత్వ భూములు, మరో వైపు ప్రైవేట్ భూముల లావాదేవీలను పోల్చితే ప్రభుత్వ భూముల లావాదేవీలకు నష్టం కలిగింది. నిషేధిత జాబితాలో ఉన్న సర్వే నెంబర్‌ను ఎక్కించిన బై నెంబర్లు ఇవ్వకపోవడంతో సదరు సర్వే నెంబర్‌లోని భూమి పూర్తిగా నిషేధిత జాబితాలోకి వెళ్లింది. పట్టా భూములు ఉన్నప్పటికీ రైతులు లావాదేవీలు జరుపుకోలేని పరిస్థితి. గత కొంత కాలంగా లోపాలను సవరించాలని రైతులు ఎంతో మంది ధరఖాస్తులు చేసుకున్నారు. ఇప్పటికీ వేల సంఖ్యలో ధరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. రైతుల సమస్యకు పరిష్కారం దొరకలేదు. వేలాది రూపాయలు వెచ్చించి భూములను కొనుగోలు చేసుకోగా నిషేధిత భూములుగా ఉండడం రైతులు జీర్ణించుకోలేకపోతున్నారు. రైతుబంధు కూడా వర్తించని పరిస్థితి నెలకొంది. నిషేధిత భూములు పట్టా భూములుగా మారేందుకు పెద్ద ప్రహసనంగా మారింది. ఇప్పటికీ ఎంతో మంది ధరఖాస్తులు చేసుకుని కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. అయినప్పటికీ సమస్య కొలిక్కి రావడం లేదు. రోజు రోజుకు భూముల విలువలు పెరిగిపోతున్నాయి. అమ్మకాలు, కొనుగోళ్లు పెద్ద సంఖ్యలో జరుగుతున్నాయి. పట్టా భూమి అయినప్పటికీ నిషేధిత జాబితాలో ఉండడంతో రైతులు అమ్మలేని పరిస్థితి నెలకొంది. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సమస్యలను వివిధ కోణాల్లో పరిశీలించిన అనంతరం ధరణిలో నెలకొన్న సాంకేతిక సమస్యలను అధ్యయనం చేసి కొత్త పోర్టర్‌ను ఏర్పాటు చేసి రైతుల ఇబ్బందులు తీర్చే దిశగా చర్యలు చేపట్టింది. ఎంత మేరకు సఫలీకృతం అవుతుందో వేచి చూడాలి.

## మంథని నియోజకవర్గం అధికారులతో
# నేడు మంత్రి సమీక్ష సమావేశం

మొదటి పేజి తురువాయి..



కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన తరువాత ఆరుగ్యారెంటీ పథకాలపైన ప్రజాపాలనలో ప్రపల నుండి దరఖాస్తులు స్వీకరించిన అధికారులు వాటి వివరాలను సమావేశంలో మంత్రి దృష్టికి తీసుకరానున్నరు. అదేవిదంగా నియోజకవర్గలో పెండింగ్‌లో ఉన్న పనుల వివరాలతో పాటు త్వరలో రానున్న మేడారం సమ్మక్క సారలమ్మ జాతర విషయంలో మంథని నియోజకవర్గం మీదుగా తరలివెళ్లే భక్తులకు రవాణా సౌకర్యంతో పాటు రోడ్డు సౌకర్యం మొదలైన అంశాలపైన అధికారులతో మంత్రి సమీక్షించనున్నారు. ఈ సమీక్షా సమావేశానికి పెద్దపల్లి, భూపాలపల్లి జిల్లాల కలెక్టర్లతో పాటు కాటారం, మంథని ఆర్డీవోలు రెండు జిల్లాల ఉన్నతాధికారులు పాల్గొననున్నారు. ఈ సమీక్షా సమావేశానికి హజరైయ్యే అధికారులు పూర్తి సమాచారంతో రావాలని మంత్రి కార్యాలయం నుండి అధికారులకు సూచనలు వెళ్లాయి.

**మంత్రి శ్రీధర్‌బాబుచే నేడు నూతన పంచాయితీ భవనాలు ప్రారంభం:** రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు శనివారం మంథని డివిజన్‌లోని రామగిరి, మంథని మండలాల్లో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాలను, కమ్యూనిటీ హాల్స్, ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రాన్ని ప్రారంభించనున్నారు. రామగిరి మండలంలోని కల్వచర్ల గ్రామంలో నూతన గ్రామపంచాయితీ భవనంతో పాటు ఆరోగ్య ఉపకేంద్రం, అదేవిధంగా మంథని మండలంలోని నాగారం గ్రామంలో నూతన గ్రామపంచాయితీ భవనంతో పాటు, కమ్యూనిటీ హాల్, సిసిరోడ్లను మంత్రి ప్రారంభించనున్నారు.

## పురావస్తు శాఖ మ్యూజియంను సందర్శించిన కలెక్టర్

మొదటి పేజి తురువాయి..



మ్యూజియంలో ఉన్న వాటి వివరాలు సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి రాజ వీరు, డిఆర్డిఓ శ్రీలత, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి అనిల్ ప్రకాష్, జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి నేతనియల్, డిటిడబ్ల్యూఓ జనార్ధన్, మ్యూజియం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్వామి వివేకానంద జీవితం యువతకు స్ఫూర్తిదాయకం

## తన అడుగు జాడల్లో ప్రతి ఒక్కరు నడుచుకోవాలి
## జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** స్వామి వివేకానంద జీవితం యువతకు స్ఫూర్తిదాయకమని ఆయన అడుగు జాడల్లో ప్రతి ఒక్కరు నడుచుకోవాలని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్ పేర్కొన్నారు.జగిత్యాల పురపాలక సంఘం ఆధ్వర్యంలో యువతకు స్ఫూర్తి ప్రధాత,దేశ ప్రతిష్టను విశ్వవ్యాప్తం చేసిన చైతన్యమూర్తి స్వామి వివేకానంద 161వ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన జయంతి వేడుకల్లో జగిత్యాల పట్టణంలో 45వ వార్డులో స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించిన ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్.ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశ సంస్కృతి సాంప్రదాయాలు,హింధూ ధర్మంపై ప్రపంచ వ్యాప్తంగా ప్రచారం చేసి అందరికీ హిందూ ధర్మం పట్ల స్ఫూర్తి నింపిన గొప్ప వ్యక్తి స్వామి వివేకానంద.వారి జీవితం నేటి యువతకు స్ఫూర్తిదాయకమన్నారు.యువత వివేకానంద స్వామి వారిఆశయాల సాధనకు యువత కృషి చేయాలని,చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని,దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని అన్నారు. యువత ఉద్యోగాలు కాకుండా స్వయం ఉపాధి ఎంచుకొని, ఉద్యోగాల కల్పనకు పాటుపడాలి.కన్యాకుమారిలో వివేకానంద ద్యాన ప్రదేశాన్ని సందర్శించడం జరిగింది.స్ఫూర్తి పొందడం జరిగింది.పట్టణంలో వివేకానంద విగ్రహా ఏర్పాటుకు కట్టుబడి ఉన్నామని,గతంలో సైతం



ఏర్పాటుకు తీర్మానం చేయడం జరిగింది అని,విగ్రహం ఉన్న ప్రాంతంలో ఆధునీకరణకు రూ.2.5 లక్షలు మంజూరు చేయడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్,పట్టణ పార్టీ అధ్యక్షులు గట్టు సతీష్,కమిషనర్ అనిల్‌బాబు,స్థానిక కౌన్సిలర్ బొడ్ల జగదీష్,డిఈ రాజేశ్వర్, కౌన్సిలర్లు, నాయకులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## చెన్నూర్ ఎమ్మెల్యేను ఆహ్వానించిన
# వైఎస్ఆర్ టిపి అధినేత్రి వైఎస్.షర్మిల

**గోదావరిఖని, ప్రభాతవార్త:** చెన్నూర్ ఎమ్మెల్యే డాక్టర్ జి.వివేక్ వెంకటస్వామిని వైఎస్ఆర్ టిపి అధినేయిత్రి వైఎస్.షర్మిల కలిశారు. వైఎస్.షర్మిల కుమారుడు వైఎస్.రాజిరెడ్డి వివాహానికి ఆహ్వానిస్తూ పెళ్లి శుభలేఖను ఈ సందర్భంగా అందించారు.



# పార్టీలకతీతంగా అభివృద్ధికి కృషి చేద్దాం

– ఎమ్మెల్యే విజయ రమణ రావు
– కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

మల్యాల, ప్రభాత వార్త:
పార్టీలకతీతంగా అభివృద్ధికి కృషి చేద్దామని ఎమ్మెల్యే విజయ రమణ రావు తెలిపారు. ఓదెల మండల కేంద్రంలోని మారుతి ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు ను మండలంలోని ఎంపిటిసిలు, సర్పంచులు, అదే విధంగా మండల అధికారులు శాలువాలతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేశారు. వివిధ గ్రామాలకు చెందిన కళ్యాణ లక్ష్మి (38), షాదీ ముబారక్ (3) మొత్తం 41 మంది లబ్ధిదారులకు 41 లక్షల 4 వేల 756 రూపాయల చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... ఎన్నికల వరకే పార్టీలని, ఆ తర్వాత అందరిని కలుపుకుని సమన్వయంతో అభివృద్ధిలో ముందుకు వెళ్తానని, అలాగే సర్పంచుల పదవీకాలం ముగిస్తున్న తరుణంలో వారు చేసిన పనులకు సహకరిస్తానని తెలిపారు. గత ఐదు సంవత్సరాలలో వారి ధాన్యం కొనుగోలు, తరుగు పేరుతో కటింగ్ చేసి రైతులను ఇబ్బందుల పాలు చేసింది. రాబోయే ధాన్యం కొనుగోలులో ఎలాంటి తరుగు పేరుతో కటింగ్ లేకుండా చూస్తానని అలాగే ఆయకట్టు చివరి భూముల వరకు కెనాల్ నీటి విడుదలపై అధికారులతో ప్రస్తావించానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రేణుకాదేవి, తహశీల్దార్ బి. యాకన్న, ఎంపిడివో జి. సత్తయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సర్పంచ్ మూల ఉమా మహేశ్వరి, ప్రేమ్ సాగర్ రెడ్డి, ఎంపిటిసిలు గోపు లావణ్య నారాయణ రెడ్డి, బోడకుంట లక్ష్మీ చిన్న స్వామి, తిప్పారపు శారద సంపత్, జీల తిరుపతి, ఐరెడ్డి సరోజన కిషన్ రెడ్డి, సర్పంచులు పిట్టల సరిత రవీందర్, అంకం రమేష్, ఒజ్జా కోమలత శ్రీనివాస్, సామ మనమ్మ శంకర్, తెలుసూరి కొమురయ్య, నాయకులు మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, వైస్ ఎంపిపి అంబాల కొమురయ్య, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్, చీకట్ల మొండయ్య, పుప్పాల శంకర్,



విజేందర్ రెడ్డి, బైరి రవీందర్, గోశిక రాజేశం, ఆళ్ళ సుమన్ రెడ్డి, వంగ శ్రీనివాస్, బోడకుంట రాజన్న, బోడకుంట శంకర్, చింతం కుమారస్వామి, నాగపురి రవి, గోలి లింగారెడ్డి, గుగులోతు నిమ్మ నాయక్, పడాల రాజు, గిరం సాంబమూర్తి, బొంగోని శ్రీనివాస్ గౌడ్, కంకణాల భాస్కర్ రెడ్డి, గోపతి సదానందం, మార్క సతీష్, తీర్ధాల రాజారం, కానుగంటి శంకరయ్య, పుచ్చకాయల వీరయ్య, రాపల్లి రాజయ్య, తీర్ధాల వీరయ్య, మీనుగు సంతోష్, రామినేని రాజీరు, అసంశెట్టి కృష్ణ, గడిగొప్పల నరేష్, రాచర్ల రమేష్, రేగుల సదానందం, కొండ్ర లక్ష్మణ్, రాచర్ల ఓదెలు, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు

జూలపల్లి,ప్రభాతవార్త :
జూలపల్లి మండల కేంద్రంలో శుక్రవారం రోజున స్వామి వివేకానంద 161 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపసర్పంచ్ బిజేపి మండల అధ్యక్షులు కొప్పుల మహేష్ వివేకానంద విగ్రహానికి పూల మాల వేసి 161 వ జయంతి శుభాకాంక్షలు తెలిపి అనంతరం ఆయన మాట్లాడుతూ భారత దేశా ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన గొప్ప వ్యక్తి స్వామి వివేకానంద ప్రపంచ మేధావుల సదస్సులో భారతదేశాంలో తరపున వివేకానంద పాల్గొని మనదేశ సంస్కృతి చాల గొప్పగా చెప్పారన్నారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కొమ్మ ఐలయ్య, కొదురి మహేష్, కనుకుంట్ల రాంరెడ్డి, కుసుకుంట్ల వెంకట్‌రెడ్డి, నాడెం రాజయ్య, ఆవుల రాజు, ఖమ్మం సతీష్, ఆంజనేయులు, వెంకటేష్, జలపల్లి రెడ్డి, వేంసాని ఐలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత డయాబెటిస్,బిపి పరీక్షలు

జూలపల్లి,ప్రభాతవార్త :
జూలపల్లి మండల కేంద్రంలో శుక్రవారం రోజున శ్రీమల్లికార్జున స్వామి ఆలయం వద్ద లయన్స్ క్లబ్ ఆఫ్ జూలపల్లి శివ ఆధ్వర్యంలో ఉచిత డయాబెటిస్, బిపి పరీక్షలు మూడువందల మందికి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జూలపల్లి మండల లైన్స్ క్లబ్ అధ్యక్షులు కొంజర్ల వెంకటయ్య, ఉపాధ్యక్షులు కోడూరి మహేష్, జోనల్ చైర్పర్సన్ లింగారెడ్డి, జోనల్ సెక్రెటరీ భద్రయ్య, పాఠకులు అనిల్, మెరుగు రమేష్, లోక జలపతిరెడ్డి, మేర శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.
నననననననన

## శ్రీ మల్లికార్జునస్వామి బ్రహ్మోత్సవాలకు ముస్తాబైన దేవాలయం



ఎలిగేడు,ప్రభాతవార్త :
ఎలిగేడు మండలం లాలపల్లి గ్రామంలోని శ్రీ మల్లికార్జునస్వామి దేవాలయంలో ప్రతి సంవత్సరం సంక్రాంతి పండుగ రోజులలో నిర్వహించే శ్రీ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలకు దేవాలయం ముస్తాబయింది. రంగురంగుల విద్యుత్ దీపాలతో దేవాలయం మెర్సీపోతుంది. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. ఆదివారం దిష్టికుంట కార్యక్రమంలో బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయి. సోమవారం లగ్నపట్నం బుధవారం నాగవెల్లి పట్టణాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని శ్రీ మల్లికార్జునస్వామి దేవాలయం చైర్మన్ గుర్రం మల్లారెడ్డి తెలిపారు. బ్రహ్మోత్సవాలకు అధిక సంఖ్యలో ప్రజలు హాజరై శ్రీ మల్లికార్జునస్వామి కృపకు పాత్రులు కాగలరని కోరారు.

## ఇరుముడి కట్టు శబరిమలకు

–శబరిమల యాత్రకు బయల్దేరిన అయ్యప్ప స్వాములు

మెట్‌పల్లి అర్బన్ – ప్రభాతవార్త :
ఇరుముడి కట్టు శబరిమలైకీ...నేయ్యాభిషేకం మణికంఠుడికి అంటూ దీక్ష నినాదంతో గురుస్వామి ద్వారా మాలధరించి 41రోజుల పాటు వ్రతం ఆచరించి మండల కాలం దీక్ష పూర్తి కావడంతో శబరిమలై జ్యోతి దర్శనం కోసం శుక్రవారం ఇరుముడి కట్టుకుని శబరిమాల యాత్ర బయల్దేరి వెళ్ళారు. పట్టణంలోని అయ్యప్పస్వామి ఆలయంలో అర్చకులు ఆశోక్‌శర్మ స్వాములకు నెయ్యి కొబ్బరికాయను నింపించి, మాళికపురౌత్తమ్మకు పుజద్రయ్యలతో కూడిన ఇరుముడులు కట్టి ప్రత్యేక వాహనాలలో శబరిమలకు సాగనంపారు. మరికొందరు మెట్‌పల్లి ఆలయంలోనే ఇరుముడి సమర్పించారు. వారి వెంట ఆయా గ్రామాల గురుస్వాములు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## కోడిపందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు జూలపల్లి ఎస్సై ఏ వెంకటకృష్ణ

ఎలిగేడు,ప్రభాతవార్త :




సంక్రాంతి పండుగను దృష్టిలో పెట్టుకొని కోడిపందాల ఆటలు నిర్వహిస్తే నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకుంటామని జూలపల్లి ఎస్ఐ ఏ వెంకటకృష్ణ తెలిపారు. ప్రభుత్వం కోడిపందాల ఆటను నిషేధించిందని అత్యుత్సవంతో ఎవరైనా కోడిపందాలు నిర్వహిస్తే పీడీ యాక్ట్ బుక్ చేస్తామన్నారు. కోడిపందాల ఆడడం వలన డబ్బులు పోగొట్టుకొని కుటుంబం రోడ్డు పాలై సమాజంలో చిన్న చూపుకు గురవుతారని సూచించారు. పోలీసులు డేగ కళ్ళతో దృష్టి పెట్టారని దొరుకుతే ఎవరిని వదిలిపెట్టేది లేదని ఎస్సై వెంకటకృష్ణ అన్నారు.

## వైభవంగా గోదాదేవి రంగనాథుల కళ్యాణం



మెట్‌పల్లి టౌన్ – ప్రభాతవార్త :
పట్టణంలోని స్థానిక కోదండ రామాలయంలో గోదాదేవి రంగనాథుల కళ్యాణం శుక్రవారం వైభవంగా జరిగింది. ఇట్టి కళ్యాణ వేడుకల్లో కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కళ్యాణంను తిలకించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటి సభ్యులు జువ్వాడిని శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్రిసేంట్ హైస్కూల్లో ముగ్గులు పోటీలు



కాల్వశ్రీరాంపూర్, ప్రభాతవార్త :
కాల్వశ్రీరాంపూర్ మండలంలోని పెగడపల్లి ఇప్పలపల్లి క్రిసెంట్ హైస్కూల్ ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థినీ విద్యార్థులకు రెడ్డి ఫంక్షన్ హాల్‌లో ముగ్గులు పోటీలు నిర్వహించారు. విద్యార్థులు పల్లెటూరి సాంప్రదాయానికి ప్రతిభంబించేలా, జీవన విధానం ఉట్టిపడేలా వివిధ వేషధారణతో అబ్బుమర పరిచారు. చిన్నారులు వివిధ రకాల పతంగులు ఎగరవేశారు. కార్యక్రమంలో పాల్గొన్న పోటీదారులకు వివిధ రకాల ఆటల పోటీలు నిర్వహించారు. విద్యార్థిని యొక్క తల్లిదండ్రులు రకరకాల రంగపల్లి కలతో ముగ్గులు వేశారు. పోటీలలో గెలుపొందిన వారిలో మొదటి బహుమతి రూ.3000/మద్దెల కీర్తి కొలనూరు, రెండవ బహుమతి రూ.2000/ కల్లెపెల్లి జమున ఓదెల, మూడవ బహుమతి రూ.1000/ సృజన తారుపల్లి గెలుపొందారు. ఈ బహుమతులను క్రిసెంట్ పాఠశాల అధినేత సయ్యద్ వజహతుల్ల ఆయాజ్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని పిల్లల యొక్క ఇష్టాన్ని అనుసరించి వారిని ప్రోత్సహించాలని, నైతిక విలువలు, సాంప్రదాయాలతో వారిని పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సయ్యద్ నశీర్, ఉపాధ్యాయులు బైరి రాజా వీరు జాఫర్ నాజిమ్, నిహారిక పద్మజ, మౌనిక, రమాదేవి, మమత, విద్యార్థినీ, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో స్వామి వివేకానంద జయంతి



కాల్వశ్రీరాంపూర్, ప్రభాతవార్త :
కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలో శుక్రవారం స్వామి వివేకానంద జయంతిని ఘనంగా జరిపారు. బిజెపి మండల అధ్యక్షులు చిలువేరు సంపత్ కుమార్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 161 వ జయంతి ఉత్స వాలు నిర్వహించారు. స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలవేసి స్వీట్లు పంపిణీ చేశారు. సంపత్ మాట్లాడుతూ సాంస్కృతిని తెలియజేసిన ఘనత ఆయనదే అన్నారు. ఆయన సూక్తులు దేశానికి ఆదర్శమన్నారు. ఈ కార్యక్రమంలో తోట శ్రీధర్, చిర్లంచ తిరుపతి, పూరేళ్ల దిలీప్, బైరి రామూర్తి, దాసరి ఆకాష్, కజ్జం రజిత, ఎదునూరి వెంకటేష్, దాసరి కృష్ణ, పిల్లల మర్రి రాములు, కూస వెంకటేష్, బంగారు సతీష్, తిప్పని నరేష్, కొమ్ము రజనీకాంత్, ముష్కే కుమార్, బసపత్రి ప్రశాంత్, కారూపకల శంకర్, మధు, సముద్రాల శ్రీను, చలిగంటి రాకేష్, సాయి, లక్ష్మణ్, రాజేందర్, తదితర బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## ఇంటింటికి అయోధ్య రాముని అక్షింతలు



జూలపల్లి, ప్రభాతవార్త :
జూలపల్లి మండలం బాలరాజ్‌పల్లి గ్రామంలో శుక్రవారం రోజున ఇంటింటికి అయోధ్య రాముని అక్షింతలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కుంటూరి రాజయ్య, జూలపల్లి గ్రామ ఉపసర్పంచ్ కొప్పుల మహేష్, మల్లయ్య, బాలయ్య, భాస్కర్, లక్ష్మణ్, స్వామి, వెంకటస్వామి, కృష్ణ, అఖిల్, శ్రావణ్‌కుమార్, సాయి చరణ్, సంజయ్, గ్రామ యువత, పెద్దలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తల్లిదండ్రులను విస్మరించేవారు శిక్షార్హులే : ఆర్డీఓ సోమ రాజేశ్వర్

కథలాపూర్, ప్రభాతవార్త

వయోవృద్ధులైన తల్లిదండ్రులను సంరక్షణ భద్రత కల్పించాల్సిన బాధ్యత పిల్లలేదని, వారిని విస్మరించేవారు శిక్షార్హులేనని కోరుట్ల ఆర్డీఓ సోమ రాజేశ్వర్ అన్నారు. మండలంలోని బొమ్మెన గ్రామంలో తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్, బొమ్మెన గ్రామ శాఖ ఆధ్వర్యంలో వయో వృద్ధుల సంక్షేమ చట్టం, రక్షణ చట్టంపై అవగాహన కార్యక్రమం శుక్రవారం నిర్వమించారు. ఈ సందర్భంగా



ఆయన మాట్లాడుతూ వయోవృద్ధుల కోసం ప్రత్యేక టోల్‌ఫ్రీ నెంబర్ 14567ఉందని, వారిని నిరాదరిస్తున్న, వేదిస్తున్న వారిపై ఫిర్యాదులు చేయవచ్చన్నారు. వయోవృద్ధులను వేధింపులకు గురి చేసిన వారికి వయోవృద్ధుల సంరక్షణ చట్టం 2007ప్రకారం 3నెలల వరకు జైలు శిక్షణతో పాటూ జరిమానా విధించే వీలుందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ రాష్ట్ర కార్యదర్శి, జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్, తహశీల్దార్ ముంటాజోద్దీన్, ఎంపీడీఓ జనార్ధన్, నాయకులు విశ్వనాథం, ప్రకాశ్, హన్మంత్‌రెడ్డి, యాకూబ్, సతీష్‌రాజ్, పబ్బా శివానందం, సైపొద్దీన్, రాజయ్య, బాపురెడ్డి, దేవారెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## శ్రీవేంకటేశ్వరాలయంలో ఘనంగా "కుడారై ఉత్సవం"

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని అతిపురాతమైన శ్రీవేంకటేశ్వరాలయంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా ఘనంగా "కుడారై ఉత్సవం" నిర్వహించారు. ఉదయం ఆలయంలో తిరుప్పావై సేవ, శ్రీగోదాదేవి పాకురం, అభిషేకార్చనలు, స్వామి వారి ఉత్సవ విగ్రహాల ముందు ఇత్తడి గంగాళములతో ప్రత్యేకంఒగా తయారు చేసిన పాయసాన్ని నైవేద్యంగా పెట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు బీర్నంది నరసింహాచారి, ఈఓ విక్రమ్‌ఝ, జూనియర్ అసిస్టెంట్ నర్సయ్య, ఆండాళ్ గోష్టి బృందం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## యువతకు స్ఫూర్తి, మార్గదర్శి స్వామి వివేకానంద

### ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు

కోరుట్ల, ప్రభాతవార్త



యువతకు స్ఫూర్తి ప్రధాత, మార్గదర్శి, భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచ దశదిశలా చాటిన చైతన్యమూర్తి స్వామి వివేకానందయని బీజేపీ పట్టణాధ్యక్షుడు బింగి వెంకటేష్, కౌన్సిలర్ మాడవేని నరేష్‌లు అన్నారు. స్వామి వివేకానంద జయంతి సందర్భంగా పట్టణంలోని కల్లూర్‌రోడ్‌లో గల స్వామి వివేకానంద విగ్రహానికి బీజేపీ, బీజేవైయం, హిందూ వాహిని ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘన నివాళులల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశ జాగృతికి విశిష్ట కృషి యోగియని, తన ఉపన్యాసాల ద్వారా దేశ ఔన్నత్యాన్ని, వేధాంత శాస్త్రాలను ఖండాంతరాలు దాటించిన మహానీయులని కొనియాడారు. ప్రాశ్చాత్య దేశాల్లో అడుగుపెట్టిన తొలి హిందూ ఆధ్యాత్మికవేత్త కావడం విశేషమన్నారు. ఇనుప నరాలు, ఉక్కు కండరాలు, వజ్ర సంకల్పం వంద మంది యువకులను ఇస్తే ఈ దేశాన్ని మార్చి చూపిస్తాను లేవండి, గమ్యం చేరే వరకు విశ్రమించకండి.. మందలో ఒకడిగా కాకుండా వందలో ఒకడిగా ఉండడానికి ప్రయత్నించు, బలమే జీవనం, బలహీనతే మరణమని, జీవితంలో ధనం కోల్పోతే కొంత కోల్పోయినట్టు కానీ వ్యక్తిత్వం కోల్పోతే సర్వస్వం కోల్పోయినట్లే అన్న వారి సూక్తుల నుండి ఎందరో స్ఫూర్తి పొందారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తిరుమలవాసు, కస్తూరీ లక్ష్మీనారాయణ, చిరుమల్ల ధనుంజయ్, జక్కుల జగదీశ్వర్, రాజేందర్, కలాల సాయిచందు, సాగర్, నవీన్, సంతోష్, సాయికృష్ణ, ప్రశాంత్, విఘ్నేష్ తదితరులు పాల్గొన్నారు.

**కథధలాపూర్ :** మండలంలోని సిరికొండ గ్రామంలో నవతరం యూత్, బీజేపీల ఆధ్వర్యంలో స్వామివివేకానంద జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కాసోజి ప్రశాంత్, గాంధారి శ్రీనివాస్, సత్యం, శ్రీధర్, రాజశేఖర్, మనోజ్, మహేష్, నవదీశ్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 22 వరకు ఓటు హక్కు నమోదుకు అవకాశం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



ఈ నెల 22వరకు అర్హులైన వారు ఓటు హక్కు నమోదు చేసుకోవడానికి అవకాశం ఉందని జిల్లా స్వీప్ నోడల్ అధికారి కె.లక్ష్మీనారాయణ అన్నారు. స్వీప్ కార్యక్రమాల్లో భాగంగా కోరుట్ల నియోజకవర్గ కేంద్రంలో కళాజాత బృందం తమ పాటలతో ఓటరు అవగాహన కార్యక్రమాన్ని స్థానిక నందీ, బస్టాండ్ చౌరస్తాల వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవరి 1వరకు 18సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలన్నారు. ఓటు ప్రజాస్వామ్య పరిరక్షణకు పునాదిలాంటదన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ రాజేశ్వర్, స్వీప్ కమిటీ సభ్యుడు సిరిసిల్లా శ్రీనివాస్, కళాజాత బృంద నిర్వాహకులు రాగుల పరుశురాంగౌడ్, బోగె అశోక్, మల్లిక్‌తేజ తదితరులు పాల్గొన్నారు.

## గడప గపడకు అయోధ్య శ్రీరాముల వారి అక్షింతలు

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని 1వ వార్డు ఆనంద్‌నగర్‌లో బీజేపీ నాయకురాలు వద్లకొండ జ్యోతిశ్రీనివాస్ ఆధ్వర్యంలో గడప గడపకు అయోధ్య శ్రీరాములవారి అక్షింతలు పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక పంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, వార్డు ప్రజలకు వితరణ చేశారు. ఈ అక్షింతల వితరణ కార్యక్రమానికి పెద్ద మహిళలు మంగళహారుతులతో హాజరై ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నెల 22న అయోధ్యలోని శ్రీరాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ట జరుగుతుందని, ఆ రోజు ప్రజలు తమ ఇండ్లలో 5దీపాలు వెలిగించి, ఇండ్లపై కాషాయ జెండా ఎగురవేసి ఇంటిల్లిపాది తమ తలమీద అక్షింతలు చల్లుకోవాలనా న్నరు. ఈ కార్యక్రమంలో నాయకులు మణిదీప్, ప్రవీణ్, క్రాంతి, శివ, వేణు, రాజ్‌కుమార్, అమర్‌నాథ్, శ్రీనివాస్, గణేష్, వినయ్, మనోహర్, రాజేందర్, అన్నం రవళి, సుభద్ర, పొట్టవత్తిని పద్మ, క్యాతం నవత, బట్టు లలిత, బట్టు రాధ, బట్టు స్వప్న, గంగాధరి అన్నపూర్ణ, అన్నం పావని, కూర రచన, కోరుట్ల నందిని, ఐశ్వర్య, కైరంకొండ గంగుబాయ్, పోతుగంటి లావణ్య, గుండేటి లత, దువ్వాక లహరి, పడాల సువర్ణ, తాటికొండ రాణి, కనకుంట్ల మణి, దుడ్డెల రజిత, పాల్గొన్నారు.

## జోగిన్‌పల్లిలో అయోధ్య శ్రీరాముని అక్షింతల వితరణ

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:



మండలంలోని జోగిన్‌పల్లి గ్రామంలో అయోధ్య శ్రీరాముల వారి అక్షింతలను వితరణ చేశారు. ఈ మేరకు భక్తులు మంగళహారతులతో స్వాగతం పలుకుతూ అక్షింతలను స్వీకరించారు. ఈ నెల 22న అయోధ్య శ్రీరాముని విగ్రహ ప్రాణప్రాతిష్ఠ జరుగుతుందని. ప్రాతిష్ఠ రోజన తలమీద చల్లుకోని భగవంతుని ఆశీర్వాదం పోందాలన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ దుంపల నర్సు రాజనర్సయ్య, ఆలయ పూజరి కొండూరు వెంకటి, ప్రశాంత్, నరేష్, అంజయ్య, రాజేష్, వినోద్, సాయికృష్ణ, శ్రీధర్, గణేష్, నర్సింలు, భక్తులు పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద జయంతి

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:



మండలంలోని కల్లూర్, జోగిన్‌పల్లి అయా గ్రాయాల్లో స్వామి వివేకానంద జయంతి నిర్వహించారు. ఈసందర్భంగా స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచ నలుమూలలా చాటిచెప్పిన మహోన్నత మూర్తి అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, ఉపసర్పంచులు, ఎంపీటీసీలు యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్‌విలో ఘనంగా సంక్రాంతి సంబరాలు

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :

ఆర్కే గ్రూప్ విద్యాసంస్థల్లో ఒకటైన ఎన్ఎస్‌వి జూనియర్ కళాశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు శుక్రవారం ఘనంగా జరిగాయి. సంక్రాంతి వేడుకలను పురస్కరించుకొని ఆ కళాశాల విద్యార్థినులకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఎందరో విద్యార్థినులు ఉత్సహంతో విజేతలుగా నిలిచిన ప్రథమ బహుమతి విజయ, సమిత, ద్వితీయ బహుమతి మహాలక్ష్మి, రేహ తృతీయ బహుమతి మానస, ధరణిలకు అందజేశారు. అనంతరం ఆ కళాశాల ప్రిన్సిపల్ పల్లెర్ల నరేష్ మాట్లాడుతూ నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందిస్తూ సంప్రదాయాలు, ఆచారాలను ఆచరిస్తూ ముందుకు సాగుతున్నామన్నారు. ప్రతి పండుగను విద్యార్థులతో పంచుకోవడం మా ధర్మమని అందులో భాగంగానే సంక్రాంతిని పురస్కరించుకొని ముగ్గుల పోటీలను నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్కే, ఎన్ఎస్వీ విద్యాసంస్థల చైర్మన్ యాద రామకృష్ణ, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కొక్కుల రాజేంధర్‌తో పాటు అధ్యాపక బృందం, విద్యార్థినులు ఉన్నారు.



# అలిశెట్టి రచనలు నేటి సమాజానికి గొప్ప మార్గదర్శకాలు

**జగిత్యాల ఎమ్మెల్యే**

**డా.సంజయ్‌కుమార్**



*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :* అలిశెట్టి ప్రభాకర్ రచనలు నేటి సమాజానికి గొప్ప మార్గదర్శకాలు అని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్ పేర్కొన్నారు.అక్షర సూరీడు అలిశెట్టి ప్రభాకర్ జయంతి ,వర్ధంతి సందర్భంగా జగిత్యాల పట్టణ అంగడి బజార్‌లో అలిశెట్టి ప్రభాకర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్,జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్.మాట్లాడుతూ అలిశెట్టి రచనలు నేటి సమాజానికి గొప్ప మార్గదర్శకాలు. ఆయన రచనలు,కవిత్వం,ఫోటోలు అన్ని సమాజ నిర్మాణానికి అవసరమైనవి. అలిశెట్టి ప్రభాకర్‌ను రాష్ట్ర ఏర్పాటు తర్వాత గొప్పగా గౌరవించుకు న్నామన్నారు. శాసనసభ సమావేశాల్లో సైతం అలిశెట్టి పేరు ప్రస్తావన రావడం,వారి రచనలు సమాజానికి ఉపయోగపడే విధంగా కృషి చేయాలని సభికులు కోరడం జరిగింది.బిఆర్ఎస్ పార్టీ పక్షాన వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని అన్నారు.గతంలోనే డబుల్‌బెడ్‌రూం ఇల్లు సైతం మంజూరు చేయడం జరిగిందన్నారు. గతంలోనే డబుల్‌బెడ్‌రూం ఇల్లు సైతం మంజూరు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్, స్థానిక కౌన్సిలర్ అడువాల జ్యోతిలక్ష్మణ్, కమిషనర్ అనిల్‌బాబు,డిఈ రాజేశ్వర్, నాయకులు బాలే శంకర్,వల్లెపు మొగిలి, తాండ్ర సుధీర్,గోలి శ్రీనివాస్,అబ్దుల్ అజీజ్, వేణు మాధవ్,పెండెం గంగాధర్, శేఖర్,యూత్ అధ్యక్షులు కత్రోజ్‌గిరి,కూతూరు శేఖర్,మహేష్,తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

## శ్రీరామ సేవా సమితి ఆధ్వర్యంలో శ్రీరామ దీక్ష గోడ పత్రిక ఆవిష్కరణ



*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :* అయోధ్యలో నూతనంగా నిర్మించిన శ్రీరామ మందిరంలో బాల రాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ట పురస్కరించుకొని శ్రీ కోదండ రామాలయం ఆవరణలో శ్రీరామ సేవా సమితి జగిత్యాల ఆధ్వర్యంలో జనవరి 22న శ్రీ సీతారామ చంద్రుల కళ్యాణం పట్టాభిషేకం జరుగును.అనగా జనవరి 12న సాయంత్రం నాలుగు గంటలకు శ్రీ వాసుదేవ సదనంలో శ్రీమాన్ నంబి వేణుగోపాలాచార్య కౌశిక,బ్రహ్మశ్రీ తీగుళ్ల విషుశర్మ,పట్టణ బ్రాహ్మణ సంఘం నాయకుల చేతుల మీదుగా గోడపత్రిక ఆవిష్కరణ జరిగింది.ఈ కార్యక్రమంలో శ్రీరామ సేవా సమితి జగిత్యాల శ్రీరామ సేవా సమితి అధ్యక్షుడు యాద రామకృష్ణ నిర్వాహక కార్యదర్శి జిట్టవేణి అరుణ్‌కుమార్, ఉపాధ్యక్షులు కార్యదర్శులు గాజోజు సంతోష్‌కుమార్, ముసిపట్ల లక్ష్మినారాయణ,కళాశ్రీ గుండేటి రాజు, బ్రహ్మాండభేరి నరేష్,రేపెల్లి హరికృష్ణ,వీరబత్తిని అనిల్‌కుమార్,ఎదురుగట్ల వరంధాం బిట్టు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలు



*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :* స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలు డా.కోరుకంటి రవి కుమార్ జిల్లా యువజన,క్రీడల శాఖ అధికారి ఆధ్వర్యంలో శుక్రవారం స్వామి వివేకానంద మినీ స్టేడియం,జగిత్యాల నందు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామి వివేకానంద ఆశయాలకు అనుగుణంగా యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి జిల్లా,రాష్ట్ర దేశానికి అభివృద్ధి పథంలో తీసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు.ఈ సందర్భంగా యువజన సంఘాల నాయకుల కోరిక మేరకు వచ్చే యువజన దినోత్సవ వేడుకల లోపు స్వామి వివేకానంద మినీ స్టేడియంలో స్వామి వివేకానంద విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. జిల్లా చైర్‌పర్సన్ దావ వసంతసురేష్,జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత,డిస్ట్రిక్ వెల్ఫేర్ ఆఫీసర్ భాస్కర్,మున్సిపల్ కమిషనర్ అనిల్,రాజేశ్వర్,పేట అధ్యక్షులు పడాల విశ్వప్రసాద్,పడాల కృష్ణప్రసాద్,అజయ్‌బాబు,క్రికెట్ అసోసియేట్ అధ్యక్షులు సిహెచ్ సుధాకర్,ఎస్‌కెఎన్ఆర్ ప్రభుత్వ జూనియర్‌కళాశాల ప్రిన్సిపల్ అశోక్,ఎస్‌కెఎన్ఆర్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ నాగభూషణం,యువజన సంఘాల నాయకులు బొడ్డు రాజేష్, విక్రమ్‌రెడ్డి, చోలేశ్వర్, విజయ్, విద్యార్థిని, విద్యార్థులు, యువకులు,యువజన సంఘాల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా స్థాయిలో మొదటిస్థానం వచ్చి రాష్ట్రస్థాయిలో పాల్గొన్న యువ కళాకారులకు సర్టిఫికేట్లు, మెడల్స్ ఇవ్వడం జరిగింది.జిల్లా యువజన శాఖ సిబ్బంది లోకే రమేష్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

## వివేకానందుడి ఆశయాల సాధనలో యువత ముందుండాలి

### బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి లక్ష్మి నారాయణ



*జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :* వివేకానందుడి ఆశయాల సాధనకై యువత ముందుకు సాగాలని ఆయన అడుగు జాడల్లో నడుస్తూ దేశ భవిష్యత్తు ను మార్చాలని బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు.శుక్రవారం స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని వివేకానందుడి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా లక్ష్మినారాయణ మాట్లాడుతూ భారతీయ నవత,భవిత యువతరం చేతులలోనే,చేతిలోనే ఉందని దేశ తలరాతను మార్చగలిగే సత్తా వారిలోనే ఉందని,యువతరం శక్తి సామర్థ్యాలపై అచంచలమైన నమ్మకముంచి వారిలో చైతన్యాన్ని నింపిన స్ఫూర్తి ప్రధాత,దార్శనికుడు,ఆదర్శణీయుడు,స్వామి వివేకానంద,ఇనుప నరాలు,ఉక్కు కండరాలున్న వంద మంది యువకులను ఇస్తే ఈ దేశాన్ని మార్చి చూపిస్తాను అంటూ చైతన్య స్ఫూర్తిని నింపినవారు స్వామి వివేకానంద.ఈ దేశ భవిష్యత్తు తీర్చిదిద్దే శక్తి,యుక్తి యువతరం చేతుల్లోనే ఉందని ఉద్బోధించారు.వజ్ర సంకల్పం ఉండి పట్టుదలతో చేసే ప్రతి ప్రయత్నం విజయాన్ని చేకూరుస్తుందంటూ పిలుపునిచ్చారు.యువతరాన్ని చైతన్య పథం వైపుకు అడుగులు వేయించాడన్నారు.వివేకానందుని బోధనలు,సందేశాలు ఆయనిచ్చిన స్ఫూర్తితో యువతరం దేశ ఆర్థిక,రాజకీయ,సామాజిక ముఖ చిత్రాన్ని మార్చు చేస్తూ అభ్యుదయ ముఖ చిత్రాన్ని మార్పు చేస్తూ అభ్యుదయ పథంలో పయనిస్తారు. అని ఆశిద్దాము.అలాగే అలిశెట్టి ప్రభాకర్ జయంతి,వర్ధంతి వేడుకలలో పూలమాల వేశారు.ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి అలిశెట్టి ఈశ్వరయ్య,యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు కొక్కు గంగాధర్,బిసి సంక్షేమ సంఘం జగిత్యాల నియోజకవర్గం అధ్యక్షులు తిరుపురం రాంచందర్,యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అనుమల్ల సంజయ్‌స్మార్ట్,బిసి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు జాజాల రమేష్,బిసి నాయకులు తిరుపురం శ్రావణ్‌కుమార్,బిసి నాయకులు తదితరులు పాల్గొన్నారు.


## ఘనంగా గోదా రంగ నాయకుల కళ్యాణం



*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :* స్థానిక చింతకుంట చెరువు సమీపంలోని శ్రీసూర్య నారాయణ, ధనలక్ష్మి సహితశ్రీ ధన్వం తరి దేవాలయంలో, కూడా రూ ఉత్సవం అంగరంగ వైభవంగా, ఘనంగాజరిగింది.100 మంది మాతలు ప్రతి ఒక్కరు 108 గంగాలల్లో పరమాన్నం నైవేద్యంగా సమర్పించారు. ఇంత ఘనంగా సంక్రాంతి కుడారై నోము జరగడం వల్ల ఆలయ నిర్వాహకులు సంతోషం వెలిబుచ్చారు.ఈనాటి కార్యక్రమంలో మన ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఇంటర్ నేషనల్ వైశ్య ఫెడరేషన్ మహిళా విభాగం అధ్యక్షురాలు కార్యవర్గ కార్యక్రమం నిర్వహించారు.అనంతరం ఎమ్మెల్యే ఐవిఎఫ్ కాల మానిని ఆవిష్కరించారు.ఈనాటి కార్యక్రమంలో ఐవిఎఫ్ మహిళా అధ్యక్షులు పాలెపు అరుణ,నార్ల రజని,క్యాస లక్ష్మి పాత రాధ,డా.రాజన్న,పాలెపు శంకర్,గట్టు రాజేందర్,డా.ధనుంజయ్,పూజారి చిలక మొక్కు నాగరాజు,సామాజిక కార్యకర్త తవుటు రాంచంద్రం, తదితరులు పాల్గొన్నారు.


## బుగ్గారం ఎస్సై సందీప్ సేవలు అభినందనీయం

### ముళ్ల కంపలు తొలగించి ప్రమాదాల నివారణ



*బుగ్గారం,ప్రభాతవార్త :* జగిత్యాల జిల్లా బుగ్గారం ఎస్సై సందీప్ సేవలు అభినందనీయం అని పలువురు కొనియాడారు. బుగ్గారంలోని ఎల్లమ్మ గుడి సమీపంలో ప్రధాన రోడ్డుపై గురువారం ప్రమాదకరంగా ఓ రైతు తుమ్మ చెట్టును కొట్టి ముల్ల కంపలను రోడ్డుపై పడేశారు.వాటి వల్ల వాహనదారులకు,ప్రజలకు ప్రమాదం పొంచి ఉందని గ్రహించారు.వెంటనే గురువారం రాత్రి బుగ్గారం ఎస్సై సందీప్ అప్రమత్తం అయ్యారు.ఎస్సై సందీప్‌తో పాటు,గ్రామ అభివృద్ధి కమిటీ యొక్క కోర్ కమిటీ చైర్మన్ చుక్క గంగారెడ్డి,కోశాధికారి సిగిరి అంజన్న,పరుమాల కొమురయ్య,కెలేటి రాకేష్‌లు స్వయంగా ముల్ల కంపలనుఅన్నిటినీ తొలగించి ప్రమాదాలను నివారించారు.విషయం తెలుసుకున్న బుగ్గారం మండల వాసులు,ప్రముఖులు ఎస్సై సందీప్ సేవలు అభినందనీయమని కొనియాడారు.

## గుల్ల పోటోలు సంక్రాంతి ముగ్గుల పోటీలు



*జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :* గుల్లపేట గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భ ంగా ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది.ఈ ముగ్గుల పోటీలలో పాల్గొని వేసిన ముగ్గులను ఎమ్.అనిత అండ్ సకేతలు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించి ఎంపిక చేయడం జరిగింది.మొదటి బహుమతి గంగాధర సోనియా,2వ మోసిన,3వ గాదం నందిని వచ్చిన ప్రైజలను సామాజిక సేవకులు,సీనియర్ అడ్వకేట్ నాగిరెడ్డి మధుసూధన్‌రెడ్డి, పంపిణీ చేయడం జరిగింది. సర్పంచ్ జక్కుల తిరుపతి,మాజీ సర్పంచ్ రాంరెడ్డి, దమ్మ గంగారెడ్డి,శ్రీనివాస్,ప్రేమలతటీచర్,కరోబార్ అబ్దుల్లా పాల్గొన్నారు.

## రాములోరి అక్షింతలు గడపగడపకు పంపిణీ

*వెల్గటూర్,ప్రభాతవార్త :* జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కప్పారావుపేట గ్రామంలో శుక్రవారం అయోధ్య రామయ్య అక్షింతలను గడపగడపకు పంపిణీ చేశారు.ముందుగా అయోధ్య నుండి వచ్చిన అక్షింతలను గ్రామంలోని శ్రీ రాజరాజేశ్వర ఆలయంలో పూజలు నిర్వహించి,సభ్యులు ఊరేగింపుగా వెళ్లి ఇంటింటికి అక్షింతలను పంపిణీ చేశారు.ఈనెల 22న అయోధ్యలో రాముడి విగ్రహ ప్రతిష్ట సందర్భంగా అక్షింతలను దేవుడి వద్ద నుంచి కుటుంబ సభ్యులపై చల్లాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు ఉపేందర్‌శర్మ,శ్రీవర్ధన్,ఎంపిటిసి రాజేశ్వరి, సత్యం, ఓదేలు, కార్తీకేయ,అశ్విని అరోరా, సంపత్, భరత్, తిరుపతి, కిరణ్, నవీన్, అంజి, రాము ,సిసింద్రి,భగత్,మల్లయ్య,వంశీ రామయ్య, రాజ్‌కుమార్, సాయికృష్ణ,భక్తులు తదితరులు పాల్గొన్నారు.





# మెట్‌పల్లి వార్త

# రాజకీయ కక్షలతో ఖాదీ బోర్డుపై బురద జల్లుతున్నారు

-ఆరోపణలు చేసిన వారి హాయంలోనే ఖాదీ రూములు నిర్మాణం
-ఖాదీ ఇచ్చిన స్థలం లీజు రూ.33లక్షల బకాయిలున్న మున్సిపాలిటి
-ఖాదీ బోర్డు మెంబర్ ఆఫ్ సెక్రటరి సాంబయ్య

మెట్‌పల్లి - ప్రభాతవార్త :
మెట్‌పల్లి ఖాదీ బోర్డు పై రాజకీయ కక్షలతో అసత్య ఆరోపణలు చేస్తూ బురద చల్లుతున్నారాని, ఆరోపణలు చేసిన వారి హాయంలో ఖాదీ రూమ్‌ల పర్మిషన్, రూమ్‌ల నిర్మాణం జరిగిందని ఖాదీ బోర్డు మెంబర్ ఆఫ్ సెక్రటరి ఈ. సాంబయ్య తెలిపారు. మెట్‌పల్లి పట్టణంలోని ఖాదీ కార్యాలయంలో శుక్రవారం సెక్రటరి ఈ.సాంబయ్య అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మెంబర్ ఆఫ్ సెక్రటరిసాంబయ్య మాట్లాడుతూ ఇటీవల మున్సిపల్ కార్మికుల సమ్మెలో భాగంగా కొన్ని ఆరోపణలు ఖాదీపై రావడం జరిగిందని..అవన్నీ నిరాధారమైన ఆరోపణలు అని ఖండించారు. ఖాదీ బోర్డులు తెలంగాణాలో రెండే ఉన్నాయని...మెట్‌పల్లిలో జరుగుతున్న నూతన షాపింగ్ షాప్‌లలో మున్సిపల్ పర్మిషన్‌పై వచ్చిన వాటిపై వివరణ ఇస్తున్నామని...నిర్మాణానికి గతంలో మున్సిపల్ మంత్రి ఉన్న కెటిఆర్‌కి ఖాదీపై పర్మిషన్ పర్సెంటెజ్ తగ్గించాలని ఆర్జీ పెట్టుకున్నట్లు దానిపై కెటిఆర్ స్పందించి తగ్గిస్తానని హామీ ఇవ్వడం జరిగిందని..తద్వారా ఖాదీ బోర్డు చైర్మెన్‌గా ఉన్న అప్పటి ఎమ్మెల్యే ప్రస్తుత మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావుని కూరగాయల మార్కెట్ నిర్మాణం కోసం మున్సిపల్ తీర్మానం ప్రకారం లీజుకు ఖాదీ స్థలం ఇవ్వాలని కోరగా అందుకు ఖాదీ బోర్డు చైర్మెన్ సమ్మతించి స్థలం లీజుకు ఇచ్చినట్లు తెలిపారు. ఇట్టి స్థల లీజు విషయంలో ఇటీవల ఆరోపణలు చేసిన వారు కూడా ఉన్నారాని ఖాదీ బోర్డు అనేది అందరిదని ఒక చైర్మెన్‌కు, ఒక డైరెక్టర్‌కు ఏమి రాదని సేవా కార్యక్రమం భాగంగా ఉందని...దాదాపు 150 షాపులకు పర్మిషన్ తీసుకోవడం జరిగిందని మరో 150 దుకాణ సముదాయాలకు పర్మిషన్ తీసుకోవాల్సి ఉందని దీనిపై కమీషనర్‌తో మాట్లాడుతామని, అలాగే మున్సిపల్‌కు బకాయి రూ.51లక్షలు ఉండగా రూ.13లక్షలు గురువారం మున్సిపల్ కార్యాలయంలో చెల్లించినట్లు తెలిపారు. ప్రస్తుతం మున్సిపల్‌కు ఇచ్చిన లీజు స్థలానికి



మున్సిపాలిటి రూ.33లక్షల బకాయి ఉన్నారాని వాటిని మేము మరో 150షాపులకు పర్మిషన్ తీసుకునే దానిలో భాగంగా సర్ధి చేస్తామని చెప్పడం జరిగిందన్నారు. అలాగే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వానికి కూడా ఖాదీ తరుపున ఆర్జీ చేస్తామని మెట్‌పల్లి ఖాదీకి మున్సిపల్ పర్మిషన్ తగ్గించాలని మున్సిపల్ మంత్రికి వినతి పత్రం అందజేస్తామని తెలిపారు. ఖాదీలో ఏమి అక్రమాలు జరగలేదని ఇది గాంధీ సిద్ధాంతంతో కూడిందని ఇప్పుడు ఖాదీ వస్త్రాల అమ్మకం తగ్గిందని తెలిపారు. దీనిపై ఎవరు అపోహాలు చెందనవసరం లేదని సేవ మార్గంలో ఉన్న ఖాదీ రాజకీయ దురుద్దేశంతో ఆరోపణలు చేయవద్దని తెలిపారు. ఈ సమావేశంలో ఖాదీబోర్డు మెంబర్ కె.నారాయణ, జనరల్ మేనేజర్ మాధవ్, వెంకటేశ్వరరాజు, లక్ష్మణ్, వెంకటరాణి, బాలరాజు, గోపి, పరమేశ్వర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

## మానకొండూర్‌లో ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు



మానకొండూర్, ప్రభాతవార్త :
మండల కేంద్రంలోని నియోజకవర్గ బీజేపీ పార్టీ కార్యాలయంలో బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు రాపాక ప్రవీణ్ ఆధ్వర్యంలో శుక్రవారం స్వామి వివేకానంద 161వ జయంతి సందర్భంగా వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు గుర్రాల వెంకట్‌రెడ్డి, కేంద్ర సెన్సార్‌బోర్డు సభ్యుడు రంగు భాస్కరాచారి హాజరై మాట్లాడుతూ లెండి మేల్కొండి గమ్యం చేరేంతవరకు నిశ్ప్రమించకండి అంటూ ఆయన వ్యాఖ్యలు ఎంతోమంది యువకుల్లో చైతన్యం పెంపొందించిందన్నారు. భారత దేశ ఖ్యాతిని ప్రపంచ దేశాల్లో చాటిచెప్పిన గొప్పవ్యక్తి స్వామి వివేకానంద అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు అంబటి తిరుపతిరాజు, మండల ప్రధాన కార్యదర్శి సోన్నాకుల శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షుడు కత్తి భాకర్‌గౌడ్, కంది రాజిరెడ్డి, కార్యదర్శి చొప్పరి అశోక్, కోశాధికారి మీసా రమణయ్య, ఈస్టోజోన్ కిసాన్ మోర్చా అధ్యక్షుడు మాచర్ల కోటేశ్వర్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు మార్కొండ రమేష్‌పటేల్, ఉపాధ్యక్షుడు పోచంపల్లి శ్రీనివాస్, బీజేవైఎం మండల ఉపాధ్యక్షుడు కాల్వ సాయికుమార్, నాయకులు చిట్యాల లక్ష్మయ్య, కమటం సతీష్, మార్క ప్రవీణ్, వెల్మారెడ్డి రాజేందర్‌రెడ్డి, పోన్నాల మహేష్, తిక్క దేవేందర్ నూనె గట్టయ్య, పిట్టల నరేష్, చిట్యాల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## నిర్భయ సేవింగ్ చెక్కు అందజేత



మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :
పట్టణంలోని గాయత్రి బ్యాంక్ ఖాతాదారుడైన కర్రె రమేష్(చింతలపేట) కొన్ని నెలల క్రితం జగిత్యాలలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా గాయత్రి బ్యాంక్ నిర్భయ సేవింగ్ ఒక లక్ష రూ.ల ఇన్సూరెన్స్ చెక్కును నామిని అయిన మృతుడి తల్లి అయిన కర్రె జగ్గమ్మకు శుక్రవారం బ్యాంక్ మేనేజర్ కేశ శశికుమార్ సమక్షంలో జగిత్యాల ఎజిఎం బింగి తిరుపతి ఆధ్వర్యంలో శనివారం అందజేశారు. ఈమేరకు బ్యాంక్ ఎజిఎం మాట్లాడుతూ గాయత్రి బ్యాంక్ ప్రతి ఖాతాదారుడికి బ్యాంక్ నిర్భయ సేవింగ్ ఒక లక్ష రూ.ల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తుందని ఇట్టి ఇన్సూరెన్స్ సౌకర్యం వలన ప్రతి ఖాతాదారుడికి ప్రమాదవశాత్తు జరిగే ప్రమాదాలకు ఇది వర్తిస్తుందని తెలిపారు. గాయత్రి బ్యాంక్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ అసిస్టెంట్‌మేనేజర్ శశిధర్, తదితదరులు పాల్గొన్నారు.

## 6,7వ వార్డులలో కేంద్ర ప్రభుత్వ వికాసిత్ భారత్ సంకల్ప యాత్ర

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :
పట్టణంలోని 6,7వ వార్డులలో బీడీ కాలనీ, వాటర్ ప్లాంట్ దగ్గర, రెడ్డి కాలనీల దగ్గర బిజెపి నాయకుల సమక్షంలో కేంద్ర ప్రభుత్వ వికాసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమంను శుక్రవారం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వ పథకాలు, అయుష్మాన్ భారత్, పిఎం విశ్వకర్మ యోజన, ముద్ర లోన్, కిసాన్ క్రెడిట్ కార్డు, ఉజ్వల గ్యాస్ సిలిండర్, కిసాన్ నిధి కింద రైతులకు సంవత్సరానికి రూ.6వేల చొప్పున కేం ద్ర ప్రభుత్వం అందించనున్నట్లు తెలిపారు. అసెంబ్లీ కన్వీనర్ సుకేందర్, పట్టణాధ్యక్షుడు బొడ్ల రమేష్, నాయకులు మొగిలిపాక రాజయ్య, శ్రీనివాస్, పాపర్తి ఆనంత్, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి జిల్లా ఇంచార్జి మంత్రిని కలిసిన కోరుట్ల ఎమ్మెల్యే

మెట్‌పల్లి - ప్రభాతవార్త :
హైదరాబాద్‌లోని తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో ఇరిగేషన్ శాఖ మంత్రి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్ శుక్రవారం మార్యదపూర్వకంగా కలిశారు. అలాగే కోరుట్ల డిగ్రీ కళాశాలలో బిఎస్సి ఫిజికల్ సైన్స్ కోర్సు ఏర్పాటు చేయాలని, ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ధ్వంసమైన చెరువులు, రోడ్ల కార్యక్రమ పెండింగ్ నిధులు కూడా మంజూరు చేయాలని కోరగా...సానుకూలంగా స్పందించిన మంత్రి కోరుట్ల నియోజకాభివృద్ధి సహకరిస్తానని తెలిపినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

## ప్రమాద భీమా చెక్కు అందజేత



మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :
పట్టణంలోని శ్రీరామ్ ఫైనాన్స్‌లో వద్ద చంద్రశేఖర్ బంగారం తాకట్టు పెట్టి ఋణం పొంది ఋణానికి శ్రీరామ్ ఫైనాన్స్‌లో భీమా చేసినందున చంద్రశేఖర్ ఇటీవల ఆకాల మరణం పొందగా మృతుడి భార్య శిరీషకు ఫైనాన్స్ యాజమాన్యం రూ.80వేల భీమా చెక్కును అందజేశారు. ఈ మేరకు ఫైనాన్స్ మేనేజర్ సుభాష్ మాట్లాడుతూ చంద్రశేఖర్ మా ఫైనాన్స్ నందు కష్టమర్ అయినందున అతడికి రావాల్సిన రూ.80వేలను కుటుంబ సభ్యులకు అందజేసినట్లు తెలిపారు. ఇట్టి నగదు అవసరాలనిమిత్తం ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్య ఉరకమంలో ఫైనాన్స్ సిబ్బంది ధనుంజయ్, ఉదయ్, మాధురి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు

మెట్‌పల్లి - ప్రభాతవార్త :
స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని పట్టణంలోని ట్రస్మా ఆధ్వర్యంలో కొత్తబస్టాండ్ ఔట్‌గేట్ వద్ద వివేకానంద చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన వివేకానంద విగ్రహాన్ని కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్ శుక్రవారం ఆవిష్కరించారు. ఈ మేరకు ఎమ్మెల్యే మాట్లాడుతూ వివేకానంద స్వామి బోధనలు ప్రపంచ వ్యాప్తంగా వ్యాపించిందని తెలిపారు. ట్రస్మా డిస్టిక్ అధ్యక్షుడు రవికుమార్, పట్టణాధ్యక్షుడు దొంతుల రాజ్‌కుమార్, ఎంపిపి మారు సాయిరెడ్డి, సుఖేందర్‌గౌడ్, సెక్రటరి చంద్రశేఖర్, కోశాధికారి గంగారెడ్డి, రామారావు, బృహ్ మహర్షి, చెర్లపల్లి రాజేశ్వర్‌గౌడ్, ప్రసాద్‌గౌడ్, కృష్ణప్రసాద్, ప్రదీప్‌గౌడ్, వేణుగోపాల్, రాజ్‌కుమార్, జగదీశ్వర్‌గౌడ్, ఏలేటి ముత్యంరెడ్డి, రంజిత్, నాగయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నంలో...
ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో శుక్రవారం పాత బస్టాండ్ వద్ద వివేకానంద జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విహెచ్‌పి సభ్యులు పసునూరి మారుతి, అల్లాడి రాజు, మట్టెల రాము, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

మల్లాపూర్‌లో....
మండలంలోని సాతారాం గ్రామంలో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా యువజన సంఘాల సమితి జిల్లా అధ్యక్షుడు బొడ్డు రాజేష్ ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన వివేకానంద చిత్రపటానికి శుక్రవారం పూలమాలలు వేసి ఆయన జీవిత గురించి వివరించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి గున్నాల శ్రీనివాస్, మాజీ ఎంపిటిసిలు కొప్పర హనుమంతు, గడ్డం లింగారెడ్డి, గుర్రపు శ్రీనివాస్, యువజన సంఘాల నాయకులు బడే బాలు, గోపి, రాజేష్, దాసరి రాజేంధర్, తదితరులు పాల్గొన్నారు.

## జ్ఞానోదయలో ముందస్తు సంక్రాంతి పండగ వేడుకలు



మెట్‌పల్లి - ప్రభాతవార్త :
పట్టణంలోని జ్ఞానోదయ డిగ్రీ కళాశాల అండ్ పిజీ కళాశాల ఆధ్వర్యంలో సంక్రాంతి పండగ సందర్భంగా ముందస్తు ముగ్గుల పోటీలను శుక్రవారం నిర్వహించారు. కాగా మొదలు కళాశాల ఆవరణలో సంక్రాంతి పండగ పిండి వంటకాలతో ముందుంచి పాలు పొంగించే కార్యక్రమం నిర్వహించారు. అనంతరం రంగవల్లి పోటీలను చేపట్టగా విద్యార్థినిలు పోటీలో పాల్గొన్నారు. ఇట్టి పోటీల్లో పాల్గొని ప్రతిభ కనబరిచిన విద్యార్థినిలకు ఉత్సాహ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ఇల్లెందుల శ్రీనివాస్, ప్రిన్సిపాల్ కెవి.సంతోష్, వైస్ ప్రిన్సిపాల్ రాజు, అధ్యాపక బృందం, తదితరులు పాల్గొన్నారు.

## దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని డిఎస్పికి ఫిర్యాదు

మెట్‌పల్లి - ప్రభాతవార్త :
మెట్‌పల్లి మండలం కొండ్రికర్ల గ్రామానికి చెందిన బిజెపి నాయకులు ఆకుల శ్రీనివాస్‌పై దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ బిజెపి నాయకులు శుక్రవారం డిఎస్పి రవీంధర్‌రెడ్డికి ఫిర్యాదు చేశారు. మెట్‌పల్లి ఎంపిపి, ఎమ్మెల్యే ప్రోద్భలంతో బిఆర్ఎస్ కార్యకర్తలైన రాజారెడ్డి, రమేష్‌లు దాడికి పాల్పడ్డారాని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుఖేందర్‌గౌడ్, కొమ్ముల రాజ్‌పాల్‌రెడ్డి, బోగ గంగాధర్, మారు జనార్దన్, జంగిటి శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

## నూతన ట్రాన్స్‌ఫార్మర్లను ప్రారంభించిన సెస్ డైరెక్టర్




ముస్తాబాద్, ప్రభాతవార్త.
ముస్తాబాద్ మండలం నామాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన రెండు నూతన ట్రాన్స్‌ఫార్మర్లను మండల సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి జడ్పిటిసి గుండం నర్సయ్యతో కలిసి శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు సుధాకర్ రావు, రవి, అనిల్, కొత్తపల్లి నారాయణ, వకీలుద్దీన్, సురేష్, బాలచందర్, దేవయ్య, రఘుపతి, గ్రామస్తులు, రైతులు తదితరులున్నారు.

## ఈశ్వర కృప వృద్ధాశ్రమంకు నిత్యవసర సరుకుల వితరణ



యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.
స్వామి వివేక నందా 161వ జయంతి సందర్భంగా శ్రీ వివేక నందా సింగరేణి ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వీర్లపల్లి గ్రామంలోని ఈశ్వర కృప వృద్ధాశ్రమంకు నిత్యవస సరుకులను శుక్రవారం అందజేశారు. ముఖ్య అతిథిగా ఆర్జీ 3 ఏరియా పర్సనల్ మెనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి హాజరు కాగా, ఆయన చేతుల మీదుగా ఆశ్రమ నిర్వహకులకు ఈ నిత్యవసరులను అందించారు. కార్యక్రమంలో ఈశ్వర కృప వృద్ధాశ్రమ అధ్యక్షులు పిటి.స్వామి, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, మాధవ రెడ్డి, అసోసియేషన్ అధ్యక్షులు తక్కళ్ల రాములు, ఉపాధ్యక్షులు పోతరాజు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పులిపాక రాజన్న, కార్యవర్గ సభ్యులు సుధాకర్, బైరం సదానందం, గోపాల్, పొన్నం నర్సయ్య, మోరే శ్రీనివాస్ తదితరులున్నారు.

## యువకుల రక్తదానం



రామడుగు ప్రభాతవార్త:
స్వామి వివేకానంద జయంతి వేడుకల్లో భాగంగా రామడుగు గ్రామంలోని శ్రీ వివేకానంద వాకర్స్ అసోసియేషన్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటి సభ్యులు యువకులు రక్తదానం చేశారు. స్వామి వివేకానంద ఆశయాలను ఆదర్శంగా తీసుకుని ఆపదలో ఉన్నవారికి ఉపయోగపడే విధంగా తామందరం రక్తదానం చేశామన్నారు. ఈ కార్యక్రమంలో కడారి వీరయ్య, రామకృష్ణ, అనుపురం పర్శరాములు, కలిగేటి ఎల్లయ్య, ఆర్ఎంపి వైద్యుడు బాబ్జి, బొడ్ల సంతోష్, గాలిపెల్లి రాజు, గుర్రం శ్రీకాంత్,పూరెల్ల మనోజ్, నవీన్, సాయికిరణ్, పాల్గొన్నారు.

## విజేతలకు బహుమతుల ప్రధానం

**చొప్పదండి ప్రభాతవార్త:** మండల పరిధిలోని రాగంపేట ప్రాథమిక పాఠశాలలో విద్యార్థినులకు సంక్రాంతి సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు సంప్రదాయ బద్దంగా వేసిన ముగ్గులు పలువురిని ఆకట్టుకున్నాయి. ముగ్గుల పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులను స్థానిక పెద్ద బొడ్ల రాములు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు అంగన్‌వాడి టీచర్ బొల్లం సరోజన, శారద, అభినయ నజ్మ, లక్ష్మి, కనుకమ్మ, దేవమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## యువత వివేక నందుని అడుగుజాడల్లో నడవాలి: ఎమ్మెల్యే




సుల్తానాబాద్, ప్రభాతవార్త.
యువత స్వామి వివేక నందుని అడుగుజాడల్లో నడిచి ఆయన ఆశయాలను కొనసాగించాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు అన్నారు. వివేక నందుని 162వ జయంతిని పురస్కరించుకొని మీ నేస్తం స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు సామల రాజేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే విజయ రమణా రావు పాల్గొని, స్వామి వివేకనందుని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యువతకు మార్గదర్శకుడు, భారత దేశ సంస్కృతి సంప్రదాయాలను ప్రపంచ దేశాలకు చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి వివేక నందుడని, నేటి యువత ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. యువతకు స్ఫూర్తి దాయకుడు వివేకనందుని బోధనలు యువత ఆచరిస్తూ సన్మార్గంలో నడుచుకోవాలని అన్నారు. వివేక నందుని బోధనలకు సంబంధించిన పుస్తకాలు విద్యార్థినీలకు అందజేశారు. అనంతరం సామల రాజేంద్ర ప్రసాద్‌తోపాటు శివాలయం అర్చకులు వడ్లకొండ మహేష్, వడ్లకొండ రమేష్‌లు ఎమ్మెల్యే విజయ రమణారావును శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు సామల హరికృష్ణ, మున్సిపల్ వైస్‌చైర్ పర్సన్ బిరుదు సమత కృష్ణ, మాజీ సర్పంచ్ అంతటి అన్నయ్య గౌడ్, సింగల్ విండో చైర్మన శ్రీగిరి శ్రీనివాస్, శ్రీవాణి విద్యా సంస్థల చైర్మన్ రేకులపల్లి శశాంక్, కాంగ్రెస్ నాయకులు ధన్నాయక్, దామోదర్ రావు, దున్నపోతుల రాజయ్య, చింతల రాజు, చిలుక సతీష్, వేగోళం అబ్బయ్య గౌడ్, కల్లెపల్లి జానీ, పెండోట వెంకటేశ్వర్లు, దూడం లింగమూర్తి, జూపాక కుమారాస్వామి, దూడం ఆంజనేయులు, శ్రీవాణి, కళాశాల ప్రిన్సిపాల్ బండారి కమలాకర్, బండారి ఆంజనేయులు, శ్రీవాణి కళాశాల విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## క్రీడలతో విద్యార్థులకు మానసికోల్లాసం

వేములవాడ, ప్రభాతవార్త.



క్రీడలతో విద్యార్థులకు మానసికోల్లాసం కలుగుతుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం స్వామి వివేక నందా జయంతి సందర్భంగా వేములవాడ పట్టణలోని శాత్రాజపల్లిలో రాజన్న సిరిసిల్ల జిల్లా స్థాయి ఆహ్వానిత వాలీబాల్ పోటీలను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ జ్యోతి ప్రజల్వన చేసి ప్రారంభించారు. అలిశెట్టి ప్రభాకర్ స్వామి వివేక నంద చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అలిశెట్టి ప్రభాకర్ స్వామి వివేక నంద జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని శుభాకాంక్షలు తెలిపారు. క్రీడల వల్ల మానసిక ఉల్లాసంతోపాటు శారీరక ధృఢత్వం ఏర్పడుతుందని అన్నారు. చదువుతోపాటు క్రీడలు విద్యార్థులకు అవసరమని అన్నారు. ప్రతిభావంతులైన క్రీడాకారులను ప్రోత్సహించాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని అన్నారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను చదువులకే పరిమితం చేయకుండా క్రీడల్లోనూ ప్రోత్సహించాలని అన్నారు. అందరి సహకారంతో రానున్న రోజుల్లో రాష్ట్ర స్థాయిలో వాలీబాల్, క్రికెట్, కబడ్డీ, ఖోఖో పోటీలను నిర్వహించుకుందామని అన్నారు. చదువుతోపాటు క్రీడల్లో రాణించే వారికి బంగారు భవిష్యత్ ఉంటుందని అన్నారు. యువత క్రీడల్లో రాణించి, మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సంఘ స్వామి యాదవ్, తూము మధు, కనికరపు రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

---



# రాజన్న సిరిసిల్ల వార్త



## ఘనంగా ముందస్తు సంక్రాంతి సంబురాలు



రుద్రంగి ప్రభాతవార్త :
రుద్రంగి మండల కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో ముందస్తు సంక్రాంతి సంబురాలు ఉపాధ్యాయులు, విద్యార్థులు గురువారం ఘనంగా నిర్వహించారు. సంక్రాంతి సందర్భంగా విద్యార్థినిలకు ముగ్గులు పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ హరినాథ్‌రాజు మాట్లాడుతూ విద్యార్థులకు సంస్కృతి, సాంప్రదాయాన్ని తెలియజేసేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా స్వామి వివేకనంద చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు ఆర్పించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ఎలిగేటి నరేష్, డైరెక్టర్లు తీపిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎర్రం గంగనర్సయ్య, పడాల సురేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వామి వివేక నంద జయంతి వేడుకలు

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం స్వామి వివేక నంద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్వామి వివేక నంద చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రమోద్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ సంకల్పం, ధృఢత్వం, ప్రజ్ఞ, జ్ఞానం, ఆత్మ పరిశీలన, పరిపూర్ణత్వం కలిగిన యువత ఈ దేశానికి అత్యవసరమని అన్నారు. ఈ దేవానికి యువతే మూల స్తంభాలని వివేకనందుని సందేశాలను వివరించారు. కళాశాల అధ్యాపకులు వివేక నందుని సందేశాలను వివరించారు. కళాశాల అధ్యాపకులు వివేక నందుని జయంతిని పురస్కరించుకొని విద్యార్థులకు వ్యాస రచన, ఉపన్యాస పోటీలు నిర్వహించి, బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ అంజయ్య, రవీందర్, మహేందర్, మహేందర్ రెడ్డి, భరత్, అశోక్, సంతోష్, శ్రీనివాస్, దేవయ్య, శేఖర్, స్వప్న, లత, మంగా, జ్యోతి, మమత, దీపిక, రాము, గోపి పాల్గొన్నారు.

## దేశానికి స్ఫూర్తి ప్రధాత వివేకానందుడు

**చొప్పదండి ప్రభాతవార్త:** దేశానికి స్వామి వివేకానంద స్ఫూర్తి ప్రధాతగా నిలుస్తారని పురపాలక సంఘం చైర్‌పర్సన్‌గుర్రం నీరజ భూంరెడ్డి మాజీ శాసన సభ్యులు సుంకె రవిశంకర్ చొప్పదండి అన్నారు. ఈ మేరకు వివేకానంద యూత్ క్లబ్ ఆద్వర్యంలో నిర్వహించిన స్వామి వివేకానంద జయంతి ఉత్సవంలో వారు పాల్గొని మాట్లాడారు. నేటి యువత వివేకానందుని ఆలోచనలను అమలు చేస్తే మంచి భవిష్యత్తు చేకూరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్‌పర్సన్ ఇప్పనపల్లి విజయలక్ష్మి, కౌన్సిలర్ మాదూరి శ్రీనివాస్, నలుమాచు జ్యోతి రామకృష్ణ, మార్కెట్ కమిటి చైర్మెన్ గడ్డం చుక్కారెడ్డి, సాయిబాబా ఆలయ కమిటి చైర్మెన్‌గుర్రం హన్మంతరెడ్డి, వివేకానంద క్లబ్ అద్యక్షులు దండె శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి అలుస లక్ష్మణ్, కోశాధికారి మంచాల మోహన్, మాజీ అద్యక్షులు తాటిపెల్లి అంజయ్య, నాయకులు గుండ్ల శంకర్, దూస రాము, పబ్బతి రవి, సిరిపురం తిరుపతి, బొద్దుల వెంకటేశం, మావురపు నాగయ్య, గోవులకొండ ప్రదీప్, బత్తుల భూమయ్య, లోక రాజేశ్వర్ రెడ్డి, దండె లింగన్న, తదితరులు పాల్గొన్నారు.

# అసలే ఇది పంతగుల పండుగ.. తల్లిదండ్రులు జర పిల్లలపై ఓ కన్నేసి ఉంచండి

**జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** సంక్రాంతి పండుగ సంబరాలు అంటేనే వారం రోజులపాటు ఇంటిల్లిపాది అత్యంత సంబరాలతో జరుపుకుంటారు. మరి పిల్లలకైతే ఈ పండుగ రోజుల్లో గాలిలోకి పంతగులను ఎగురవేస్తూ, సందండిగా గడుపుతుంటారు. పిల్లలు ఎగురవేసే పంతగులపై తల్లిదండ్రులు జర ఓ కన్నేసి ఉంచాలని హుజూరాబాద్ డివిజన్‌లో పోలీసులు తల్లిదండ్రులకు సూచిస్తున్నారు. పంతగులు ఎగురవేసేందుకు ఉపయోగించే చైనిస్ మాంజాకు దూరంగా ఉండాలని పోలీస్ అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ చైనా మాంజా దారం వల్ల పక్షులతో పాటు పిల్లలకు దారిన వెళ్లే వారికి అప్పుడప్పుడు హాని కల్గుతుందని పోలీసులు హెచ్చరిస్తున్నారు. మాంజా చేతి వేళ్లకు, గొంతుకు చుట్టుకోవడంలో గొంతు, చేతులు కట్టేయ్యే ప్రమాదం పొంచి ఉందని గతంలో ఇలాంటి సంఘటనలు జరిగాయని పోలీసులు చెబుతున్నారు. పిల్లలు పతంగులు ఎగురవేసే సంబరంలో ఎత్తైన భవనాలు, ప్రదేశాల నుండి ఎగురవేసే సమయంలో అనుకొని ప్రమాదం జరిగే అవకాశం ఉందని, పిల్లలు పతంగులు ఎగురవేసే సమయంలో తల్లిదండ్రులు ఓ కన్నేసి ఉంచాలని, అవసరమనుకుంటే వారి వెంట ఉండి పతంగులను ఎగురవేయించాలని, ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసులు సూచిస్తున్నారు.



# విద్యార్థులకు జ్ఞానాన్ని బోధించిన మంకు రాజయ్య

- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



**సిరిసిల్ల బ్యూరో, జనవరి 12, ప్రభాతవార్త :** ఒక గొప్ప విద్యావేత్తగా విద్యార్థులకు ఎంతో జ్ఞానాన్ని మంకు రాజయ్య బోధించారని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం సిరిసిల్ల పట్టణంలోని రెండో బైపాస్ రోడ్డులో ఉపాధ్యాయుడు మంకు రాజయ్య స్మారకార్థం నిర్వహించిన టీపీఎల్ ప్రీమియం లీగ్ సీజన్ 3 క్రికెట్ టోర్నమెంట్‌ను ఆది శ్రీనివాస్ ప్రారంభించారు. కొద్ది విప్ క్రికెట్ ఆడారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ ఉపాధ్యాయునిగా మంకు రాజయ్య చేసిన సేవలను గుర్తు చేశారు. దురదృష్టవశాత్తు కరోనా ఆయనను కబళించి మన మధ్య నుంచి దూరం అయ్యారని ఆది శ్రీనివాస్ తెలిపారు. ఆయన సేవలను గుర్తుంచుకుని ప్రభుత్వ ఉపాధ్యాయులు క్రికెట్ పోటీలను నిర్వహించడం అభినందనీయమన్నారు. ఉపాధ్యాయులు తమ రోజు వారి విధులతో అలిసిపోయి ఆట విడుపుగా క్రికెట్ టోర్నమెంట్ పెట్టుకోవడం సంతోషంగా ఉందన్నారు. క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులకు, ప్రజలకు ముందస్తు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులకు అండగా ఉంటుందని తమ దృష్టికి తెచ్చిన సమస్యలను తప్పకుండ పరిష్కరిస్తామని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులను ఉన్నత శిఖరాలను అదిరోహించడానికి తీర్చిదిద్దేందుకు తమ వంతుగా కష్టపడుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# దేశానికి గ్రామాలే పట్టుకొమ్మలు

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

- వెంకటంపల్లిలో నూతన గ్రామ పంచాయతీ భవనం, అంబేద్కర్ భవన్ ప్రారంభం

**వేములవాడ, ప్రభాతవార్త:** దేశానికి గ్రామాలే పట్టుకొమ్మలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం వెంకటంపల్లి గ్రామంలోనూతన గ్రామ పంచాయతీ భవనం, అంబేద్కర్ భవన్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాలు పటిష్టంగా ఉన్నప్పుడే రాష్ట్రాలు, దేశాలు అభివృద్ధి పథంలో దూసుకెళ్తాయని అన్నారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో సంక్షేమ పథకాల అమలుకు, ప్రభుత్వానికి, ప్రజలకు మధ్యలో వారధిగా ఉంటాయని అన్నారు. ఎన్నికల్లో తన గెలుపునకు సహకరించిన గ్రామ ప్రజానీకానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఎన్నికల్లో చెప్పినట్టుగానే ప్రభుత్వం ఏర్పడిన రెండు రోజుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతోపాటు ఆరోగ్య శ్రీ పరిమితి 10లక్షలకు పెంచడం జరిగిందని గుర్తు చేశారు. మిగతా గ్యారెంటీలను వంద రోజుల్లో తప్పకుండా అమలు చేస్తామని అన్నారు. ఎన్నికల ప్రచారంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని తూచా తప్పకుండా అమలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఎంపిపి బండ మల్లేశం, సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# పేదల కష్టాలను దూరం చేస్తున్న మోడీ సర్కార్



కేంద్ర పథకాలను వివరిస్తూ, సామాన్యులకు అవగాహన
వికసిత్ భారత్ సంకల్పలో పాల్గొన్న ఎంపి బండి సంజయ్


**చిగురుమామిడి, ప్రభాతవార్త:** చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామంలో శుక్రవారం రోజున జరిగిన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమంలో బీజేపీ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజల్లో ఏ మేరకు అవగాహన ఉంది, ఎంత మంది పథకాల ద్వారా లబ్ది పొందుతున్నారనే అంశాలపై ఆరా తీశారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు సామాన్యులకు చేరుతున్నాయా లేదా అని గ్రామస్థులను ప్రశ్నించారు. అర్హులైన అందరికీ కేంద్ర ప్రభుత్వ పథకాలు అందేలా చేసే కార్యక్రమమే వికసిత్ భారత్ సంకల్ప యాత్ర అని అన్నారు. పేద కుటుంబం నుండి వచ్చిన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పేదలు పడే కష్టాలు తెలిసిన వ్యక్తి అని అన్నారు. మోడీ ప్రభుత్వ భీమా పథకాలు, పెన్షన్ స్కీంలు, ఉచిత వైద్య సేవలు అందిస్తున్న మోడీ సర్కార్ పథకాలు ప్రతి గ్రామంలో చేరే విధంగా ఈ వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ద్వారా ఊరూరా ప్రచారం నిర్వహిస్తున్నట్లు ఎంపి బండి సంజయ్ తెలిపారు. చిన్నప్పుడు ఇంట్లో గ్యాస్ సిలిండర్ లేని సమయంలో కట్టెల పొయ్యి ద్వారా పడిన కష్టాలను గుర్తు చేసుకున్న బండి సంజయ్ ఉజ్వలపథకం పేరుతో నేడు అన్ని కుటుంబాలకు గ్యాస్ కనెక్షన్లు అందించి మహిళల కష్టాలు తీర్చిన ఘనత మోడీ సర్కార్‌దే అని అన్నారు. రైతుల కోసం కిసాన్ పథకాలు, ఎరువులపై సబ్సిడీ, రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధర, ఇందనం, గ్యాస్‌పై అందిస్తున్న సబ్సిడీ, బ్యాంకుల ద్వారా అందే ఆర్థిక పథకాల ద్వారా లబ్ది ఎలా పొందాలో ఆయా శాఖల అధికారులు ఈ సందర్భంగా వివరించారు.

**సకాలంలో కేంద్రం నిధులిస్తున్నా పనుల్లో జాప్యం చేస్తారా ?**

15 కోట్ల రూపాయల వ్యయంతో చిగురుమామిడి మండలంలోని ఇందుర్తి నుండి సుందరగిరి, 24 కోట్ల రూపాయల వ్యయంతో ఇందుర్తి నుండి నవాబుపేట, కొండాపూర్ మీదుగా హుస్నాబాద్ వెళ్ళుటకు జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులను ఎంపి ప్రత్యక్షంగా పరిశీలించారు. రోడ్డు పనుల నాణ్యతపై కాంట్రాక్టర్‌పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, బీఆర్ఎస్ వాళ్ళు బెదిరిస్తే బిల్లులు ఇవ్వకపోయినా పనులు చేస్తారా ? పైసా తీసుకోకుండా మేము ప్రజల కోసం నిధులు తీసుకువస్తే పట్టించుకోరా అని ప్రశ్నించారు. మార్చి నెల లోపు రోడ్డు విస్తరణ పనులను పూర్తి చేయాల్సిందేనని, పనుల్లో నాణ్యత లోపిస్తే, పనుల విషయంలో జాప్యం ప్రదర్శిస్తే ఊరుకునే ప్రసక్తి లేదని అధికారులను బండి సంజయ్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ బ్యాంకుల మేనేజర్లు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, బీజేపీ పార్టీ జిల్లా, మండల నాయకులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సులో.. సీట్లకోసం.. సిగలు పట్టి కొట్టుకున్న మహిళలు

- అసలే సంక్రాంతి పండుగ.. ఆపైన మేడారం
సమక్క-సారలమ్మ జాతర.. రాయేసుని మొక్కులు



**జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానం ప్రకారంగా మహాలక్ష్మి పథకం కింద ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం కల్పించడంతో ఆనాటి నుండి బస్సులలో మహిళామణులు అధిక సంఖ్యలో ప్రయాణిస్తున్నారు. శుక్రవారం నుండి రాష్ట్ర వ్యాప్తంగా విద్యాసంస్థలకు సంక్రాంతి సెలవులు ప్రకటించడంతో ఎక్కడ చూసిన తెలంగాణ జిల్లాలలో ఆర్టీసీ బస్సులు, బస్టాండ్‌లు ప్రయాణికులతో కిక్కిరిసిపోతున్నాయి. ఆపైగా మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం ఉండడంతో మహిళ ప్రయాణికుల తాకిడి మరింత ఎక్కువగా ఉండిపోయింది. ఒక ఆర్టీసీ బస్సులో అధిక సంఖ్యలో మహిళలు ఎక్కడం, సీట్ల కోసం పలువురు మహిళల మధ్య మాటమాట పెరిగి సిగలు పట్టి చితకబాదుకున్న సంఘటన శుక్రవారం సోషల్ మీడియాలో హాల్‌చల్ చేస్తుంది. ఆర్టీసీ కండక్టర్ ఎదుట ఈ సంఘటన జరిగిన వారిని నివారించడం కానీ, బస్సును ఆపి మహిళలను సముదాయించడం కానీ ఎక్కడ జరగలేదు.. ఈ సంక్రాంతి పండుగ సెలవులు సంబరాలతో పాటు రెండు ఏండ్లకోసారి వచ్చే మేడారం సమక్క-సారలమ్మ జాతరకు తెలంగాణ జిల్లాలోని లక్షలాది మంది భక్తులు మేడారం వెళ్లడానికి ముందు రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ దేవస్థానంలోని శ్రీ రాజరాజేశ్వరి స్వామి దర్శించుకోవడం భక్తులకు ఆనావాయితీగా కొనసాగుతుంది. ఈ యేడు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఉండడంతో పండుగలకు, వేములవాడ జాతరకు, వారి స్వగ్రామాలకు, బంధువుల ఇండ్లకు వెళ్ళేందుకు ప్రయాణికులు అధిక సంఖ్యలో తరలివస్తున్నారు. తెలంగాణ వ్యాప్తంగా ఆర్టీసీ బస్టాండ్‌లో కిక్కిరిసిన ప్రజలు ఉండడంతో ఆర్టీసీ అధికారులు, ప్రభుత్వం ప్రత్యేకంగా మరిన్ని బస్సులు ఏర్పాటు చేయవల్సి ఉంది. పెరిగిన ప్రయాణికుల సంఖ్యకు అనుగుణంగా బస్సుల సంఖ్య పెంచాలని ప్రయాణికులు డిమాండ్ చేస్తున్నారు.



# ప్రజా సమస్యల పరిష్కారానికే గ్రామ సందర్శన

- ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్

**మెట్‌పల్లి - ప్రభాతవార్త :** ప్రజా సమస్యల పరిష్కారానికే 'గ్రామ సందర్శన' కార్యక్రమం చేపడుతున్నట్లు ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్ తెలిపారు. శుక్రవారం గుడ్ మార్నింగ్ కోరుట్ల కార్యక్రమంలో భాగంగా మండలంలోని వెంపేట గ్రామంలో గ్రామ సందర్శన కార్యక్రమాన్ని అధికారులతో కలిసి ఎమ్మెల్యే సంజయ్ చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఆర్అండ్‌బి రోడ్డు పక్కనగల హరితహారం మొక్కల వలన 11కెవి లైన్ తరుచుగా విద్యుత్ అంతరాయం కల్గుతుందని ఇట్టి లైన్‌ను పక్కకు జరిపించాలని ఎమ్మెల్యేకు రైతులు విన్నవించగా... స్పందించిన ఎమ్మెల్యే వెంటనే విద్యుత్‌శాఖ సిబ్బందికి పరిశీలించి సమస్యను పరిష్కారించాలని ఆదేశాలు జారీ చేశారు. గ్రామంలో జరుగుతున్న పారిశుధ్యంను, మురికి కాలువలను పరిశీలించి పారిశుద్ధ్య కార్మికులను అభినందించారు. ఆరోగ్య ఉపకేంద్రం నిర్మాణం పనిని వెంటనే ప్రారంభించి త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. గ్రామంలో యూరియ కొరత గురించి మార్క్‌ఫెడ్ డిఎంత మాట్లాడి రైతులకు ఇబ్బంది లేకుండా చూడాలని తెలిపారు. అలాగే ప్రకృతి వనంను పరిశీలించి మొక్కల పెంపకం బాగుందని వారిని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ భీమేష్, ఎఇ రాజు, ఎంపిఆర్ పి.శేఖర్, పిఎస్ ప్రేమలత, తిరుపతిరెడ్డి, రమేష్‌రెడ్డి, రాజేశ్వర్‌రెడ్డి, గ్రామస్థాయి అధికారులు, వార్డు మెంబర్‌లు, తదితరులు పాల్గొన్నారు.



# అర్చకుల సమస్యలపై రాష్ట్రస్థాయి సదస్సు



**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** గ్రామీణ ప్రాంత ధూప, దీప నైవేద్య అర్చకుల సమస్యలపై రాష్ట్రస్థాయి సదస్సు ఏర్పాటు చేస్తున్నట్లు తెలంగాణ ధూప దీప నైవైద్య అర్చక సంఘం రాష్ట్ర అధ్యక్షులు నిట్టూరి సతీష్ శర్మ తెలిపారు. శుక్రవారం శివభక్త ఆంజనేయ స్వామి దేవస్థానం తీగల గుట్టపల్లిలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సింహాచలం ప్రభాకరాచార్యులు, జిల్లా శాఖ అధ్యక్షులు నాగరాజు సంపత్ కుమార్ ఆచార్యులతో కలిసి ధూప దీప నైవేద్య అర్చకులతో సమావేశమయ్యారు. అర్చకులు ఎదుర్కొంటున్న సమస్యలను ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండ సురేఖలను కలిసి వివరించడం జరిగిందన్నారు. తమ సమస్యల పట్ల వారు సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి గ్రామీణ ప్రాంత అర్చకుల సమస్యలను వివరిస్తామన్నారు. అర్చకులకు దేవాదాయ శాఖ ద్వారా గుర్తింపు కార్డులు అందజేయాలని, ఐదు లక్షల ప్రమాద బీమా, ఐదు లక్షల ఆరోగ్య భీమా అమలు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. నూతనంగా గౌరవ వేతనానికి ఎంపికైన అర్చకులు వేతనాల గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అతి త్వరలోనే వారికి వేతనాలు అందుతాయన్నారు. సంఘ వ్యతిరేకత కార్యకలాపాలకు పాల్పడుతున్న గౌరవ అధ్యక్షులు వేటూరి ఆంజనేయ చారిని సంఘం నుండి బహిష్కరిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సలహాదారులు మనవాల చక్రపాణి, అరవరాజు బాలరాజు, పెద్దపెల్లి జిల్లా గౌరవ అధ్యక్షులు అడ్డగుంట దామోదరాచారి, కాందూరి వాసు, హరిదాసు హరికుమార్, సుమన్ శాస్త్రి, సంతోష్, సత్యనారాయణ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్విన్‌ట్రీ పాఠశాలలో ఘనంగా సంక్రాంతి, యువజనదినోత్సవ వేడుకలు



**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** సంక్రాంతి పర్వదినాన్ని, స్వామి వివేకానంద జయంతి అయిన యువజన దినోత్సవాన్ని పురస్కరించుకొని కరీంనగర్‌లోని ఆర్విన్‌ట్రీ పాఠశాలలో శుక్రవారం వేడుకలను నిర్వహించారు. పాఠశాలల చైర్మన్ బి.రమణరావు, డైరెక్టర్ బి.విజయలక్ష్మి జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. పాఠశాల ప్రాంగణమంతా పల్లె వాతావరణాన్ని తలపించేలా అలంకరించారు. పూడిగుడిసెలు, రంగురంగుల రంగవల్లులు, గొబ్బెమ్మలు, బొమ్మలకొలువు, వివేకానందుని సూక్తులను ప్రదర్శించారు. కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన సంక్రాంతి నృత్యాలు, వివేకానందుని బోధనలతో, ఉపాన్యాసాలతో కూడిన ప్రదర్శనలు ఎంతగానో ఆకట్లుకున్నాయి. అనంతరం పాఠశాలల చైర్మన్ బి.రమణరావు మాట్లాడుతూ.. సంక్రాంతి అంటే పల్లెల అందాలు, పాడిపంటలకు చిహ్నామని అన్నారు. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేశారు. వివేకానందుడు మన దేశానికి ఎంతో ఆదర్శమని అన్నారు. ప్రతి ఒక్కరుకూడా అతని అడుజాడలలో నడవాలని పిలుపునిచ్చారు. మనదేశ గౌరవాన్ని ప్రపంచవ్యాప్తంగా చాటి చెప్పిన వివేకానందుని దేశభక్తిని కొనియాడారు. అనంతరం డైరెక్టర్ బి.విజయలక్ష్మి మాట్లాడుతూ.. అందరికి సంక్రాంతి విశిష్టతను తెలియజెప్పారు. శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కోఆర్డినేటర్లు రామ్మోహన్‌రావు, సరోజ, దీపిక, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# భగవతిలో ముందస్తు సంక్రాంతి సంబరాలు



**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** ముందస్తు సంక్రాంతి సంబరాలను, స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని వేడుకలను చాలా ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాలను భగవతి పాఠశాల చైర్మన్ బి.రమణారావు జ్యోతి ప్రజ్వలనతో ఆరంభించగా, విద్యార్థులు మూడు రోజుల పండుగ విశిష్టతను తమ తమ మాటలతో చాలా చక్కగా వివరించారు. భోగి, సంక్రాంతి, కనుమ విశిష్టతలను ప్రతిబింబించేలా వేదికను చాలా ఆకర్షణీయంగా అలంకరింపజేశారు. భోగి పళ్ళ విశిష్టతను తెలియజేసేలా విద్యార్థులు, ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో చిన్నారులకు భోగిపళ్ళను పోశారు. అదేవిధంగా రకరకాల పిండివంటలను కూడా ప్రదర్శించారు. జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకొని స్వామి వివేకానందుల వారి జన్మదినోత్సవాన్ని నిర్వహించగా విద్యార్థులు, ఉపాధ్యాయులు వివేకానందలు వారి జీవిత విశేషాలను చాలా చక్కగా వివరించారు. ఈ సందర్భంగా వారి సూక్తులను గుర్తు చేసుకున్నారు. విద్యార్థులు వివేకానంద వేషధారణలో ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో భాగంగా 6 నుండి 10వ తరగతి విద్యార్థులకు ముగ్గుల పోటీలను నిర్వహించగా విద్యార్థులు తమ సృజనాత్మకత వెల్లివిరిసేలా ముగ్గుల పోటీలో పాల్గొన్నారు. పాఠశాల కరస్పాండెంట్ బి.విజయలక్ష్మి, ఉపాధ్యాయ బృందం న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించి విజేతలను నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల చైర్మన్ బి.రమణారావు విద్యార్థులకు అన్ని పండుగలు మన సంస్కృతి, సాంప్రదాయాలను ప్రతిబించేలా ఉంటాయని, స్వామి వివేకానంద జీవితం అందరికి ఆదర్శనీయమని, అనుచరణీయం అని తెలియజేశారు. అదేవిధంగా ముగ్గుల పోటీలో పాల్గొన్న విద్యార్థులు అందరికీ అభినందనలు తెలియజేశారు. అందరికీ ముందస్తు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ తల్లిదండ్రులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

# కాకతీయ స్మార్ట్ కిడ్స్ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబురాలు




**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** కరీంనగర్ కట్టరాంపూర్‌లోని కాకతీయ స్మార్ట్ కిడ్స్ పాఠశాలలో శుక్రవారం ముందస్తు సంక్రంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ గున్నాల క్రాంతి కుమార్ భోగిమంటలను వెలిగించి కార్యక్రమంను ప్రారంభించారు. ఆ తర్వాత పాఠశాలలోని చిన్నారులకు భోగి పండ్లు పోసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలలోని కొందరు చిన్నారులు హరిదాసులు, రైతుల వేషధారణలతో వచ్చి అందరినీ ఆకట్టుకున్నారు. పాఠశాలలో ఏర్పరిచనటువంటి బొమ్మల కొలువు కార్యక్రమాన్ని అందరూ ఎంతో ఆక్తిగా తిలకించారు. ఆ తర్వాత సంక్రాంతి పండుగ అనేది రైతులకు ఎంత పెద్ద పండుగ అనే విషయం, ఈ పండుగ రోజున పాలన పొంగించడం, పొంగిలిని ఎందుకు తయారు చేయడం వంటి విషయాలను విద్యార్థులకు అధ్యాపక బృందం చక్కగా వివరించారు. ఆ తర్వాత బాలికలందరికీ ముగ్గుల పోటీ, బాలురందరికీ పతంగులు ఎగరవేయడం వంటి పోటీలను నిర్వహించి కార్యక్రమాన్ని ముగించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ గున్నాల క్రాంతి కుమార్, డైరెక్టర్ దశరథం, శివకుమార్, అధ్యాపక బృందం, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఉప ముఖ్యమంత్రికి లేఖ రాసిన ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్

**గోదావరిఖని, ప్రభాతవార్త:** ఉప ముఖ్యమంత్రి, ఎనర్జీ శాఖ మంత్రి బట్టి విక్రమార్కకు ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ శుక్రవారం లేఖ రాశారు. సింగరేణి కార్మికులకు అలవెన్స్ మీద ఇన్‌కంట్యాక్స్ యాజమాన్యమే చెల్లించేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఎనర్జీ శాఖ మంత్రి బట్టి విక్రమార్కను ఈ లేఖ ద్వారా ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ కోరారు. సింగరేణిలో అధికారులకు చెల్లించినట్లే ప్రకృతికి విరుద్ధంగా ప్రమాదకరమైన పరిస్థితుల్లో పని చేస్తున్న సింగరేణి కార్మికులకు చెల్లించే అలవెన్స్‌పై ఇన్‌కంట్యాక్స్ చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా ఎన్‌సిడబ్ల్యూ ఉద్యోగులకు కూడా యాజమాన్యమే చెల్లించేలా చర్యలు తీసుకోవాలని, అధికారులకు వారు చెల్లించే వాటితో పోల్చుకుంటే కార్మికులకు చెల్లించేది చాలా తక్కువని లేఖలో పేర్కొన్నారు.

# కరీంనగర్ వార్త

# నేడు రామగిరి లో మంత్రి పర్యటన




**రామగిరి-ప్రభాతవార్త :** రామగిరి మండలం లో నేడు శనివారం ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖల మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు పర్యటించనున్నారు. ఈ సందర్భంగా కల్వచర్ల గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవనం మరియు పల్లె దవాఖాన ను మంత్రి శ్రీధర్‌బాబు చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు మంథని బ్లాక్ కాంగ్రేస్ అద్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్,కల్వచర్ల సర్పంచ్ గంట పద్మ వెంకటరమణారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,కాంగ్రేస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## పారమిత పాఠశాలలో
# విజ్ కిడ్ టాలెండ్ అవార్డు టెస్ట్స్



**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** కరీంనగర్ పద్మనగర్‌లోని పారమిత హెరిటేజ్ పాఠశాలలో 5వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు ఈనెల 21 ఆదివారం ఉదయం 10 గంటల నుండి 11:30 గంటల వరకు విజ్ కిడ్ టాలెండ్ రివార్డు టెస్ట్స్ నిర్వహిస్తున్నట్లు పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఈ.ప్రసాదరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులలో సమగ్ర అభివృద్ధిని, నేర్చుకోవాలనే ఆసక్తిని, ఆరోగ్యకరమైన పోటీ స్ఫూర్తిని పెంపొందించడంలో గణనీయంగా దోహదపడతాయని, విద్యార్థులలో గణితం, సైన్స్ ప్రతిభను వెలికి తీసే సదుద్దేశంతో ఈ పరీక్ష నిర్వహిస్తున్నామని పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఈ.ప్రసాదరావు తెలిపారు. ఈ పరీక్షలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన మొదటి ఇద్దరు విద్యార్థుల చొప్పున, 5వ తగతి నుండి 10వ తరగతి వరకు గల విద్యార్థులకు రూ.2లక్షల40వేలు పారితోషికం ఇవ్వబడుతుంది. మరింత సమాచారం కోసం 8106292424 నెంబర్‌కు కాల్ చేసి సంప్రదించవచ్చని, ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ పరీక్షలో రాష్ట్రంలోని అన్ని పాఠశాలల విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకోవడం ద్వారా పూర్తి ఉచితంగా పాల్గొనవచ్చని తెలిపారు.

# యువతకి స్ఫూర్తి ప్రధాత స్వామి వివేకానంద

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** శుక్రవారం స్వామి వివేకానంద జయంతి సందర్భంగా కరీంనగర్‌లోని శివ థియేటర్ ఎదురుగా స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలంకరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీజేపీ సీనియర్ నాయకులు పోల్సాని సుగుణాకర్ రావు హాజరై మాట్లాడుతూ.. భారతదేశంలోనే కాకుండా ప్రపంచ దేశాలలో భారత దేశ ప్రత్యేకత హిందూ మాత విశిష్టత చాటి చెప్పిన మహానీయుడు శ్రీ స్వామి వివేకానంద ఇతర దేశస్తులు మన దేశం ఆచారాల వ్యవహారాల గురించి అవగాహన లేకుండా అవహేళన చేస్తున్న సమయంలో శ్రీ స్వామి వివేకానంద అమెరికా, యూరప్ దేశాలలో మన విశిష్టతను చాటి చెప్పిన మహనీయుడు, యువత ఆత్మవిశ్వాసంతో ధృడ సంకల్పంతో సమాజ హితం కొరకు పాటుపడాలని చాటి చెప్పారు. కేంద్ర ప్రభుత్వం శ్రీ స్వామి వివేకానంద జన్మదినాన్ని యువజన జయంతిగా ప్రకటిచడం యువకుల నైపుణ్యాన్ని పెంచే ప్రయత్నం చేయడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రాపర్తి విజయ, బీజేపీ సీనియర్ నాయకులు దుర్గం మారుతి, మిర్కల్కర్ ఆనంద్, దేవేందర్ రావు, తాడూరి బ్రహ్మం, బోంగొని శ్రీనివాస్ గౌడ్, గుడిపాటి జితేందర్ రెడ్డి, బాసం కుమార్, సుమన్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్వచ్ఛందంగా కల్వల ప్రాజెక్టు గండి పూడ్చిన రైతులు.. చివరి ఆయకట్టు వరకు సాగు నీరందించాలి

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలం సరిహద్దుల్లో గల కల్వల ప్రాజెక్టు గండిని గత నాలుగు రోజులుగా వీణవంక రైతులు స్వచ్ఛందంగా పూడ్చడంతో శుక్రవారం ప్రాజెక్టును వీణవంక సర్పంచ్ నీల కుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత తెలంగాణ ప్రభుత్వంలో సాగు, త్రాగు నీటికి ఇబ్బంది లేకుండా కాపాడుకున్నదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన నెలరోజుల్లోనే రైతులు రోడెక్కే పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రాజెక్టులో సాగు నీరు లేక ఒక్కొక్క రైతు 4 నుండి 5వేల వరకు ఖర్చు చేసి బావులు తోడుకోవడం జరిగిందన్నారు. సుమారు 8 గ్రామాలకు సాగు నీరందించే ప్రాజెక్టు గండి పడ్డ కాంగ్రెస్ నేతలు నేటి వరకు దాన్ని సందర్శించలేదని అన్నారు. గత ప్రభుత్వం 70 కోట్లు మంజూరి చేసిన నేటి వరకు పనులు ప్రారంభించకపోవడం బాధకరమని అన్నారు. ఇప్పటికైనా పాలకులు, అధికారులు స్పందించి చివరి ఆయకట్టు వరకు సాగు నీరందించాలని, లేని యెడల ఆందోళన కార్యక్రమాలు



చేపడుతామని హెచ్చరించారు. ఆయన వెంట ఆయకట్టు రైతులు పాల్గొన్నారు.

## కమలాపూర్ లో ఘనంగా వివేకానంద జయంతి వేడుకలు

కమలాపూర్, ప్రభాత వార్త:



భారతీయ సంస్కృతి, హిందూ మతం గురించి ప్రపంచ దేశాలకు పరిచయం చేసిన దేశ భక్తుడు, నిస్వార్థ ప్రేమ, దేశం పట్ల అంకితభావం, పలు రకాల బోధనలను చేసిన స్వామి వివేకానంద జయంతి వేడుకలను హన్మకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలో ప్రగతి యువజన సంఘం, ప్రగతి స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యూత్ అధ్యక్షులు మంద రాజేష్ కుమార్ మాట్లాడుతూ వివేకానందుడు నేటి యువతకు ఆదర్శం అని అన్నారు. అతని ఆశయ బాటలో యువత నడవాలని యువతకు పిలుపునిచ్చారు. జనాభాలో 40 శాతం యువత ఉందని, ప్రస్తుతం ఉపాధి అవకాశాలు అతి తక్కువగా ఉండడం వల్ల నిరాశ, నిస్పృహలకు లోనవడం విచారకరమని అన్నారు. స్వామి వివేకానంద ఇచ్చిన సూక్తులు యువతను చాలా ప్రభావితం చేశాయని, బలమే జీవనం బలహీనతే మరణం, యువత మేలుకో లక్ష్యాన్ని చేరే వరకు ఆదర్శమని, పడతాయని కాదు పడిలేచి నందుకు అని, మందలో ఒకరిగా కాకుండా వందలో ఒకరిగా ఉండాలని వివేకానందుడి సూక్తులను గుర్తు చేశారు. అనంతరం స్వామి వివేకానందుని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రగతి యూత్, ప్రగతి స్వచ్ఛంధ సంస్థ సభ్యులు ఒంకేష్, జగన్, కిరణ్, దేవేందర్, కిషోర్, యాదగిరి, లోకేష్, రక్షిత్, వృద్ధులు తదితరులు పాల్గొన్నారు.

## వికసిత్ భారత సంకల్ప యాత్రను అధికారులు నిర్వీర్యం చేస్తున్నారు.. మండల బిజెపి ప్రధాన కార్యదర్శి

కమలాపూర్, ప్రభాత వార్త:

వికసిత్ భారత సంకల్ప యాత్రను మండల అధికారులు నిర్వీర్యం చేస్తున్నారని మండల బిజెపి ప్రధాన కార్యదర్శి భూపతి ప్రవీణ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... భారతీయ జనతాపార్టీ ఈ దేశ ప్రజలకు సంక్షేమ ఫలాలు అందాలని ముఖ్యమైన ఉద్దేశ్యంతో అధికారులందరి సమక్షంలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర దేశవ్యాప్తంగా జరుగుతున్న సంగతి అందరూ గమనిస్తున్నారని అన్నారు. కమలాపూర్ మండలంలకు సంబంధించినటువంటి ఈ వికసిత్ భారత యాత్రను అధికారులు సమన్వయం లోపం కారణంగా



ప్రజలకు పూర్తిగా చేరవేయకుండా తూతూ మంత్రంగా నిర్వహించి చేతులు దులుపుకున్నారని అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ గ్రామ గ్రామానికి ఎల్ఈడీ స్క్రీన్ ల ద్వారా గ్రామ ప్రజలందరికి తెలియపరచడంలో అధికారులు, అంటి అంటినట్టుగా ఉండి నామమాత్రపు గ్రామ సభల తోటి పూర్తి చేయడం శోచనీయం అన్నారు. గ్రామాల్లో ఉన్న స్థానిక నాయకులకు ప్రజలను ఈ కార్యక్రమానికి ఆహ్వానించడానికి వాళ్ళకు వచ్చిన అభ్యంతరం ఏమిటో తెలపాలని ఆయన అన్నారు.

## ఘనంగా కుడారై గంగాళ మహోత్సవం.. 108 రకాల నైవేద్యాలు సమర్పణ..

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:



కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో ధనుర్మాస పర్వదినాలలో భాగంగా శుక్రవారం స్వామి వారి ఆలయంలో ఘనంగా కుడారై గంగాళ మహోత్సవం (పాయసం) నివేదన కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గత నెల రోజులుగా జరుగుతున్న గోదాదేవి తిరుప్పావై ప్రవచనాలలో భాగంగా శుక్రవారం స్వామి అమ్మవార్లకు లక్ష తులసి, కుంకుమ అర్చన కార్యక్రమాలను నిర్వహించారు. ఆనాడు గోదాదేవి లోక కళ్యాణం కోసం ఆచరించిన నోము, కుడారై ఉత్సవం నేటికి ఆనావాయితీగా భక్తులు నోముకుని స్వామి కృపకు పాత్రులయ్యారు. ఈ సందర్భంగా శు క్రవారం స్వామి వార్లకు 108 రకాల నైవేద్య ప్రసాదాలను సమరి ్పంచుకున్నారు. ఈ కార్యక్రమం ఆలయ అర్చకులు డింగరి హరికృష్ణమాచార్యుల ఆధ్వర్యంలో వైభవంగా జరిగింది. ఆలయ కమిటీ అధ్యక్షులు ముక్కా జితేందర్ గుప్తా, పాలకవర్గ సభ్యులు నెల రోజులుగా జరిగిన కార్యక్రమాలకు అన్ని విధాల ఏర్పాట్లు చేసారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత.. కేసు నమోదు..

వీణవంక, ప్రభాత వార్త:



మానకొండూరు మండలం వేగురుపల్లి గ్రామానికి చెందిన కొమిరె ప్రణయ్ అదే మానేరు వాగు నుండి ఎలాంటి అనుమతులు లేకుండానే ట్రాక్టర్ ద్వారా శనివారం వీణవంక మండలంలోని ఎలబాక గ్రామన వెళ్తుండగా అటువైపు గస్తికి వెళ్ళిన పోలీసులకు కంటపడడంతో ట్రాక్టర్ డ్రైవర్, యజమాని కొమిరె ప్రణయ్ ను విచారించగా ఎలాంటి అనుమతులు లేవని చెప్పడంతో, ట్రాక్టర్ ను పోలీస్ స్టేషన్ కు తరలించి డ్రైవర్, యజమాని పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ బి. వంశీకృష్ణ శుక్రవారం తెలిపారు. కాగా మండలంలో మానేరు నుండి అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.

## యువతకు ఆదర్శం, స్ఫూర్తి స్వామి వివేకానంద

హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 12 ప్రభాతవార్త

యువతకు ఆదర్శం, స్ఫూర్తి స్వామి వివేకానంద అని వివేకానంద విగ్రహ కమిటీ అధ్యక్షులు, ప్రియదర్శిని విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ పశ్య శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం వివేకానందుని 162 జయంతిని పురస్కరించుకొని హుజూర్‌నగర్‌లోని ఇందిరాచౌక్ వద్దగల వివేకానందుని కాంస్య విగ్రహానికి విగ్రహ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున్‌తోపాటు పలువురు నాయకులు పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విగ్రహ కమిటీ అధ్య క్షులు, ప్రియదర్శినీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ పశ్య శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ యువతకు ఆత్మవిశ్వాసం, కార్యసాధకశక్తి ఉందని తెలిపిన మహనీయుడు వివే కానందుడు అన్నారు. ఆత్మవిశ్వాసం ఉన్న కొందరి వ్యక్తుల చరిత్రనే ప్రపంచ చరిత్ర అని స్వామి వివేకానంద తెలియజేశారన్నారు. అతి చిన్న వయసులోనే మరణించినప్పటికీ భారతదేశ ఖ్యాతిని, గొప ్పతనాన్ని ప్రపంచ దేశాలకు చాటిచెప్పిన మహనీయుడు స్వామి వివేకానందుడు అన్నారు. నమ్మకంతో చేసే ప్రతి పనిలో వి జయం లభిస్తుంది, అపనమ్మకం అనేది మరణంతో సమానమని యువతకు ధైర్యసాహసాలు నూరిపోసిన వ్యక్తి స్వామి వివేకానంద అని తెలిపారు. యువశక్తిని ప్ర పంచానికి పరిచయం చేసిన ఆయన బోధనలు నేటి యువత తెలుసుకొని దానిని ఆచరణలో పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చన రవి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు శివారెడ్డి, నాగన్నగౌడ్, సిహెచ్ రామలింగారెడ్డి, ఒరుగంటి నాగేశ్వరరావు, రాములు, పాలకూరి బాబు, సూర్యప్రకాశరావు, అప్పారావు, అంకతి అప్పయ్య, కుక్కడపు రామ్మోహన్‌రావు, దయానంద్, వెంకటేశ్వర్లు, పొలిశెట్టి లక్ష్మి నరసింహారావు, అనంతరాములు, కనకాంబర్‌కుమార్, కోటేశ్వరరావు, పలువురు పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## జన చైతన్య యువజన సంఘం ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి

కొండమల్లేపల్లి 12 ప్రభాతవార్త



కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని గుమ్మడవల్లి గ్రామంలో శుక్రవారం జన చైతన్య యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా స్వామి వివేకానంద జయంతి మరియు జాతీయ యువజన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. యువతకు స్ఫూర్తి ప్రదాత దేశ ప్రతిష్టను విశ్వవ్యాప్తం చేసిన చైతన్య మూర్తి ఆ మహనీయుడికి శతకోటి వందనాలు తెలుపుతూ జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా జన చైతన్య యువజన సంఘం ఆధ్వర్యంలో స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో జన చైతన్య యువజన సంఘం నాయకులు షేక్ ఫయాజ్, శంకర్, శ్రీనివాస్ యాదవ్, మారం వెంకటరెడ్డి, యాదయ్య యాదవ్, మహేష్, శివ యాదవ్, ఇర్షాద్, యువత తదితరులు పాల్గొన్నారు.

## లింగగిరిలో సంక్రాంతి క్రీడలు

హుజూర్‌నగర్‌రూరల్ జనవరి 12 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ మండలంలోని లింగగిరిలో సం క్రాంతి పండుగను పురస్కరించుకొని నేడు లింగగిరిలో గ్రామీణ క్రీడాపోటీలను నిర్వహిస్తున్నట్లు సంక్రాంతి క్రీడా సం బరాల కమిటి కన్వీనర్ ఎండి.నిజాముద్దీన్ శుక్రవారం తెలిపారు. ఈ కార్యక్రమాల ప్రారంభోత్స వానికి కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతిరెడ్డి రానున్నారని ఆయన తెలిపారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది కూడా గ్రామంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించనున్నామని తెలుపుతూ ఈ సందర్భంగా జనవరి 12నుండి 15వరకు రాష్ట్ర స్థాయి పురుషుల కబడ్డీ పోటీ, మహిళ కోలాట పోటీ, చెస్, క్యారమ్‌తోపాటు గ్రామస్థాయి మహిళలకు తాడులాగుట, ముగ్గుల పోటీ, అలాగే 60సంవత్సరాలు నిండిన వృద్ధులకు లక్కీసర్కిల్, పాసింగ్‌బాల్ వంటి పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అలాగే గ్రామంలో మహా రక్తదాన కార్యక్రమం ఈనెల 13న 9గం.లకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## బాల్య వివాహాలను అడ్డుకోవాలి

శాలిగౌరారం 12 ప్రభాతవార్త

మైనర్ బాలికలకు బాల్య వివాహాలు చేయడాన్ని అడ్డుకోవాలని శాలిగౌరారం ఐసిడిఎస్ సూపర్‌వైజర్ జ్యోతి అన్నారు. శాలిగౌరారం మండలం చిత్తలూరు గ్రామంలో మహిళా సాధికారికత అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ జ్యోతి మాట్లాడుతూ ఆడపిల్లల చదువుతోనే ఆ కుటుంబం అన్ని రంగాల్లో రాణిస్తుందని అన్నారు. బాలికలు పౌష్టికాహారం తీసుకున్నప్పుడే వారు మానసికంగా, శారీరకంగా ఎదుగుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు తరాల శోభరాణి, లలిత, వసంత, అనిత, పిల్లల తల్లులు పాల్గొన్నారు.

## ఘనంగా గోదా రంగనాయకుల స్వామి కల్యాణం



<u>సుల్తానాబాద్, ప్రభాతవార్త.</u>

ధనుర్మాసం ఉత్సవాలలో భాగంగా స్థానిక శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో శుక్రవారం గోదా రంగనాయకుల స్వామి వారి కల్యాణాన్ని, దాంతోపాటు కూడారై వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఎమ్మెల్యేకు పూర్ణకుంభ స్వాగతం పలికారు. ధనుర్మాసం 30 రోజులలో తిరుప్పావై పాశురాలను భక్తులందరూ కలిసి స్వామివారికి నివేదించడం జరుగుతుందని, అందులో భాగంగా 27వ రోజు విశేషమైన పాశురం ఉంటుందని అన్నారు. కుడారయి ఉత్సవం గురించి అర్చకులు సౌమిత్రి వేణు మాధవ్ ఆచార్యులు, శ్రావణ్ కుమారాచార్యులు భక్తులకు వివరించారు. వారిచే నోములు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ చైర్మన్ పల్లా మురళీ ఆధ్వర్యంలో ఈ సందర్భంగా ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ పల్లా మురళీ సదా లక్ష్మి, వికాశతరంగిని బాధ్యులు వెంకటేశ్వర శరణా గతి దీక్షా నిర్వహకులు సాదుల సుగుణాకర్ సునీత, ఎంపిపి బాలాజీ రావు స్వరూప, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ బిరుదు సమత రాధాకృష్ణ, మాజీ సర్పంచ్ అంతటి అన్నయ్య గౌడ్, ప్రధానార్చకులు సౌమిత్రి వేణు మాధవ చార్యులు, వీణా భక్తులున్నారు.

## యువత స్వామీ వివేకానందను ఆదర్శంగా తీసుకోవాలి..



<u>తిమ్మాపూర్,ప్రభాత వార్త:</u>

యువత వివేకానంద స్వామీని ఆదర్శంగా తీసుకోవాలని మన్నెంపల్లి సర్పంచ్ మేడి అంజయ్య అన్నారు.వివేకానంద స్వామీ 161 వ జయంతిని శుక్రవారం మన్నెంపల్లి గ్రామంలో సర్పంచ్ మేడి అంజయ్య గ్రామస్తులతో కలిసి సంయుక్తంగా ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మన్నెంపల్లి చౌరస్తాలోని వివేకానంద విగ్రహానికి పూల మాలలువేసి,స్వీట్లు పంపిణి చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ వివేకానంద స్వామీ ని యువత ఆదర్శంగా తీసుకోని ముందుకు సాగాలన్నారు.దేశానికి వారు చేసిన సేవలు మరువలేమని,యువతకు సన్మార్గం చూపిన గొప్ప వ్యక్తి వివేకానంద స్వామీ చిరస్మరణీయుడు అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పొన్నం అనిల్‌గౌడ్,రావుల శ్రీనివాస్ గౌడ్,నాగరాజు,నాంపల్లి రవి,శ్రీనివాస్ యాదవ్,రావుల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాంగణ నియమాకాల్లో శ్రీచైతన్య విద్యార్థుల ప్రతిభ..

<u>తిమ్మాపూర్,ప్రభాత వార్త:</u>



తిమ్మాపూర్ మండలం ఎల్ ఎం డీ కాలనీలో గల శ్రీచైతన్య ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన ఎంబిఏ విద్యార్థులు ఇటివల నిర్వహించిన ఆన్ లైన్ ప్రాంగణ నియమాకాల్లో హెచ్ డి ఎఫ్‌సీ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ హైదరాబాద్ కు ఎగ్జిక్యూటీవ్ ట్రైనీ ఉద్యోగాలకు ఎంపికైనారని శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ ముద్దసాని రమేష్ బాబు తెలిపారు.ఎంపికైన విద్యార్థులకు వార్షిక వేతనం 4.75 లక్షలు ఉంటుదని కంపెనీ ప్రతినిధి తెలిపారు.కంపెనీ ప్రతినిధులు నిర్వహించిన అన్ని విబాగాల్లో ప్రతిభ కనబర్చి నలుగురు విద్యార్థులు ఉద్యోగాలు సాదించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఎంపికైన నలుగురు విద్యార్థులను కళాశాల చైర్మన్ ముద్దసాని రమేష్ రెడ్డితో పాటుగా ప్రిన్సిపాల్ జి.వెంకటేశ్వర్లు,సీడీసీ ఇంచార్జీ టి.వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## వాలీబాల్ పోటీలను ప్రారంభించిన ఎంపిపి , ఎస్ఐ



<u>తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.</u>

స్వామి వివేక నందా జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకొని తంగళ్ళపల్లి మండలం జిల్లెల్ల గ్రామంలో డైనమిక్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు దుబ్బాక రమేష్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి వాలీ బాల్ టోర్నమెంట్ నిర్వహించగా, పోటీలను ఎంపిపి పడగల మానస, ఎస్ఐ వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయని అన్నారు. క్రీడలు స్నేహ భావాన్ని పెంపొందిస్తాయని అన్నారు. క్రీడల వల్ల మానసిక ఉల్లాసంతోపాటు ప్రశాంతత లభించి, ధృఢంగా తయారవుతారని అన్నారు. స్నేహపూరిత వాతావరణంలో పోటీలను నిర్వహించుకోవాలని క్రీడాకారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాట్ల మధు, ఫ్యాక్స్ చైర్మన్ కోడూరు భాస్కర్, ఉప సర్పంచ్ సతీష్ రెడ్డి, ఫ్యాక్స్ వైస్ చైర్మన్ ఎగు మామిడి వెంకట రమణా రెడ్డి, నాయకులు కందుకూరి రామా గౌడ్, శ్రీనివాస్ గౌడ్, కొత్తపల్లి శ్రీనివాస్, దుబ్బాక శ్రీనివాస్, పూర్ణ, శోభ, గ్రామస్తులు తదితరులున్నారు.

## జిల్లెల్లలో చైన్ స్నాచింగ్

<u>తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.</u>

రేషన్ షాప్‌కు వెళ్లిన మహిళా మెడలోంచి బంగారు గొలుసును లాక్కెళ్లిన ఘటన తంగళ్ళపల్లి మండలంలోని జిల్లెల్ల గ్రామంలో శుక్రవారం సాయంత్రం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన రుద్రారపు పోచవ్వ సాయంత్రం వేళ రేషన్ షాప్‌కు వెళ్తున్న క్రమంలో బైక్‌పై ఇద్దరు దొంగలు వచ్చి గొలుసును లాక్కెళ్లారు. వృద్ధురాలు పోచవ్వ కేకలు వేయగా, స్థానికులు వాళ్లను వెతికిన ఫలితం లేకపోయింది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## శ్రీవాణి కళాశాలలో సంక్రాంతి వేడుకలు



<u>సుల్తానాబాద్, ప్రభాతవార్త.</u>

సంక్రాంతి పండుగను పురస్కరించుకొని పట్టణంలోని శ్రీవాణి జూనియర్, డిగ్రీ, పిజి కళాశాలలో సంక్రాంతి సంబురాలు అంగరంగ వైభవంగా జరిగాయి. విద్యార్థులు వివిధ రంగులతో ఆకర్షణీయమైన ముగ్గులు వేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్రీవాణి కళాశాల చైర్మేన్ డాక్టర్ రేకులపల్లి విజయ మాట్లాడుతూ చలికాలంలో వచ్చే ఈ పండుగ సందర్భంగా చేసే పిండి వంటకాలు ఆరోగ్యానికి మేలు చేస్తాయని తెలపడంతోపాటు పండగ విశిష్టతను తెలిపారు. కళాశాల డైరెక్టర్ రేకులపల్లి సుష్మ మాట్లాడుతూ ఈ పండుగ రంగవల్లులతో భోగి మంటలతో అందరి కుటుంబాలలో సంతోషాలు నిలవాలని అన్నారు. ఈ సందర్భంగా అతిథుల చేతుల మీదుగా పొంగలి, భోగి మంటలతో కార్యక్రమం ప్రారంభించారు. భోగి మంటల చుట్టూ విద్యార్థులు నృత్యాలు చేస్తూ ఉల్లాసంగా గడిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ రేకులపల్లి శశాంక, కళాశాల ప్రిన్సిపాల్ బండారి కమలాకర్, బాలసాని శ్రీనివాస్, అధ్యాపక బృందం, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## విహారయాత్రలతో విజ్ఞానం పెంపొందుతుంది

<u>రామడుగు ప్రభాతవార్త:</u>

విజ్ఞాన, విహారయాత్రలతో విద్యార్థుల్లో విజ్ఞానం పెంపొందుతుందని సరస్వతి హై స్కూల్ కరస్పాండెంట్ ఉప్పుల శ్రీనివాస్ అన్నారు. మండలంలోని వెలిచాల సరస్వతి హైస్కూల్ విద్యార్థులు శుక్రవారం రామోజి ఫిలింసీటిని సందర్శించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ శ్రీనివాస్ మాట్లాడుతూ నిత్యం పుస్తకాలతో కుస్తిపడే విద్యార్థులకు కాస్త ఉల్లాసం కలిగించేందుకు విజ్ఞాన, విహారయాత్రలు ఎంతగానో



తోడ్పడుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కో కరస్పాండెంట్ ఉప్పల సత్యం, ఉపాధ్యాయులు, వందమంది విద్యార్థులు పాల్గొన్నారు.

పెద్దపల్లి వార్త

## విజయవంతంగా క్రికెట్ టోర్నమెంట్



<u>తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.</u>

తంగళ్ళపల్లి మండలం గండి లచ్చిపేట గ్రామంలో సర్పంచ్ నీరటి లక్ష్మి ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని గత నాలుగు రోజులుగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నారు. శుక్రవారం రోజు జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో కర్రోళ్ల బాలయ్య టీం విజేతగా నిలువగా, 5వేల రూపాయల ప్రైజ్ మనీ, ట్రోఫీ, రన్నర్‌కి 2500 ప్రైజ్ మనీ, ట్రోఫిని సర్పంచ్ లక్ష్మి అందజేసి మాట్లాడారు. క్రీడలు మానసికోల్లాసానికి దోహద పడుతాయని ఆమె పేర్కొన్నారు.

## నాయిబ్రాహ్మణ సేవా సంఘం నూతన కమిటీ ఎన్నిక

<u>తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.</u>



తంగళ్ళపల్లి నాయీ బ్రాహ్మణ సేవా సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా పయ్యావుల కనకయ్య, ఉపాధ్యక్షులుగా పయ్యావుల యాదగిరి, ప్రధాన కార్యదర్శిగా పయ్యావుల శ్రీకాంత్, సహాయ కార్యదర్శిగా పయ్యావుల రవీందర్, కోశాధికారిగా పయ్యావుల సంతోష్, గౌరవ అధ్యక్షులుగా పయ్యావుల సత్తయ్య, ముఖ్య సలహాదారులుగా పయ్యావుల శ్రీనివాస్, పయ్యావుల రవి, కార్యవర్గ సభ్యులుగా భద్రయ్య, లక్ష్మినర్సు, ప్రవీణ్, దేవయ్య, కిషన్, లక్ష్మినర్సు, నవీన్, గోపాల్‌లు ఎన్నికయ్యారు.

## కాంగ్రెస్ నేత సత్తు శ్రీనివాస్ రెడ్డి ఔదార్యం



<u>తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.</u>

గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో చనిపోయిన రామన్నపల్లె గ్రామానికి చెందిన రాగుల నర్సయ్య కుటుంబ ఆర్థిక పరిస్థితి తెలుసుకొని తనవంతుగా సహాయం అందించి, అండగా ఉండేందుకు కాంగ్రెస్ నేత సత్తు శ్రీనివాస్ రెడ్డి ముందుకు వచ్చారు. మృతుడు నర్సయ్య కుటుంబ సభ్యులను శ్రీనివాస్ రెడ్డి పరామర్శించి, 50 కేజీల బియ్యాన్ని అందజేశారు. సాయం అందించిన కాంగ్రెస్ నేతకు మృతుని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు మునిగెల రాజు, మాందాటి తిరుపతి యాదవ్, గుగ్గిళ్ల భరత్ గౌడ్, ఆత్మకూరి నాగరాజు, సంపత్, స్వామి, మహేష్, ప్రవీణ్ తదితరులున్నారు.

# ఎబివిపి ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 161వ జయంతి

**చొప్పదండి ప్రభాతవార్త:** ఎబివిపి చొప్పదండి నగరశాఖ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 161 జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా వారు స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్బంగా ఎబివిపి నగర కార్యదర్శి రాజన్నల సాగర్ మాట్లాడుతూ స్వామి వివేకానంద భారతదేశాన్ని జాగృతము చేయడామే కాకుండా అమెరికా, ఇంగ్లాండ్‌లలో యోగ, వేదాంత శాస్త్రములను తన ఉపన్యాసముల ద్వారా వాదనల ద్వారా పరిచయము చేసిన ఖ్యాతి అతనికి ఉందని గురువు కోరిక మేరకు అమెరికాకు వెళ్లి అక్కడ హిందూ మత ప్రాశస్త్యం గురించి ఎన్నో ఉపన్యాసాలు చేశాడన్నారు. తిరిగి భారతదేశం వచ్చి రామకృష్ణ మఠాన్ని స్థాపించి దీని ద్వారా భారత యువతకు దిశా నిర్దేశం చేశాడని ముప్పై తొమ్మిది ఏళ్ల వయసులోనే మరణించాడని, ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా భారత ప్రభుత్వం ఆయన జన్మదినాన్ని జాతీయ యువజన దినోత్సవం 1984 వ సంవత్సరంలో ప్రకటించిందన్నారు. విద్యార్థులందరూ ఆదర్శంగా తీసుకొని ఉన్నత స్థాయికి ఎదుగాలని ఎబివిపి



పిలుపునిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా ఎస్ఎఫ్‌డి కన్వీనర్ మునిగంటి రాజు, బీమనాథిని వరుణ్, మునిగంటి వెంకటేష్, మహేష్, జగదీష్,కైఫ్ తదితరులు పాల్గొన్నారు.

# చొప్పదండి వార్త

## ఘనంగా ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు



**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** జగిత్యాల పట్టణంలోని గుట్ట రాజేశ్వరుని స్వామి ఆలయం సమీపంలోని శివగాయిత్రి అనాథ అశ్రమంలో ఏఐసీసీ ప్రదాన కార్యధర్శి ప్రియాంక గాంది జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. జగిత్యాల జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అధిక సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి నాయకులు గిరి నాగభూషణం, పట్టణ అధ్యక్షులు కొత్త మోహన్ పిసిసి కార్యదర్శి బండ శంకర్, మైనార్టి జగిత్యాల పట్టణ అధ్యక్షులు నేహల్, మాజీ కౌన్సిలర్ సరితా రమేష్ రావు, గాజుల రాజేందర్, తాడేపు రమణ, మున్నాబాయ్, మాజి కౌన్సిలర్ అనిత, కౌన్సిలర్ నక్క జీవన్, గిరిదర్, గౌతమ్, కొత్తకొండ రవి, అనిల్, శివ, అనిల్, నాగేంద్ర ,సంతోష్, తదితరులు నాయకులు పాల్గొన్నారు.

## విహరయాత్రతో విద్యార్థులకు విజ్ఞానం

- కరస్పాండెంట్ నాగోతు వినోద్‌కుమార్




**చొప్పదండి ప్రభాతవార్త:** విహర యాత్రతో విద్యార్థులకు విజ్ఞాన సంపద పెరుగుతుందని సెయింట్ మధర్ థెరిస్సా కరస్పాండెంట్, ఫాదర్ నాగోతు వినోద్‌కుమార్ అన్నారు. ఈ మేరకు మండల పరిధిలోని భూపాలపట్నం గ్రామంలోని సెయింట్ మధర్ థెరిస్సా విద్యార్థులను ఒక్కరోజువిహరయాత్రకు తీసుకెళ్లగా ఆయన సందర్శన స్థలాలను విద్యార్థులకు అవగాహన పరుస్తూ మాట్లాడారు. సిద్దిపేటలోని కొమటిచెరువు, ఆక్సిజన్ పార్కులను సందర్శించి వాటి ప్రాముఖ్యతను మానసిక ఉల్లాసాన్ని విజ్ఞాన విషయాలను విద్యార్థులకు వివరించారు. ప్రతి విద్యార్థి ప్రాథమిక దశ నుండి పలు ప్రాంతాలను సందర్శిస్తే వారికి వినోదంతోపాటు విజ్ఞానం కూడా తోడవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా మాజీ కోశాదికారి కుర్మచలం రత్నాకర్, ఉపాధ్యాయులు మార్తా, విజయ శ్రీ, లిల్లీ, బోధన బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా స్వామి వివేకానంద 161వ జయంతి వేడుకలు



**రామగిరి-ప్రభాతవార్త :** రామగిరి మండలంలో శుక్రవారం స్వామి వివేకానంద 161వ జయంతి వేడులను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా బేగంపేట గ్రామపంచాయతీ పరిధిలో ఆదర్శ యూత్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సర్పంచ్ బుర్ర పద్మ శంకర్ గౌడ్,ఎంపీటీసి మారగోని కరుణ కుమారస్వామి,ఉప సర్పంచ్ మంతెన చంటి,వార్డు సభ్యులు మాదాసి శ్రీనివాస్ లు పాల్గొని స్వామి వివేకానంద చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత వివేకానంద అడుగుజాడల్లో నడవాలని,అయన మాటలే యువతకు స్పూర్తిదాయకమన్నారు. అనంతరం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పేషెంట్లకు పండ్లు పంపిణీ చేశారు. గ్రామంలోని పలుప్రాంతాల్లో శ్రమదానం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## బిజెపి మండల అధ్యక్షునిగా మెరుగు అంజా గౌడ్ నియామకం

**ముస్తాబాద్, ప్రభాతవార్త:** ముస్తాబాద్ మండల భారతీయ జనతా పార్టీ నూతన అధ్యక్షునిగా నామాపూర్ గ్రామానికి చెందిన మెరుగు అంజా గౌడ్‌ను నియమిస్తున్నట్లు బిజెపి జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో బిజెపి మండల నాయకులు నూతన అధ్యక్షునిగా ఎన్నికైన అంజా గౌడ్‌ను శాలువాతోసన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. నియామక పత్రాన ఇన కారెడ్ల మల్లారెడ్డి నూతన అధ్యక్షునికి అందజేశారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ తన నియామకానికి కృషి చేసిన బిజెపి జిల్లా, మండల నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో సౌల క్రాంతి, చిట్నేని శ్రీనివాస్, కరెడ్ల మల్లారెడ్డి, కుడుకల జనార్ధన్, జంగా ప్రభాకర్ రెడ్డి, గోపి కల్యాణ్ తదితరులున్నారు.



## దేశ అభివృద్ధిలో యువత భాగస్వామ్యం కావాలి



**మల్యాల, ప్రభాత వార్త:** దేశ అభివృద్ధిలో స్వామి వివేకానంద స్ఫూర్తిగా యువత భాగస్వామ్యం కావాలని మల్యాల సర్పంచ్ మిట్టపల్లి సుదర్శన్, పోతారం సింగిల్ విండో చైర్మన్ అయిల్నేని సాగర రావు అన్నారు. శుక్రవారం మల్యాలలో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. యువశక్తి అనుబాంబు కంటే శక్తివంతమైనదని, యువ చైతన్యమే లక్ష్యంగా స్వామి వివేకానంద అడుగుజాడల్లో ఆత్మవిశ్వాసంతో దేశ అభివృద్ధికి బాటలు వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక సేవకులు గుండేటి సంతోష్, రవితేజల ఆధ్వర్యంలో పలువురికి మెమెంటో లను అందజేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు గోవర్ధన్ నాయకులు బొబ్బిలి వెంకటస్వామి, గాజుల మల్లేశం, నీలం రవి, కటకం శ్రీనివాస్, తాటిపాముల రాజేందర్, మిట్టపల్లి దశరథం, కొక్కుల రఘుబాబు, పోతరాజు శ్రీనివాస్, నల్లపు మల్లేశం పాల్గొన్నారు.

## పండగ పూట ఇతర ఊర్లకు వెళ్తున్నారా...

## జాగ్రత్తలు పాటించండి

### చిగురుమామిడి ఎస్సై బండి రాజేష్




**చిగురుమామిడి, ప్రభాతవార్త :** సంక్రాంతి పండుగ సెలవులను పురస్కరించుకొని స్వంత ఊర్లకు లేదా బంధువుల ఇండ్లకు గానీ ఏదైనా విహార యాత్రలకు కానీ వెళ్ళవల్సి వచ్చినప్పుడు దగ్గరలోని పోలీస్ స్టేషన్లో తప్పని సరిగా సమాచారం ఇచ్చి వెళ్ళాలని చిగురుమామిడి ఎస్సై బండి రాజేష్ మండల ప్రజలను కోరుతున్నారు. పోలీస్ శాఖ అందించే సలహాలు, సూచనలు పాటించి దొంగతనాల నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఇంట్లో స్వీయ రక్షణ నిమిత్తం సీసీ కెమెరాలను అమర్చుకుంటే ఆన్‌లైన్‌లో ఎప్పటికప్పుడు ఇంటి సమాచారాన్ని మీ మొబైల్ ఫోన్‌లో చూసుకోవచ్చన్నారు. ఊరెళ్ళే సందర్భంలో ఇంట్లో విలువైన అభరణాలు బంగారం, వెండి వంటి వస్తువులను ముందు రోజే బ్యాంకు లాకర్లో భద్రపరుచుకొని వెళితే నిశ్చింతగా ఉండచ్చన్నారు. ఇక మీ గ్రామంలో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులతో జాగ్రత్తగా ఉండాలని, ఒకవేళ కనిపిస్తే వెంటనే అట్టి వివరాలను పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని లేదా 100కు డయల్ చేసి ఫిర్యాధు ఇవ్వాలని ఎస్సై బండి రాజేష్ కోరుతున్నారు.

## ఘనంగా కౌన్సిలర్ కొట్టె అశోక్ జన్మదిన వేడుకలు



**చొప్పదండి ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జిల్లా అధికార ప్రతినిధి చొప్పదండి పురపాలక సంఘ ఒకటవ కౌన్సిలర్ కొట్టె అశోక్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యం నివాసంలో కేక్ కట్ చేసి పలువురికి స్వీట్లను పంపిణి చేశారు. ఈ సందర్బంగా శాసన సభ్యులు మాట్లాడుతూ కొట్టె అశోక్ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆశీర్వదించారు. చొప్పదండి పట్టణంలో కౌన్సిలర్ కొట్టె అశోక్ అభిమానులు స్థానిక ఎన్‌టిఆర్ చౌరస్తా వద్ద కేక్ కట్ చేసి పలువురికి స్వీట్లను పంపిణి చేశారు. సంతోష్‌నగర్ యూత్ నాయకులు కేక్ కట్ చేసి సంబరాలను నిర్వహించారు. ఈ సందర్బంగా టపాసులు కాల్చి ఘనంగా జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కళ్యాణపు శ్రీనివాస్, పిట్టల రమణ, పెద్ది శ్రీనివాస్, చిల్ల శ్రీనివాస్, చీకట్ల గంగరాజు, ఎముండ్ల వంశీ, పిట్టల రాజు, చీకట్ల కుమారస్వామి, పిట్టల మధుకర్, పిట్టల నర్సయ్య, బీనవేని రాజు, ఏముండ్ల రమేష్, ఏముండ్ల సురేష్, బొడిగే శ్రీనివాస్, ఎన్నంపురిషోత్తం, ఎన్నం శ్రీనివాస్, బొడిగే మణిచంద్ర, సార్ల దేవేందర్, సార్ల సంపత్, పిట్టల కనకరాజు, ఏముండ్ల రాకేష్, ఏముండ్ల మహేష్, పొన్నం మహిపాల్, ఎండి సల్మాన్, పిట్టల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## రాజన్నను దర్శించుకున్న వికసిత్ సంకల్ప యాత్ర నోడల్ అధికారి అజయ్ గుప్తా

**వేములవాడ, ప్రభాతవార్త:** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని శుక్రవారం వికసిత్ సంకల్ప యాత్ర నోడల్ అధికారి అజయ్ గుప్తా దర్శించుకున్నారు. ఆలయంలోకి చేరుకు న్న ఆయనకు అదనపు కలెక్టర్ గౌతమీ పూలమొక్కను అందించారు. ఆలయంలో మొక్కులు చెల్లించుకొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. దర్శనం అనంతరం నాగిరెడ్డి మండపంలో ఆలయ అర్చకులు ఆశీర్వచనం ఇచ్చి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.



## మల్యాలలో స్వామి వివేక నంద జయంతి వేడుకలు

**చందుర్తి, ప్రభాతవార్త:** చందుర్తి మండలం మల్యాల గ్రామంలో స్వామి వివేక నంద జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివేకానందుని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా జడ్పిటిసి నాగం కుమార్ మాట్లాడుతూ 1863 జనవరి 12న జన్మించిన జాతీయ యూత్ ఐకాన్ స్వామి వివేక నంద 161వ జయంతిని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. రేపటి ఆవిష్కర్తలు, సృష్టికర్తలు, నిర్మాతలు, కాబోయే నాయకులని శక్తి అంత మనలోనే ఉందని, ఆ శక్తిని మనమే బయటకు లాగాలని వివేకనందుడు చెప్పే వారని అన్నారు. బలమైన అభిరుచి, ప్రేరణ, సంకల్ప శక్తి, ఉల్లాసం ఉత్సాహంతో నిత్య చైతన్య వంతం కేవలం యువతతోనే సాధ్యమవుతుందని అన్నారు. జయంతిని పురస్కరించుకొని గ్రామంలో కానిస్టేబుల్‌గా ఎంపికైన మెరుగు ఉదయ్ కుమార్, కట్కూర్ అజయ్, నేహరి వినయ్‌లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాస్, ఎంపిడిఓ రవీందర్, స్థానిక సిఐ కిరణ్ కుమార్, సర్పంచ్ గట్టు లక్ష్మినారాయణ, వైస్ ఎంపిపి మందాల అబ్రహం, వార్డు సభ్యులు గొరె నందు, లెక్క పూజిత బాబు, లోకోజి సతీష్ కుమార్, ఎన్నం శ్రీధర్, ప్రాథమిక పాఠశాల



ప్రధానోపాధ్యాయులు గడప రఘుపతి రావు, స్వామి వివేక నంద అధ్యక్షులు బొడ్డు కృష్ణ, ప్రధాన కార్యదర్శి చెన్నమనేని మదన్ రావు, సేవా సమితి సభ్యులు పాటి సుధాకర్, లింగంపల్లి మధు, దురిశెట్టి రాజు, కోన రమేష్, జాల గంగాధర్, పంచరుపుల దివ్యా సాగర్, పీసరి వెంకటేష్, గొల్లపల్లి సాయికృష్ణ, బిట్టుకు రాములు, పొంచెట్టి అంజయ్య, చందనపు శ్రీనివాస్ తదితరులున్నారు.

## వివేక నంద జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి

**- ముస్తాబాద్ బిజెపి నాయకులు**

**ముస్తాబాద్, ప్రభాతవార్త:** స్వామి వివేక నంద జీవితాన్ని ప్రతీ ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని ముస్తాబాద్ మండల బిజెపి నాయకులు అన్నారు. స్వామి వివేక నందా 161వ జయంతి సందర్భంగా మండల కేంద్రంలో స్వామి వివేక నందా విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్య నుంచే స్వామి వివేక నంద జీవిత చరిత్రను ప్రవేశ పెట్టాలని అన్నారు. వివేకనందుని సూక్తులను ప్రతీ రోజూ విద్యార్థులకు బోధించాలని అన్నారు. నేటి యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా సన్మార్గంలో పయనించేందుకు వివేక నందుని సూక్తులు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయని అన్నారు. ఆయన చెప్పిన ప్రేరణ సూక్తులను విద్యార్థి దశ నుంచే బోధించాలని అన్నారు. ప్రతీ ఒక్కరిని వివేకనందుని ప్రేరణ సూక్తులు ఆలోచింపజేసేలా ఉన్నాయని, తద్వారా యువత తాము సాధించే లక్ష్యం దిశగా పయనించేందుకు



తోడ్పడుతాయని అన్నారు. వివేక నంద జీవితాన్ని ప్రతీ ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని, తాము తెలుసుకున్న సారాంశాన్ని పిల్లలు, స్నేహితులు, కుటుంబ సభ్యులకు బాధ్యతగా వివరించాలని సూచించారు. కార్యక్రమంలో బిజెపి మండల శాఖ సీనియర్ నాయకులు, కార్యకర్తలున్నారు.

# తాళం వేసిన ఇల్లు టార్గెట్ చేస్తూ

**చోరీలకు పాల్పడుతున్న దొంగలు**

**- 8 తులాల బంగారం, 23 తులాల వెండి ఆభరణాలు**

**65వేల నగదు చోరీ**

**ముస్తాబాద్, ప్రభాతవార్త:** తాళం వేసిన ఇళ్లను టార్గెట్ చేస్తూ దొంగలు దొంగతనాలకు పాల్పడుతున్నారు. ఈ క్రమంలో 8 తులాల బంగారం, 23తులాల వెండి ఆభరణాలు, 65వేల నగదును తాళం వేసిన ఇంట్లో నుంచి చోరీ చేసిన సంఘటన ముస్తాబాద్ మండల పరిధిలో చోటు చేసుకుంది. ముస్తాబాద్ గ్రామానికి చెందిన బీట్ల వెంకటేశం అనే వ్యక్తి గురువారం మండలంలోని బంధువుల ఇంటికి వెళ్లి శుక్రవారం ఉదయం తన ఇంటికి తిరిగి వచ్చాడు. అప్పటికే దొంగలు తన ఇంటి తాళం పగలగొట్టి బీరువాలో ఉన్న 8 తులాల బంగారం, 23తులాల వెండి, 65వేల రూపాయల నగదును దొంగిలించినట్లుగా గమనించి, స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు



చేశారు. ఈ మేరకు బాధితుని ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శేఖర్ రెడ్డి తెలిపారు. కాగా వరుసగా దొంగతనాలు జరుగుతుండటంతో మండల ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు.

## విద్యార్థులలోని సృజనాత్మకతను పెంపొందించడం కోసమే ముగ్గుల పోటీలు

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** విద్యార్థులలోని సృజనాత్మకతను పెంపొందించడం కోసమే ముగ్గుల పోటీలు నిర్వహించడం జరుగుతుందని సిపిఎం పార్టీ పెద్దపల్లి ఏరియా కార్యదర్శి సీపల్లి రవీందర్, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి కల్లెపల్లి అశోక్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి జిల్లాల ప్రశాంత్ అన్నారు. ఎస్ఎఫ్ఐ, కెవిపిఎస్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో సంక్రాంతి సందర్భంగా ముగ్గుల పోటీలను నిర్వహించారు. ముఖ్య అతిథిగా పిల్లల వైద్య నిపుణులు అక్తర్ ప్రణీత్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రిన్సిపాల్‌తో కలిసి విద్యార్థినీలు వేసి ముగ్గులను పరిశీలించారు. విద్యార్థులు చదువులతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని, ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించిన ఎస్ఎఫ్ఐ, కెవిపిఎస్‌ను అభినందించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మైత్రేయి, కళాశాల లెక్చరర్స్ నరహరి, సంతోష్, అశోక్, రామకృష్ణ, కుమారస్వామి, దీప, ప్రసూన, పుష్పలత, సుజాత, జ్యోతి, ఆర్ల సందీప్, మోదంపల్లి శ్రావణ్ తదితరులున్నారు.



## వస్తువుల కొనుగోలుపై శ్వేత పత్రం విడుదల చేయాలి

**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం నగర పాలక సంస్థకు గత ప్రభుత్వంచే టెంట్లు, షామియానా, టేబుల్లు, కుర్చీలు తదితర వస్తువుల కొనుగోలుపై శ్వేత పత్రం విడుదల చేయాలని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. రామగుండం నగర పాలక సంస్థకు గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అర్హులైన పేదలకు కంటి వెలుగు పథకంలో భాగంగా ప్రతిపాదించిన ప్రతిపాదనలు ఏంటి, కాంట్రాక్టర్ల దగ్గర నుంచి సామగ్రిని హ్యాండ్ ఓవర్ చేసుకున్న అధికారులు ఎవరు, కంటి వెలుగు ప్రోగ్రాం అనంతరం సామాగ్రిని టేకెన్ ఓవర్ చేసుకున్న అధికారి ఎవరు వాటికి సంబంధించిన పూర్తి సమాచారంపై నగర పాలక సంస్థ శ్వేతపత్రం విడుదల చేయాలని ఆయన నగర కమిషనర్‌కు వినతి పత్రం అందజేసి కోరారు. రామగుండం కార్పొరేషన్ శాఖలో ప్రస్తుతం సామాగ్రి మాయం వ్యవహారం చర్చనీయాంశంగా మారిందని, నిధుల దుర్వినియోగానికి కారణమైన ఈ ఉదంతంపై సంబంధిత ఉన్నతాధికారులు సీరియస్‌గా దృష్టి సారించాలని, సమగ్ర విచారణ జరిపించాలని ఆయన కోరారు.




## ఐదేళ్లుగా పోరాడిన సమస్యలు పరిష్కారం కాలే

**- వాడి వేడిగా సాగిన చందుర్తి మండల సభ**




**చందుర్తి, ప్రభాతవార్త:** ఐదు సంవత్సరాలుగా గ్రామ సమస్యలపై పోరాడిన పరిష్కారం కాలేదని మండల సర్పంచ్‌లు ఆవేదన వ్యక్తం చేశారు. చందుర్తి మండల సర్వసభ్య సమావేశం ఎంపిపి బైరగోని లావణ్య రమేష్ అధ్యక్షతన శుక్రవారం మండల పరిషత్ సమావేశ మందిరంలో జరిగింది. ఈ సందర్భంగా ఎంపిటిసిలు, సర్పంచ్‌లు పలు సమస్యలపై అధికారులను నిలదీశారు. ఆర్అండ్‌బి పరిధిలో పనులు సక్రమంగా జరగడం లేదని సర్పంచ్‌లు ఆగ్రహం వ్యక్తం చేశారు. చందుర్తి-మోతురావుపేట రహదారి పనులు 10 సంవత్సరాలుగా ముందుకు సాగడం లేదని అన్నారు. ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణంతో ఆటో డ్రైవర్లు వీధిన పడ్డారని కో ఆప్షన్ సభ్యులు బత్తుల కమలాకర్ ఆవేదన వ్యక్త ం చేశారు. మండలంలో విద్యుత్ సమస్యలు లూజు పోల్స్ సమస్యను పరిష్కరించాలని అన్నారు. మూడు నెలలకు ఒకసారి జరిగే సర్వసభ్య సమావేశంలో పలు సమస్యలు లేవనెత్తిన అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదని అన్నారు. 5 సంవత్సరాల పాటు పని చేసి సర్పంచ్‌ల పదవీ కాలం ఈ నెలతో ముగుస్తున్నందున సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన జడ్పి చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవ రెడ్డి మాట్లాడుతూ అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేస్తూ అభివృద్ధికి సహకరించాలని అన్నారు. 10 సంవత్సరాల ముఖ్యమంత్రి కెసిఆర్ పాలనతో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని అన్నారు. పదవీ ఉన్న లేకున్న ప్రజాప్రతినిధులు ప్రజా క్షేత్రంల ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి నాగం కుమార్, తహశీల్దార్ శ్రీనివాస్, సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాస రావు, ఎంపిడిఓ రవీందర్, ఎంపిఓ ప్రదీప్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు అధికారులు పాల్గొన్నారు.

## యాసంగి పంటకు ఎగువ మానేరు కాలువల ద్వారా నీరు ఇచ్చేందుకు సిద్ధం

**ముస్తాబాద్, ప్రభాతవార్త:** యాసంగి పంటకు ఎగువ మానేరు కాలువ ద్వారా ఆయకట్టు రైతులకు నీళ్లు ఇవ్వడానికి కాంగ్రెస్ పార్టీ సిద్ధం చేసిందని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బిఆర్ఎస్ నాయకులు చేస్తున్న దుష్ప్రచారాలను ఎవ్వరూ నమ్మవద్దని అన్నారు. రైతులు ఎవ్వరూ అధైర్య పడవద్దని, యాసంగి పంటకు నీళ్లు ఇచ్చే కార్యక్రమాన్ని త్వరితగతిన చేపట్టాలని ప్రభుత్వానికి కేకే మహేందర్ రెడ్డి విన్నవించారని, అతి త్వరలోనే నీళ్లు అందుతాయని అన్నారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు కనమేని చక్రధర్ రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ తొమ్మిదేళ్ల పాలనలో చేసిందేమీ లేదని అన్నారు. దోపిడీ పాలనకు పరిమితమైందని అన్నారు. అనంతరం ప్రియాంక గాంధీ జన్మదిన కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు గజ్జల రాజు, ఎంపిటిసి గుండెల్లి శ్రీనివాస్ గౌడ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు నర్సింలు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుగు గోవర్ధన్ నాయక్, జిల్లా ఉపాధ్యక్షుడు రాము గౌడ్, ఫ్యాక్స్ డైరెక్టర్ దేవయ్య, మండల ఉపాధ్యక్షుడు కొమరయ్య, మోహన్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రంజాన్ నరేష్, సీనియర్ నాయకులు దీటి నర్సింలు, ఉచ్చిడి బాల్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు తాళ్ల విజయ్ రెడ్డి, దశరథం, ఆంజనేయులు, కొండయ్య, మధు, నర్సయ్య, సత్యం గౌడ్‌లు పాల్గొన్నారు.



## భూ కేటాయింపు విషయంపై.. ప్రభుత్వం పునరాలోచించాలి.. సలహామండలి సభ్యులు

**జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:**

వ్యవసాయ విశ్వవిద్యాలయం రాజేంద్రనగర్‌లోని వ్యవసాయ భూమిలో హైకోర్టుకు 100ఎకరాల భూ కేటాయింపుపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని పునరాలోచించాలని పూర్వ విశ్వవిద్యాలయ సలహామండలి సభ్యులు వంగల వెంకట్‌రెడ్డి శుక్రవారం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు. హుజురాబాద్‌లో విలేకరులతో మాట్లాడుతూ గత ప్రభుత్వాలు 1966లో ఆచార్య ఎన్‌జి రంగ వ్యవసాయ క్షేత్రాన్ని ఇప్పుడు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర విశ్వవిద్యాలయం రాజేం ద్రనగర్ యూనివర్సిటీకి వ్యవసాయభూమిని కేటాయిండం జరిగిందన్నారు. ఇప్పటి వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రంలో ఈ దేశానికి ఎన్నో రకాల భోదన, పరిశోధనలో వినూత్న మార్పులు తీసుకొచ్చి గణనీయమైనటువంటి ఎన్నో రకాల పంటల విత్తనాలను తీసుకురావడం జరిగిందన్నారు. రైతులకు శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేసారని వెంకట్‌రెడ్డి గుర్తు చేసారు. ఆర్థాంతరంగా ఇప్పటి తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ విశ్వవిద్యాలయంలోని వ్యవసాయ భూమి తీసుకుని, హైకోర్టుకు ఇస్తానని అనడం, జివో ఇవ్వడం చాలభాదకరమని వెంకట్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేసారు. 50 సంవత్సరాల సుధీర్ఘమైనటువంటి వ్యవసాయ భోధన, పరిశోధన రంగంలో జీవ వైవిధ్యాన్ని సమతుల్యతను కాపాడుకుంటూ రైతులకు ఆర్థికంగా చైతన్యం ఇచ్చినటువంటి విశ్వవిదాలయం భూమిని ఆ విధంగా కేటాయింపు చేయడం సరికాదని వెంకట్‌రెడ్డి వాపోయారు. భూమిని వ్యవసాయ విశ్వవిద్యాలయంలో కేటాయించే విధంగా చర్యలు తీసుకోవాలని వెంకట్‌రెడ్డి విజ్ఞప్తి చేసారు. తెలంగాణ రాష్ట్రంలో రైతులందరికి ఉపయోగపడే విశ్వవిద్యాలయానికి ముందు తరాల రైతాంగానికి ఉపయోగపడే ఈ భూమి అవసరం చాలా ఉంటుందన్నారు. భూమిలేకపోతే వ్యవసాయ పరిశోధనలు ఎలా సాధ్యపడుతాయని వెంకట్‌రెడ్డి ప్రశ్నించారు..? బోధన, పరిశోదనలకు వ్యవసాయ భూమి అవసరమన్నారు. హైకోర్టు వచ్చినట్లయితే వాతవారణ సమతుల్యత కొల్పోయి, పలు రకాల సమస్యలు వచ్చే అవకాశం ఉందన్నారు. భూ కేటాయింపు ఆలోచనను ప్రభుత్వం ఇప్పటికైన విరమించుకుని, మరో చోటుకి మార్చుకోవాలని వెంకట్‌రెడ్డి సూచించారు. అక్కడి కలెక్టర్‌కు, వ్యవసాయ శాఖ మంత్రి, వ్యవసాయ విశ్వవిద్యాలయ ఉపకులాపతికి వినతిపత్రం సమర్పించినట్లు వెంకట్‌రెడ్డి వెల్లడించారు.

## వివేకానందుని జీవితం యువతకు ఆదర్శం..

**జమ్మికుంట, ప్రభాత వార్త:**



వివేకానందుని జీవితం యువతకు ఆదర్శమని బిజెపి జమ్మికుంట పట్టణ అధ్యక్షులు బిజెపి జీడి మల్లేష్ అన్నారు. స్వామి వివేకానందుని జయంతిని పురస్కరించుకుని జమ్మికుంట పట్టణంలోని స్వామి వివేకానంద విగ్రహానికి బిజెపి శ్రేణులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... వివేకానందుడు నేటి యువతకు ఆదర్శం అని అన్నారు. అతని ఆశయ బాటలో యువత నడవాలని యువతకు పిలుపునిచ్చారు. యువజన చైతన్యమే లక్ష్యంగా యువత యొక్క భాగస్వామ్యాన్ని దేశ అభివృద్ధికి బాటలు వేసేలా భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలు దేశ విదేశాల్లో చాటి చెప్పిన మహానుభావుడని, నేటి యువత స్వామి వివేకానందుని సూక్తులను ఆదర్శంగా తీసుకుని ప్రపంచం గుర్తించేలా ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు జీడి మల్లేష్, పల్లపు రవి, కైలాసకోటి గణేష్, తిరుపతి, శ్రీను, మోతే స్వామి, ఇటికాల స్వరూప, గండికోట సమ్మయ్య, రావుల శ్రీనివాస్, మోడం రాజు, బూరుగుపల్లి రాము, ఉడుగుల రవి కుమార్, దేవులపల్లి నవీన్, కొండ్ర సులోచన, రామస్వామి, అన్నం శ్రీను, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు..

**వీణవంక, ప్రభాత వార్త:**

భారతీయ సంస్కృతి పరిమళాన్ని ప్రపంచమంతా వ్యాపింపజేసిన మహా పండితుడు, మహా విద్వాంసుడు, యుగపురుషుడు స్వామి వివేకానంద జయంతి వేడుకలు వీణవంక మండలంలోని చల్లూరు గ్రామంలో ప్రజాప్రతినిధులు, బిజెపి నాయకులు, యువకుల ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో కె. శ్రీనివాస్, సర్పంచులు జ్యోతి రమేష్, విజయ శ్రీనివాస్ పెద్ది మల్లారెడ్డి, బిజెపి మండల అధ్యక్షులు ఆదిరెడ్డి, బిజెపి జిల్లా నాయకుడు నర్సింహ రాజు, ఎండి. అఖిల్, గోపినాథ్ తో పాటు పాల్గొన్నారు.

## గాయత్రిలో ముందస్తు సంక్రాంతి వేడుకలు

**పెద్దపల్లి, ప్రభాతవార్త.**



పెద్దపల్లిలోని గాయత్రి డిగ్రీ, పిజి కళాశాలలో ముందస్తు సంక్రాంతి పర్వదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినీలకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. వివిధ రకాల రంగులతో, పుష్పాలతో, గొబ్బెమ్మలు, రేగు పండ్లతో, నవధాన్యాలతో, హరిదాసులు, గంగిరెద్దుల బొమ్మలతో మన సంస్కృతి సంప్రదాయాలు ఆచారా వ్యవహారాలు ప్రతిబింబించేలా ముగ్గులు వేశారు. ముఖ్య అతిథిగా సమైక్య సేవా సమితి మెంబర్ నాగలక్ష్మి హాజరై పండగ విశిష్టతను తెలిపారు. గెలుపొందిన శరణ్య అండ్ గ్రూప్, ప్రత్యూష అండ్ గ్రూప్, మానస అండ్ గ్రూప్‌కు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను, స్నేహ అండ్ గ్రూప్, సింధూ అండ్ గ్రూప్‌లకు ప్రోత్సాహ బహుమతులను ప్రదానం చేశారు. కళాశాల కరస్పాండెంట్ అల్లెంకి శ్రీనివాస్ ఈ సందర్భంగా పండగ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జె.రవీందర్, లెక్చరర్స్, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# రక్తదాన శిబిరం

**పెద్దపల్లి, ప్రభాతవార్త.**



స్వామి వివేక నంద జయంతిని పురస్కరించుకొని పెద్దపల్లి బిజెపి పట్టణ శాఖ అధ్యక్షుడు కావేటి రాజగోపాల్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నర్విహించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ ఆధునిక విద్య, ఆధ్యాత్మిక జ్ఞానాల చక్కటి సమ్మేళనాన్ని పెంపొందించుకోవాలని స్వామి వివేక నంద యువతను ప్రోత్సహించారని, విద్యా వ్యవస్థ జ్ఞానాన్ని అందించడంతోపాటు సామాజిక బాధ్యతను, స్వావలంబనను పెంపొందించాలని వాధించారని, స్వామి వివేక నందున్ని ఆదర్శంగా తీసుకొని దేశం కోసం యువత ముందుకు సాగాలని అన్నారు. కార్యక్రమంలో బిజెపి అసెంబ్లీ కన్వీనర్ దాడి సంతోష్, పట్టణ అధ్యక్షుడు కావేటి రాజగోపాల్, తంగేడ రాజేశ్వర్ రావు, కారుకూరి సుధాకర్, శివంగారి సతీష్, గుడ్ల సతీష్, పెంజర్ల రాకేష్, కుక్క వంశీ, అభి, ఘనబోయిన నవీన్, మధూకర్, శివ, శ్రీకాంత్ తదితరులున్నారు.

## శ్రీ లక్ష్మి చెన్నకేశవ ఆలయంలో వైభవంగా కూడార్లై ఉత్సవం..

**జమ్మికుంట, ప్రభాత వార్త:**



జమ్మికుంట మున్సిపాలిటీ పరిధీలోని ఆబాది జమ్మికుంటలో గల శ్రీ లక్ష్మి చెన్నకేశవ ఆలయంలో ధనుర్మాసంలో భాగంగా శుక్రవారం కూడార్లై ఉత్సవం ఆలయ అర్చకులు డింగిరి ప్రవీణాచార్యులు, ఏలుబాక ఫణిశర్మ, దేశ్‌ముఖ్ విజయ్ శర్మ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ఈనెల 14న ఆదివారం గోదాదేవి కళ్యాణం నిర్వహించబడునని, గోదాదేవి కళ్యాణానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఆ అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఈ సందర్భంగా వారు కోరారు.

## పండుగకు ఊరువేల్లేవారు తస్మాత్ జాగ్రత్త ఎస్సై బొజ్జ మహేష్

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**



పండుగకు ఊరువేల్లేవారు తస్మాత్ జాగ్రత్తని గంభీరావుపేట ఎస్సై బొజ్జ మహేష్ సూ చించా రు. సంక్రాంతి పర్వ దినం పురస్కరించుకుని శుక్ర వాం ం మండల కేంద్రంలో విలే కరుల సమావేశం నిర్వహించారు. మండలంలో జరిగే చోరీల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎవ్వరైన గుర్తుతేలియని వ్యక్తులు తమ కాలనీలో సంచరించినట్లయితే వెంటనే వారి వివరాలు స్థానిక పోలీస్‌లకు తెలియచేయాలన్నారు. ప్రతీ కాలనీలోని ఇంటి పరిసర ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు. దూర ప్రాంతాలకు వెళ్లేవారు వారి వివరాలను స్థానిక పోలీసులకు వివరించినట్లయితే రికార్డులో నమోదు చేసి ఊరువెళ్లిన వారి ఇండ్లపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. తమ విలువైన వస్తువులను ఇంట్లో పెట్టకుండా తమతో పాటు తీసుకేళ్లాలన్నారు. హోమ్ సెక్యూరిటీ సిస్టం ద్వారా ఇంటర్నెంట్ అనుసంధానం ఉన్న మీ మొబైల్ నుంచే మీ ఇంటిని ఏక్కడి నుండి అయిన ప్రత్యేక్షంగా చూసుకునే వీలుంటుందని పేర్కొన్నారు. అనుమానస్పద, గుర్తుతెలియని వ్యక్తుల కదలికలపై డయల్ 100 లేదా, పోలీస్ వారికి సమాచారం అందించాలని కోరారు. ఎవ్వరైన చైనా మాంజా దారం అమ్మిన లేదా వాడిన వారిపై చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## వైభవంగా గోదారంగనాథుల కళ్యాణం

**ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :**

ఇబ్రహీంపట్నం మండలంలోని వేములకుర్తి గ్రామంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం గోదారంగ నాయకుల కళ్యాణం వైభవంగా జరిగింది. అర్చకులు తిరునగిరి కొండమాచార్యులు, సామోజి నవీన్ ఆచార్యులు, మంత్ర రాజం జానకి రామకృష్ణాచార్యులు, మంత్ర రాజం శ్రీనివాసాచార్యులు, మంత్ర రాజం అరవింద్ ఖృష్ణాచార్యులు అతిపురాతన శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయంలో వెంకటేశ్వర స్వామి, గోదాదేవి అమ్మవార్లకు ప్రత్యేక మండపంలో కళ్యాణం వైభవంగా నిర్వహించారు. అంతకుముందు గోదాదేవి, వెంకటేశ్వరస్వామి ఎదుర్కొల కార్యక్రమం, గ్రామంలో పల్లకి సేవ జరిగింది. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం ఆలయ కమిటి సభ్యులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సున్నం నవ్యశ్రీ, యామాపూర్ సహకార సంఘం చైర్మెన్ అంకతి రాజన్న, ఉపసర్పంచ్ అసతి పెద్దరాజం, నాయకులు సున్నం సత్యం, దేశెట్టి రాజరెడ్డి, పెంట లింబాద్రి, గ్రామాభివృద్ధి కమిటి చైర్మెన్ నాగేష్, ఆలయ కమిటి సభ్యులు నరేంధర్, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ రహదారిపై రోడ్డు ప్రమాదం - టీ స్టాల్‌లోకి దూసుకెళ్లిన డిసిఎం - తప్పిన ప్రాణ నష్టం

**గోదావరిఖని, ప్రభాతవార్త.**



గోదావరిఖని బస్టాండ్ సమీపంలో రాజీవ్ రహదారిపై రోడు ్డ ప్రమాదం చోటు చేసుకుంది. శుక్రవారం ఉదయం ఈ సంఘటన జరిగింది. డ్రైవర్ నిర్లక్ష్యం, అతి వేగం కారణంగా రోడ్డుపై ఈ ప్రమాదం జరిగింది. కరీంనగర్ వైపు నుంచి మంచిర్యాల వైపు వెళ్తున్న డిసిఎం వ్యాన్ గోదావరిఖని బస్టాండ్ సమీపంలోని రాజీవ్ రహదారి పక్కనే ఉన్న ఓ టీ స్టాల్‌లోకి అతి వేగంగా దూసుకెళ్లింది. టిఎస్ 07 యుపి 0198 కరీంనగర్ వైపు నుంచి మంచిర్యాల వైపు వెళ్తుండగా ఈ ఘటన జరిగింది. సదరు డిజిఎం వ్యాన్ డ్రైవర్ నిర్లక్ష్యం, అతి వేగం కారణంగా ఈ రోడ్డు ప్రమాదం జరిగింది. అతి వేగంతో మున్సిపల్ వాహనాన్ని ఢీకొట్టడమే కాకుండా పక్కనే ఉన్న టీ షాప్‌లోకి డిసిఎం వ్యాన్ దూసుకెళ్లింది. రామగుండం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పక్కనే ఉండటంతో పోలీసులు అక్కడికి చేరుకొని పరిస్థితిని పరిశీలించారు.అయితే ఆ సమయంలో టీ స్టాల్ వద్ద ఎవరూ ఎక్కువ మంది లేకపోవడంతో ప్రాణ నష్టం తప్పింది. కొందరికి గాయాలు అయ్యాయి. ప్రమాద సంఘటన స్థలాన్ని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ సందర్శించారు. ఘటనకు సంబంధించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పొట్ట కూటీ కోసం టీ స్టాల్ నిర్వహించుకుంటున్న నిర్వహకుడు ఈ ప్రమాదంతో నష్టం జరిగిన రోడ్డు పడే పరిస్థితి వచ్చిందని, వారికి నష్ట పరిహారం చెల్లించాలని అన్నారు. ఈ సంఘటనకు సంబంధించి వాహనాన్ని నిర్లక్ష్యంగా నడిపిన బాధ్యుడైన డ్రైవర్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని, నష్టపోయిన బాధితునికి అన్ని విధాల అండగా ఉంటామని అన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

**కోనరావుపేట,(ప్రభాతవార్త):**

కోనరావుపేట మండలం నిమ్మపల్లి గ్రామానికి చెందిన విక్కుర్తి సత్తయ్య మృతిచెందగా ఆ కుటుంబానికి పలువురు అండగా నిలిచారు. అదే గ్రామానికి చెందిన ఫ్రెండ్స్ యూత్ సభ్యులతో పాటు సర్పంచ్ కదిరే శ్రీనివాస్,ఉపసర్పంచ్ దొంతరవేణి శ్రీనివాస్, ప్రతాపరెడ్డిల సహకారంతో రూ.22 వేలు నగదుతో పాటు గౌడ సంఘం సభ్యులు రూ.13 వేల నగదు కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాధిత కుటుంబానికి అన్ని వేళలా అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు.

## పిల్లలు అశ్లీల చిత్రాలు అప్‌లోడ్ చేస్తే కఠిన చర్యలు

**కోనరావుపేట,(ప్రభాతవార్త):**

పిల్లల అశ్లీల చిత్రాలు చూసిన,సోషల్ మీడియాలో అప్‌లోడ్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని చందుర్తి సీఐ కిరణ్‌కుమార్ అన్నారు. శుక్రవారం కోనరావుపేట పోలీస్‌స్టేషన్‌లో విలేకర్ల సమావేశంలో సీఐ కిరణ్‌కుమార్ మాట్లాడుతూ రామన్నపేట గ్రామానికి చెందిన మహ్మద్ రజాక్ అనే వ్యక్తి ఆన్‌లైన్‌లో పిల్లల అశ్లీల చిత్రాలను డౌన్ లోడ్ చేసుకొని, ఫేస్‌బుక్‌లో ఫేక్ ఐడీ తయారు చేసి, వాటిలో వీటిని అప్‌లోడ్ చేస్తున్నాడని అన్నారు.హైదరాబాద్ సైబర్ సెక్యూరిటీ పోలీస్‌ల సమాచారం మేరకు నిందితుడిని కొలనూర్ బస్టాండ్ ప్రాంతంలో అదుపులోకి తీసుకున్నామన్నారు. తన వద్ద ఉన్న సెల్‌ఫోన్ పరిశీలించగా అశ్లీల చిత్రాలు ఉండడంతో విచారణ చేపట్టి, కేసు నమోదు చేసుకోని రిమాండ్‌కు తరలించడం జరిగిందన్నారు. ఇలాంటి ఘటనలకు పాల్పడే వారి పై ప్రత్యేక నిఘా ఉంటుందనీ, వారి పై ఫోక్సో చట్టం విధించడంతో పాటు కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ కిరణ్‌కుమార్ హెచ్చరించారు. ఈ సమావేశంలో ఏఎస్ఐ రఘువీర్‌రెడ్డి, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

# -సెలవు రోజు కాకున్నా మూసివేసిన సిబ్బంది

**-బ్యాంకు ముందు పడిగాపులు పడ్డా వినియోగదారులు**

**-సిబ్బంది లేరని మూసివేసినట్లు చెప్పిన బ్యాంక్ అధికారులు**

**కోనరావుపేట,(ప్రభాతవార్త):**

వినియోగదారులకు మెరుగైనా సేవలందిస్తామని ప్రకటనలతో పాటు గొప్పలు చెప్పుకునే బ్యాంకు అధికారులు మాత్రం ఆచరణలో మాత్రం చూపడం లేదు. సెలవు రోజు కాకున్నా డ్యూటీలో సిబ్బంది లేరనే సాకుతో బ్యాంకును మూసి వేసిన ఘటన కోనరావుపేట మండలం కనగర్తి గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. గ్రామంలో బ్యాంక్ ఆఫ్ బరోడా బ్యాంకు కొన్నేళ్లుగా సేవలందిస్తుంది. ఈ బ్యాంక్ పరిధిలో పల్లిమక్త,నాగారం, సుద్దాల,కనగర్తి, మామిడిపల్లి గ్రామాల ప్రజలకు సేవలందిస్తుంది. అందులో భాగంగా శుక్రవారం ఆయా అవసరాల కోసం బ్యాంక్ వెళ్లిన వినియోగదారులకు తాళం దర్శనమిచ్చింది. ఇంకా సమయం కాలేదని అక్కడే వేచి చూసిన ఫలితం లేకుండా పోయింది. బ్యాంక్ ఖాతాల్లో పత్తి పంటకు సంబంధించిన డబ్బులు జమా కావడంతో రైతులు వాటిని తీసుకునేందుకు బ్యాంక్ వద్దకు చేరుకున్నారు. ఆపద సమయంలో అదుకుంటదనే గంపెడు ఆశతో వచ్చిన వారికి నిరాశే మిగిలింది. బ్యాంక్ అధికారులను వినియోగదారులు సంప్రదిస్తే, నిర్లక్ష్యం సమాధానం ఇచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇద్దరు మాత్రమే డ్యూటీలో ఉన్నారని, వారితో బ్యాంక్ నిర్వహణ చేపట్టలేమని, అందుకే బ్యాంక్‌ను మూసివేసినట్లు బ్యాంక్ అధికారులు చేప్పారని మామిడిపల్లి రైతులు తెలిపారు. వినియోగదారులకు మెరుగైనా సేవలందించాల్సిన అధికారులు ఇలా వ్యవహరించడం పై రైతులు, వినియోగదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## పశువుల తొట్టి నిర్మాణం చేపట్టాలని నిరసన

**గంభీరావుపేట, (ప్రభాతవార్త):**



గంభీరావుపేట మండల కేంద్రంలోని దోసలగూడెంలో పశువుల తొట్టి నిర్మాణం చేపట్టాలని కోరుతూ శుక్రవారం మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం ఆధ్వర్యంలో నిరసన వక్తంచేశారు. కూలిపోయిన పశువుల తొట్టి స్థానంలో పశువుల తొట్టి నిర్మించాలని పలుమార్లు ఎంపీడీవో, ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన ఫలితం లేదని ఆరోపించారు. పశువుల తొట్టి లేక మూగ జీవాలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని, విషయం విన్నవించిన అధికారులు నిమ్మకు నిరేత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. తక్షణం పశువుల తొట్టి నిర్మించి మూగ జీవుల దహార్తిని తీర్చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు పిట్ల రఘు, లక్కం బాబు, నాందేడ్ అనిల్‌కుమార్, గాధం రోహిత్, దోసల ఉదయ్, కిరణ్, తరుణ్, సంకీర్తన్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## వన దేవతలను దర్శించుకుని మొక్కులు చెల్లించిన శ్రీనుబాబు

**మంథని - ప్రభాతవార్త**



మేడారం సమ్మక్క సారలమ్మ గద్దెలను శుక్రవారం రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మంత్రి శ్రీధర్‌బాబు సోదరుడు శ్రీనుబాబు దర్శించుకుని అమ్మవార్ల మొక్కులు చెల్లించుకున్నారు. అసెంబ్లీ ఎన్నికల అనంతరం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావటంతో పాటు మంథని నియోజకవర్గం నుండి 5వ సారి ఎమ్మెల్యేగా శ్రీధర్‌బాబు విజయం సాధించినందుకు ఆయన సోదరుడు శ్రీనుబాబు వన దేవతలకు మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయం అధికారులు శ్రీనుబాబుకు స్వాగతం పలికి అమ్మవార్ల గద్దెల వరకు తీసుకెళ్లారు. ఆయన వెంట మంథని మండల అధ్యక్షుడు అయిలి ప్రసాద్, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధానకార్యదర్శి ఆర్ల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు

**గంభీరావుపేట, (ప్రభాతవార్త):**



స్వామి వివేకానంద యువజన దినోత్సవ వేడుకలు శుక్రవారం గంభీరావుపేట మండల కేంద్రంలో ఘనంగా జరిగాయి. జయంతిని పురస్కరించుకుని మండల కేంద్రంలోని వివేకానంద విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి ఆయన చేసిన సేవలను కొనియాడారు. అదేవిధంగా మండల కేంద్రంలోని డిగ్రీ కళాశాలలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ విజయలక్ష్మి మాట్లాడుతూ భారత దేశంలోని ప్రజల హిందూ ధర్మ ఔన్నత్యాన్ని ప్రపంచ సర్వమత సమ్మేళనంలో ప్రపంచ దేశాలకు చాటి చెప్పిన మహా ఆధ్యాత్మికవేత్త, యువతకు స్ఫూర్తి ప్రధాత అని కొనియాడారు. ఈ సందర్భంగా కళాశాలలో ఉపన్యాస, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ బహుమతులు ప్రధానం చేశారు. జాతీయ దినోత్సవం సందర్భంగా భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాసిక్‌లో ఇచ్చిన వర్చువల్ సందేశాన్ని విద్యార్థులు క్లాస్‌రూంలో ప్రత్యేకంగా వీక్షించారు. వివిధ కార్యక్రమాలలో బీజేపీ నాయకులు దేవసాని కృష్ణ, గంట అశోక్, రాజుగౌడ్‌లతో పాటు డిగ్రీ కళాశాల అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముందస్తు సంక్రాంతి వేడుకలు

**గంభీరావుపేట, (ప్రభాతవార్త):**



ముందస్తు సంక్రాంతి పర్వదిన వేడుకలు శుక్రవారం గంభీరావుపేట మండల కేంద్రంలోని ఆక్స్‌ఫర్డ్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. సంక్రాంతి పర్వదినం పురస్కరించుకుని విద్యార్థులు భోగి, కనుమ సంక్రాంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు, విద్యార్థుల హరినామ కీర్తనల వేశాధారణలు పలువురిని అలరించాయి. ఇట్టి కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులతో పాటు పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# మంథని వార్త

## నాన్న స్ఫూర్తితో.. అన్నకు తోడుగా..!

**కరీంనగర్ ఎంపికి పోటీచేయటం అవాస్తం**

**మంథని - ప్రభాతవార్త**



మంథని నియోజకవర్గం ప్రజలే తమ కుటుంబ సభ్యులని భావించి తుది శ్వాసవరకు ప్రజల సమస్యల సాధన కోసం పరితపించిన మా నాన్న స్వర్గీయ మాజీ స్పీకర్ శ్రీపాదరావు రాజకీయ వారసత్వాన్ని పుణికి పుచ్చుకుని తనదైన శైలిలో రాజకీయ గుర్తింపు తెచ్చుకున్న మా అన్న దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు తోడుగా నియోజకవర్గం ప్రజలకు సేవచేయటానికే తాను ఉంటానని కరీంనగర్ ఎంపిగా పోటీ చేస్తానని వస్తున్న పత్రికా కథనాల్లో ఏమాత్రం వాస్తవం లేదని రాష్ట్ర ఐటీ, పరి శ్రమల మంత్రి శ్రీధర్‌బాబు సోదరుడు దుద్దిళ్ల శ్రీనుబాబు స్పష్టం చేశారు. శుక్రవారం ఆయన నియోజకవర్గం ప్రజలకు కరీంనగర్ ఎంపిగా పోటీ చేస్తానని వస్తున్న కథనాలపైన సోషల్ మీడియా కథనాలపైన వివరణ ఇచ్చారు. తమ కుటుంబం మంథని నియోజకవర్గం ప్రజలకు సేవచేయటానికే ముందు ఉంటుందని పదవుల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లి పోటీ చేయమన్నారు. మా నాన్న శ్రీపాదరావు స్ఫూర్తిని అందిపుచ్చుకున్న మా అన్న శ్రీధర్‌బాబు మా తండ్రి రాజకీయ వారసత్వాన్ని నిలబెడుతున్నాడని అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ పరంగా మా అన్న రాజకీయ గుర్తింపు తెచ్చుకున్నాడని ఆయన పేర్కొన్నారు. తాను మంథని నియోజకవర్గం ప్రజలకు సేవలు అందించటంలోనే నిమగ్నమై ఉంటానని అలాగే కొనసాగుతానని స్పష్టం చేశారు. మా నాన్న వారసత్వాన్ని నిలబెట్టటానికి మా అన్నతో కలిసి పనిచేయటం నాకు గొప్ప అదృష్టంగా బావిస్తున్నాని ఆయన తెలిపారు. మీడియా, సోషల్‌మీడియాలో తాను కరీంనగర్ ఎంపిగా పోటీచేస్తానని కథనాలు రాయవద్దని కోరారు

## చిన్నసన్నకారు రైతును ఆర్థికంగా ఆదుకునేందుకే రుణాలు

**- పిఎసిఎస్ చైర్మన్ కొత్త శ్రీనివాస్**



**మంథని రూరల్ - ప్రభాతవార్త**

చిన్న సన్నకారు రైతులకు సహకార సంఘం ద్వార రుణాలు అందజేస్తూ వారికి ఆర్థికంగా అండగా ఉంటున్నామని మంథని సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం సింగిల్‌విండో కార్యాలయంలో పలువురు రైతులకు రూ. 12లక్షల వరకు దీర్ఘకాలిక రుణాలు మంజూరు చేసి వారికి చెక్కులను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సొసైటీలో స్వల్పకాలిక, దీర్ఘకాలిక రుణాల కోసం ధరఖాస్తులు చేసుకున్న అర్హులైన వారందరికి రుణాలు మంజూరు చేస్తూ వారికి ఆర్థికంగా ఆదుకుంటున్నామన్నారు. దీర్ఘకాలిక రుణాల కింద గుంజపడుగు గ్రామానికి చెందిన ఊదరి లక్ష్మికి రూ. 4లక్షల చెక్కును అందించారు. ఈ కార్యక్రమంలో డైరక్టర్లు పెద్దిరాజు ప్రభాకర్, దేవళ్ల విజయ్‌కుమార్, ఎంపిటిసి గుమ్మడి సత్యవతి రాజయ్య, సంఘం సీఇవో మామిడాల అశోక్‌కుమార్ పాల్గొన్నారు.

# భారతదేశ ఔన్నత్యాన్ని గొప్పదనాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు స్వామి వివేకానంద





- దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే శక్తి యువతరం చేతుల్లో ఉంది
- లేవండి, మేల్కొనండి, మీ లక్ష్యాన్ని చేరుకునే వరకు ఆగకండి
- స్వామి వివేకానంద ఇచ్చిన సందేశం యువతకు అనుసరణీయం
- జిల్లా కలెక్టర్ ప్రమేలా సత్పతి

**కరీంనగర్ ప్రభాతవార్త:** భారతదేశ ఔన్నత్యాన్ని దశ, దిశలా చాటి చెప్పిన మహనీయుడు స్వామి వివేకానందా అని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. శుక్రవారం నెహ్రూ యువ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన స్వామి వివేకానంద 161వ జయంతి ఉత్సవ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. తొలుత స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. 1893 సంవత్సరం సెప్టెంబర్ 11న చికాగోలో ప్రపంచ మతాల సమ్మేళనంలో ఆయన చేసిన ఉపన్యాసం, సూక్తులతో ఇండియా యొక్క గొప్పదనాన్ని ప్రపంచానికి చాటి చెప్పారని, యువతరాన్ని ఉత్తేజపరిచి వారిలో స్ఫూర్తి నింపిన చైతన్య మూర్తి స్వామి వివేకానంద అన్నారు. లేవండి, మేల్కొనండి, మీ లక్ష్యాన్ని చేరుకునే వరకు ఆగకండి అనే ఆయన పిలుపు ఎంతో ప్రసిద్ధి చెందిందన్నారు. వివేకానంద ఇచ్చిన సందేశాలు యువతకు అనుసరణీయమన్నారు. స్త్రీలకు చేర్పులేని సమాజం ఎప్పటికీ పురోగమించదని అన్నారని, యువత దేశంలో విద్యనభ్యసించి విదేశాలకు వెళ్లి ఉద్యోగాలు చేస్తున్నారని, అలా వెళ్లకుండా దేశంలోనే ఉండి దేశ అభివృద్ధికి పాటుపడాలన్నారు. లింగ సమానత్వం పాటించి అమ్మాయిలు, అబ్బాయిలు బాగా చదివి దేశానికి, సమాజానికి ఉపయోగపడాలని, దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే శక్తి యువతరం చేతుల్లోనే ఉందన్నారు. స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని నిర్వహించిన ఉపన్యాస పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు కలెక్టర్ ప్రశంసా పత్రాలు, మెమొంటోలను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్ర కోఆర్డినేటర్ వెంకట రాంబాబు, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి రాజ వీరు, డిఆర్‌డిఎ శ్రీలత, జిల్లా వెనుకబడిన తరగతులు అభివృద్ధి అధికారి అనిల్ ప్రకాష్, జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి నేతనియల్, డిటిడబ్ల్యూఒ జనార్ధన్, నెహ్రూ యువ కేంద్ర ప్రోగ్రాం అధికారి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# 14వ జాతీయ ఓటరు దినోత్సవాన్ని జిల్లాలో ఘనంగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్, ప్రభాతవార్త:** 14వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని జిల్లా, బూత్ స్థాయిలో ఘనంగా జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఒక ప్రకటనలో తెలిపారు. జనవరి 25న నిర్వహించనున్న 14వ జాతీయ ఓటర్ల దినోత్సవం నాడు నథింగ్ లైక్ ఓటింగ్, ఐ ఓట్ ఫర్ ష్యూర్ నినాదాలతో ఓటరు ప్రతిజ్ఞను ప్రతిఒక్కరు చేయాలని పిలుపునిచ్చారు. భారత ఎన్నికల సంఘం సూచనల మేరకు జిల్లా, బూత్ స్థాయిలో 14వ జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించాలని, రానున్న ఎన్నికలలో ప్రతి ఒక్కరు వారి ఓటు హక్కును సద్వినియోగం చేసుకునేలా ఎన్‌వీడీ థీమ్, సంబంధిత సందేశాల పోస్టర్లు, బ్యానర్ల రూపంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలను చేపట్టాలని అన్నారు. దివ్యాంగులు, సీనియర్ సిటిజన్లు, థర్డ్ జెండర్లు, అట్టడుగు వర్గాలకు చెందిన వ్యక్తులను ప్రోత్సహించాలని, పోలింగ్ బూత్‌లలో నిర్వహించే కార్యక్రమాలలో కొత్త ఓటరుగా నమోదైన వారికి ఎపిక్ కార్డులను అందించడంతో పాటు వారిని సత్కరించాలని సూచించారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు కార్యక్రమాలను నిర్వహించి జనవరి 25న ఓటరు దినోత్సవం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



# ఒకే జిల్లా కిందికి రానున్న మంథని నియోజకవర్గం

- ప్రభుత్వం జిల్లాల కుదింపు ప్రతిపాదనలో తెరపైకి వచ్చిన మంథని
- మంత్రి శ్రీధర్‌బాబు అండదండలతో మంథనికి మంచిరోజులు

**మంథని - ప్రభాతవార్త:** గత ప్రభుత్వం రాష్ట్రంలో పరిపాలన సౌలభ్యం కోసం 10 జిల్లాలను 33 జిల్లాలుగా మార్చటంతో రాష్ట్రంలోని చాలా అసెంబ్లీ నియోజకవర్గాలు రెండుజిల్లాల పరిధిలోకి వెళ్లటంతో అభివృద్ధి పనుల విషయంలో ఎమ్మెల్యేలకు కొంత ఇబ్బంది కరంగా మారింది. ఈ నేపథ్యంలో తెలంగాణలో నూతనంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావటంతో ప్రభుత్వం అనేక సమీక్షల అనంతరం జిల్లాల కుదింపు ప్రతిపాదనను ముందుకు తీసుకురాటంతో రెండు జిల్లాల్లో ఉన్న నియోజకవర్గాలు ఒక ఒకే జిల్లా కిందికి వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈనేపథ్యంలో మంథని అసెంబ్లీ నియోజకవర్గం పెద్దపల్లి, భూపాలపల్లి జిల్లా పరిధిలోకి వెళ్లటంతో ఇక్కడ పరిపాలనపరంగా కూడ అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. భూపాలపల్లి జిల్లా పరిధిలోకి కాటారం, మహాదేవపూర్, పలిమెల, మహాముత్తారం, మల్హర్ మండలాలు వెళ్లగా పెద్దపల్లి జిల్లా పరిధిలోకి మంథని, ముత్తారం, కమాన్‌పూర్, రామగిరి మండలాలు వెళ్లాయి. గతంలో నియోజకవర్గం అంతా ఒకే జిల్లా కింద ఉండటంతో మంథని ప్రాంతంలో వ్యాపార వాణిజ్య కార్యక్రమాలు జోరుగా సాగాయి. ఎప్పుడైన జిల్లాలు వేరు చేసి నియోజకవర్గాన్ని రెండు ముక్కలుగా చేయటంతో మంథని ప్రాంతంలో వ్యాపారం పూర్తిగా దెబ్బతింది. కాగా మంథని నియోజకవర్గం అంతా ఒకవైపు ఉండాలని ఇక్కడి ప్రజలు కోరుతున్నారు. కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రావటంతో పాటు మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, అసెంబ్లీ వ్యవహారాల శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించటంతో పాటు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి అత్యంత సన్నిహితంగా ఉండటంతో మంథని నియోజకవర్గం అంతా ఒకే జిల్లా కిందకు వస్తుందని ఈ ప్రాంత ప్రజలు భావిస్తున్నారు. ఇదిలా ఉండగా జిల్లాల విభజన సమయంలో మంథని కేంద్రంగా జిల్లాను ఏర్పాటు చేయాలని ఈ ప్రాంత ప్రజలు కోరారు అదేవిధంగా ఆనాడు ఎమ్మెల్యేగా ఉన్న శ్రీధర్‌బాబు కూడ మంథనిని జిల్లా కేంద్రం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం జిల్లా కుదింపు కార్యక్రమం చేపట్టితే మంథని నియోజకవర్గం పరిధిలోని 9 మండలాలు పాలకుర్తి మండలాన్ని కలిపితే 10 మండలాలను కలిపి మంథని కేంద్రంగా జిల్లాను ఏర్పాటు చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని మంథని నియోజకవర్గం ప్రజలు మంత్రి శ్రీధర్‌బాబును కోరుతున్నారు. లేని పక్షంలో నియోజకవర్గం అంతా పెద్దపల్లి జిల్లా కిందికి తీసుకవచ్చిన మంథని ప్రాంతం తిరిగి వ్యాపార, వాణిజ్య పరంగా అభివృద్ధి చెందే అవకాశాలు ఉంటాయని ఈ ప్రాంత ప్రజలు భావిస్తున్నారు. మంథని జిల్లా కేంద్రం చేసినా లేక మంథని నియోకవర్గం అంతా ఒకే జిల్లా పరిధిలోకి తీసుకవచ్చినా మంథని ప్రాంతం అభివృద్ధి చెందుతుంది. దీనిపైన రాష్ట్ర మంత్రి శ్రీధర్‌బాబు దృష్టిసారించాలని నియోజకవర్గం ప్రజలు కోరుతున్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకం ప్రతి మారుమూల ఇంటికి చేరాలి

మొదటి పేజీ తరువాయి..

**కోనరావుపేట ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ప్రతి మారుమూల ఇంటికి చేరాలని కేంద్ర టెక్స్‌టైల్ మంత్రిత్వశాఖ సంయుక్త కార్యదర్శి, వికసిత్ సంకల్ప యాత్ర జిల్లా నోడల్ అధికారి అజయ్ గుప్తా అన్నారు. శుక్రవారం కోనరావుపేట మండలం మల్కపేట గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో వికసిత్ భారత్ సంకల్ప యాత్రను నిర్వహించారు. ఈ యాత్రలో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంత్ కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన స్టాల్లను పరిశీలించి, సంతృప్తి వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో ప్రతి కుటుంబం అభివృద్ధి చెందితేనే దేశాభివృద్ధి చెందుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేసే పథకాల కారణంగా ఎంతమందికి ప్రయోజనం కలిగిందనీ, ఇంకా ఎంత మంది అర్హులు ఉన్నారో తెలుసుకోవడమే ఈ యాత్ర ముఖ్యోద్దేశమన్నారు. జిల్లాలోని మారుమూల ప్రాంతాల చిట్ట చివరి లబ్ధిదారుడికి కేంద్రం అమలు చేస్తున్న పథకాలు లబ్ధి చేరేలా అధికారులు కృషి చేయాలన్నారు. వ్యవసాయంలో నానో టెక్నాలజీ పెద్ద పీట





వేయాలన్నారు. నానో యూరియాతో పంట దిగుబడి పెరగడమేకాకుండ భూమి వాతావరణ కాలుష్యం కాకుండా చూడవచ్చన్నారు. డ్రోన్ ఆధారిత పిచికారితో తక్కువ సమయంలో వేగంగా పంట చీడలను అరికట్టవచ్చన్నారు. కేంద్ర ప్రభుత్వ సమర్థ కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంతాల వారికి టైలరింగ్, జూకి, ఎంబ్రాయిడరీ, స్టిచింగ్‌లో మహిళలకు స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణ ఇవ్వడంతో పాటు ఉపాధి మార్గాలను చూపుతుందన్నారు. ఆసక్తి గల మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లాలో ఈ పథకంలో భాగంగా ప్రధాన మంత్రి ఉజ్వల పథకం కింద కొత్తగా రిజిస్టర్ చేసుకున్న 700 మంది లబ్ధిదారులకు వచ్చే రెండు రోజుల్లో సిలిండర్లు, రెగ్యులేటర్లు అందించాలని పౌరసరఫరాల అధికారులను ఆదేశించారు. అనంతరం కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుంటూ ఆర్థిక స్వావలంబన సాధించిన లబ్ధిదారులను ఆయన శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పూజారి గౌతమి, జిల్లా ప్రజాపరిషత్ సీఈఓ గౌతమ్‌రెడ్డి, డీఆర్డీవో నక్క శ్రీనివాస్, టెక్స్‌టైల్ ఏడీ సాగర్, డీఎస్‌వో జితేందర్‌రెడ్డి, మిషన్ భగీరథ ఈఈ జానకి, డీబ్ల్యూవో లక్ష్మీరాజం, డీపీఆర్వో దశరథం, ఏడీవో భాస్కర్, జిల్లా క్రీడల యువజన అధికారి రాందాస్, ఎంపీడీవో రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.


## వార్త
## విలేకరులు కావలెను

ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో
పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో
అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత

జగిత్యాల జిల్లా : గొల్లపల్లి, బీర్‌పూర్, భీమారం
పెద్దపల్లి జిల్లా : ధర్మారం
సిరిసిల్ల జిల్లా : వీర్నపల్లి, బోయినపల్లి
కరీంనగర్ జిల్లా : కరీంనగర్ టౌన్,
కరీంనగర్ క్రైం, హుజూరాబాద్ టౌన్,
హుజూరాబాద్ రూరల్, సైదాపూర్, గన్నేరువరం

సంప్రదించాల్సిన చిరునామా
జె వెంకటరత్నం
రీజినల్ మేనేజర్
సెల్: 8008003364